

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్ : fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


19-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 232 పేజీలు: 10+4 వెల: 6.50


జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసు

అత్యంత ధనిక రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ 2 2

## భారత్ - మయన్మార్ సరిహద్దుకు కంచె

రూ.31 వేల కోట్లతో పనులకు శ్రీకారం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** భారత్‌మైన్మార్‌స రిహద్దుల్లో 31 వేల కోట్లరూపాయల వ్యయంతో సరిహద్దుకు కంచెనిర్మాణంచేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. 1643 కిలోమీటర్లమేర విస్తరించిన భారత్‌మైన్మార్‌మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దుకు కంచె నిర్మాణం జరగాలని ప్రతిపాదించింది. అంతేకాకుండా ఇందుకు 31 వేల కోట్లు ఖర్చవుతాయనికూడా ప్రతిపాదనలు అందాయి. ఆయుధాలు, మందుగుండుసామగ్రి, మాదకద్రవ్యాల అక్రమరవాణాతోపాటు చొరబాట్లకు ఈ సరిహద్దు కేంద్రంగా మారింది. ఈక్రమంలో వీటిని నియంత్రించేందుకు 1643 కిలోమీటర్ల భారత్ మయన్మార్ సరిహద్దులో ఫెన్సింగ్ రోడ్లనిరానమణానికి కేబినెట్‌భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. మణిపూర్‌లో భద్రతా పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్రమంతప్పకుండా సమీక్షిస్తున్నారని అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని ఆవర్గాలువెల్లడించాయి. కాగామణిపూర్, మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో భారత్‌మైన్మార్ సరిహద్దు ఉంది. 2018లో అమలుచేసిన భారత్ ఈస్ట్‌పాలసీలోభాగంగా సరిహద్దుకు సమీపంలో నివసించేప్రజలు ఎలాంటి పత్రాలులేకుండా ఒకరిభూభాగంలోకి మరొకరు 16 కిలోమీటర్లపరిధివరకూ వెళ్లవచ్చు. అయితే మయన్మార్‌లో ఆర్మీపాలన, సంఘర్షణలవల్ల ఆదేశప్రజలు గత ప్రభుత్వ అనుకూల సైనికులు అధికారులు భారత్‌లోకి చొరబడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్‌మైన్మార్ స్వేచ్ఛా కదలికల వ్యవస్థను కేంద్రం రద్దు చేసింది. మరోవైపు మణిపూర్‌లో జాతి హింసకు ఈచొరబాట్లు మూల కారణమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు.

## 'ఒక దేశం.. ఒకే ఎన్నిక'కు కేంద్ర కేబినెట్ ఓకే



'జమిలి'ని నిర్వహించి చూపుతాం: అమిత్‌షా

శీతాకాల సమావేశాల్లో పార్లమెంటుకు బిల్లు

### 18 రాజ్యాంగ సవరణలకు ప్యానల్ సిఫారసు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఒకేదేశం ఒకే ఎన్నిక విధానానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో జమిలి ఎన్నికలకు ఏకగ్రీవంగా ఆమోదముద్రపడింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రూపొందించిననివేదికను మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంటు శీతాకాలసమావేశాల్లో ఈ బిల్లునుప్రవేశపెట్టే అవకాశం ఉంది. సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతోసహా 32 పార్టీలుప్రముఖ న్యాయమూర్తులు దీనిని సమర్థించారు. 18 రాజ్యాంగసవరణలను ప్యానల్ సిఫారసుచేసింది. అదేవిధంగా చంద్రాయన్-4కు, గగన్‌యాన్, చంద్రయాన్ విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.ఒకేదేశం ఒకేఎన్నికలు విధానాన్ని అమలు >>2

### 'జమిలి'తో ప్రజాస్వామ్యం పటిష్టం

కోవింద్ సిఫారసులపై ప్రధాని మోడీ 2

# ప్రతి విద్యార్థికి ఉపాధి

## కొత్త ఎంఎస్‌ఎంఇ పాలసీని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో బుధవారం ఎంఎస్‌ఎంఇ పాలసిని ఆవిష్కరిస్తున్న సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరి

వ్యవసాయ కుటుంబాలు కూడా పరిశ్రమలు పెట్టాలి: సిఎం రేవంత్

అద్భుతమైన ఎంఎస్‌ఎంఇ పాలసీ మనది: డి.సిఎం భట్టి

ట్రిలియన్ ఎకానమీ మా లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్18:** ఐటీ,ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని, ప్రతి విద్యార్థికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యువతకు వ్యవసాయం, పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టేందుకు తగిన చేయూతనిస్తామని వెల్లడించారు. బుధవారం మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీ -2024 ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంతో పోటీ పేడలా నాటి ప్రధాని పీవీ నరసింహారావు దేశంలో ఆర్థిక విధానాలను తీసుకొచ్చారని, దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన కృషిని ఎవరూ మరువలేరని అన్నారు. విధానపరమైన రూపకల్పనలు లేకుండా రాష్ట్రంలో అభివృద్ధి చెందదని తెలిపారు. ప్రభుత్వం విధానాలను కొనసాగించినప్పుడే రాష్ట్రం డెవలప్ అవుతుందని, పాలసీ లేకుండా నడవదని పేర్కొన్నారు. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పాలకులు మారినా... విధానాలు మాత్రం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు,1994-2004 మధ్య కాలంలో చంద్రబాబు ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. 2004 తర్వాత మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వాటిని అంత కంటే వేగంగా కొనసాగించారు కాబట్టే రాష్ట్రం ఇత అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. పరిపాలన విషయంలో మాకు ఎలాంటి భేషజాలు లేవని, మంచి పనులు ఎవరు చేసినా.. వాటిని కొనసాగిస్తామని, >>2

### ఎంఎస్‌ఎంఇలకు ఎన్నో ప్రోత్సాహకాలు

10 పార్కులు ఏర్పాటు 3

# 'విస్తరణ'పై ఊగిసలాట!



## కాంగ్రెస్ ముందున్న లక్ష్యం స్థానిక ఎన్నికలే..

స్పష్టత కోసం ఢిల్లీకి వెళ్లిన డి.సిఎం భట్టి

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఆశావహులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, సెప్టెంబర్18:** రాష్ట్ర కేబినెట్ విస్తరణపై అధిష్ఠానం క్లారిటీ ఇవ్వడం లేదు. స్థానిక సంస్థలపై ప్రధాన దృష్టి సారించాలని అదిష్ఠానం ఆదేశించినట్లు సమాచారం.కాంగ్రెస్ కార్యకర్తలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపించే పనిలో నిమగ్నమై ఉండాలని అధిష్ఠానం సూచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నూతనంగా టిపిసిసి అధ్యక్షుడుగా నియమితులైన ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ రాబోయే స్థానికి సంస్థల పైనే దృష్టి పెట్టారు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలకు సర్పంచ్, ఎంపీటీసి,జెడ్‌పిటీసీ టిక్కెట్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు దిశగా పయనింప చేసే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మరింత లోతుగా ప్రజల్లోకి వెళ్లేందుకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి వినియోగించుకోనుంది. రెండో శ్రేణి, మూడో శ్రేణి నేతలలకు, కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి వారి గెలుపు కోసమే మంత్రులతు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు పనిచేసేలా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. మొన్నటి ఎన్నికల్లో కార్యకర్తలు ఎమ్యెల్యేలు,ఎంపీల గెలుపు కోసం పనిచేస్తేనే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ కేడర్ గెలుపు కోసం పనిచేసి రుణం >>2



## బిఆర్ఎస్‌కు షాక్

నల్లగొండ పార్టీ కార్యాలయం కూల్చివేతకు హైకోర్టు ఆదేశం

**నల్లగొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15రోజుల్లోగా కూలగొట్టాలని బుధవారం హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యూలర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తరువాత ఏ రకంగా అనుమతి ఇస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టక ముందు అనుమతి తీసుకోవాలి. కాని కట్టిన తరువాత ఎలా అనుమతి తీసుకుంటారని పిటిషనర్‌ను అడిగింది. 15రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. లక్ష రూపాయల నష్ట పరిహారం బీఆర్ఎస్ పార్టీకి చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది.

# ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం త్వరలో పూర్తి



## ఆరేడు నెలల్లో యాదాద్రి థర్మల్ రెడీ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు పర్చడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అర్అండ్‌బి, సినిమాటోగ్రాఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో రహదారి ప్రమాదాల నివారణకు రూ.180కోట్ల నిధులతో నిర్మిస్తున్న నాలుగు పైవంతెల పనులకు నల్లగొండపార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ, నాగార్జుసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్), కుందూరు జైవీర్‌రెడ్డిలతోకలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా రైతులకు సాగునీరుఅందించేందుకు శ్రీశైల సొరంగ మార్గం పనులను వేగవంతం చేయడంతో పాటు ఎత్తిపోతల పథకాలకు ప్రాధ్యాతనిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ప్రత్యేక చొరవతో ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో అద్దంకి నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపైప్రమాదాల నివారణకు పట్టణ శివారులోని రామచంద్రగూడెం వద్ద గల వైజంక్షన్, చిల్లాపురం నందిపాడ్,ఈదులగూడ చేరస్తా, చింతపల్లి క్రాస్‌రోడ్డు వద్దనిర్మిస్తున్న పై వంతెనలతో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందన్నారు. అమృత పథకం కింద రూ.316 కోట్లతో మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల మెరుగుదలలో భాగంగా హైద్రాబాద్ నగరంలోనైపుణ్య అభివృద్ధి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు >>2

### జమ్ము- కాశ్మీర్‌లో మొదటి విడత ప్రశాంతం.. 59% పోలింగ్ 2






బుధవారం గాంధీనగర్‌లో 'పిఎం ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన' లబ్ధిదారులతో ప్రధాని మోడీ

## 'ఒక దేశం- ఒకే ఎన్నిక'కు కేంద్ర కేబినెట్ ఓకే

>> చేయడంద్వారా ఎన్నికల ప్రక్రియనున సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికవృద్ధికి దారితీస్తుందని ప్యానెల్ వెల్లడించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ,పంచాయతీలకు మూడుస్థాయిల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడంకోసం సెలవులపై తమ ప్రాంతాలకువెళ్లాల్సి వస్తోందని దీనివల్ల ఉత్పత్తిలో అంతరాయం కలుగుతుందని వెల్లడించింది. దానిని నివారించాలంటే జమిలి ఎనినకలే ఏకైక పరిష్కారమని వెల్లడించింది. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపిస్తామని కేంద్ర హోంమంత్రి ఇటీవలే స్పష్టంచేసారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోడీ ఎర్రకోటనుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఎటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని వీటిప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఆదిశగా అన్ని రాష్ట్రాలుముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీయే 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమలులోకి వస్తాయని రాజకీయ వర్గాలు చెపుతున్నాయి.

ఒకదేశం ఒకేసారి ఎన్నిక నినాదం కొత్తదేమీ కాదు. భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో చెపుతూనే వచ్చింది. 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఈ నినాదాన్ని వినిపించింది. అయితే ప్రతిపక్షాలనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. రాజ్యాంగ సవరణలకు అనుభవపూర్వక సవాళ్లు మరిన్ని పెరుగుతాయని వాదించాయి. అయితే ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి పాలన పగ్గాలు చేపట్టిన వెంటనే ఈ సారే ఈ వ్యవస్థను అమలుచేయాలని ధృఢ సంకల్పంతో నిలిచింది. ఈ బిల్లు చట్టరూపంలోకి రావడం, వ్యవస్థను తక్షణమే అమలుచేయాలంటే చట్టసభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. ఆరుపర్యాయాలు రాజ్యాంగ సవరణలు కూడా చేయాల్సి న అవసరం ఉంది. ఇదొక సుదీర్ఘకసరత్తు అనే చెప్పాలి. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రంలోని ఎన్డీయే సర్కారుకు ఉభయసభల్లోను స్వల్ప మెజార్టీ మాత్రమే ఉంది. మెజార్టీకి 52 ఓట్లు రాజ్యభలో తగ్గుతుంటే లోక్‌సభలో 72 ఓట్లు తగ్గుతున్నాయి. ఆ తర్వాత ఈ బిల్లును అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలు ఆమోదించాల్సి ఉంటుంది. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్యానెల్ మాత్రం నిధులు ఆదాచేయడంతోపాటు వ్యయభారం తగ్గుతుందని, ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా చేసుకోగలుగుతామని చెప్పింది. మొత్తం 32 పార్టీలు, న్యాయకోవిదులు, సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయ మూర్తులు ఈ ప్రక్రియకు సంపూర్ణమద్దతునిచ్చారు. ఈ కొత్తప్రక్రియ అమలుకువస్తే ఓటర్లకు మరింత సులువు అవుతుంది. ఒకే ఎన్నికల నిర్వహణ వల్ల శరవేగంగా ఆర్థికవృద్ధికి కూడా బాటలు వేస్తుంది. మూడంచెల్లో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కూడా సవరణలు తెచ్చింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, పంచాయత్‌లకు ఎన్నికలు నిర్వహించడంవల్ల ఉత్పత్తి, సరఫరా సైకిల్స్‌కు విఘాతాన్ని కూడా నివారించవచ్చు. వలస కార్మికులు ఉద్యోగులు, ఇతర వేతన జీవులు వారిఓటు హక్కు వినియోగించుకునేందుకు సుదూర ప్రాంతాలు వెళ్లాల్సి న అవసరం కూడా ఉండదు. విధానాల్లో ఉన్న లోపభూయిష్ట పారదర్శకతను కూడా ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కట్టడిచేస్తుంది. అనిశ్చితిని తరిమేస్తుందని ప్యానెల్ వాదించింది.

## జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసు

**నార్సింగి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీ సు స్టేషన్‌లో అత్యాచారం కేసు నమోదైంది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన 21.ఏళ్ల యువతి జానీ మాస్టర్‌పై కేసు పెట్టింది. ఆమె తన ఫిర్యా దులో తనపై జానీ మాస్టర్ లైంగిక దాడి చేశాడని, దూషిస్తున్నాడని, శారీరకంగా, భౌతికంగా వేధిస్తున్నాడని, తనను కొట్టి గాయపరిచాడని, తనకు సినిమా రంగంలో అవకాశాలు రాకుండా కొరియోగ్రాఫర్ సంఘం అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆ యువతి ఫిర్యాదు మేరకు జానీ మాస్టర్‌పై భారత న్యాయ సంహిత సెక్షన్లు 376,506, 323(2) కింద కేసులు పెట్టారు. ముంబై, చెన్నై, హైదరాబాద్ నగరాలలో జరిగే ఔట్ డోర్ షూటింగ్‌ల సమయంలో తనను తీవ్రంగా వేధించాడని యువతి కొన్ని ఆధారాలు పోలీసు లకు చూపించినట్లు తెలిసింది. గతంలో కూడా సతీష్ అనే కొరియో గ్రాఫర్ సైతం జానీ మాస్టర్‌పై ఫిర్యాదు చేశాడు. జానీ మాస్టర్ తన అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని, ఇత రుల అవకాశాలను హరిస్తున్నాడన్న ఆరోపణ లు ఉన్నాయి. పోలీసులు జానీ మాస్టర్ గత నేర చరిత్ర, ఇప్పుడు అందుతున్న ఫిర్యాదుల ను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జానీ మాస్టర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఆయనను అదుపులోకి తీసుకునేందుకు మా టీంలు పని చేస్తున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు.

### అత్యంత ధనిక రాష్ట్రాల్లో
## తెలంగాణ నంబర్ 2

**హైదరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** పట్టుమని పదేళ్ల కూడా లేని తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు దేశంలోనే అత్యంత ధనిక రాష్ట్రాల్లో 2వ స్థానంలో నిలిచింది. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీ ప్రథమ స్థానంలో ఉండగా, తర్వాత స్థానంలో తెలంగాణ నిలిచింది. దేశానికి అత్యధికంగా స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) గడించి పెడుతున్న మహారాష్ట్ర ధనిక రాష్ట్రాల జాబితాలో తొలి 5 స్థానాల్లో కూడా చోటు సంపాదించ లేకపోయింది. ప్రైమ్ మినిస్టర్స్ ఎకనామిక్ అడ్వైజరీ కౌన్సిల్ (పిఎంఇఎసి) తాజా నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం దక్షిణాదిలో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలన్నీ తలసరి ఆదాయం ప్రకారం ధనిక రాష్ట్రాలుగా లేకపోయినా, ఎకనామిక్ అడ్వైజరీ కౌన్సిల్ నివేదిక ప్రకారం మాత్రం ఈ ఐదు రాష్ట్రాలు ధనిక రాష్ట్రాలుగా ఉన్నాయి. దేశజీడీపీలో ఈ5 రాష్ట్రాల వాటా 2024 మార్చి నెలాఖరుతో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో 30శాతంగానమోదైంది. దక్షిణాదిని ఆనుకుని ఉన్న మధ్య, పశ్చిమ రాష్ట్రం మహారాష్ట్ర ఇప్పటికే అత్యధిక జీడీపీ అందిస్తున్న రాష్ట్రంగా నిలిచినప్పటికీ, గత దశాబ్దన్నర కాలంగా 15 శాతం వాటా కలిగి ఉన్నా, ఇప్పుడు 13.3 శాతానికి పరిమితమైంది. కాగా తలసరి ఆదాయం ప్రకారం పేద రాష్ట్రాల జాబితాలో వరుసగా 32.8 శాతంతో బీహార్, 57.2 శాతంతో జార్ఖండ్, 50.8 శాతంతో ఉత్తరప్రదేశ్, 66 శాతంతో మణిపూర్, 73.7 శాతంతో అసోం నిలిచాయి.

# ప్రతి విద్యార్థికి ఉపాధి

>> విఘాతం కలిగించే అం శాలు ఉంటే తొలగిస్తామనితెలిపారు. ప్రతిఏటా ఎంతో మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటికొస్తున్నారని, ప్రతి విద్యార్థికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సమగ్ర అధ్యయనం తర్వాతే ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సర్టిఫికేట్లు సంపాదిస్తున్నారని, కానీ ఉద్యోగంకు వచ్చేసరికి... సర్టిఫికేట్లు అక్కరకు రావడం లేదన్నారు. స్కిల్ ఎంప్లాయి రావడం లేదని పారిశ్రామివేత్తలు అడుగుతున్నారని, అందుకే ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలుగా మార్చబోతున్నామని, రూ.2400 కోట్లతో ఆధునీకరిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరి అఈని పేర్కొన్నారు. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడేందుకు కొత్తగా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కోవిడ్ కాలంలో మూడు వాక్సి న్లు ఇక్కడే తయారు అయ్యాయని, ఐటిని తెచ్చింది. అభివృద్ది చేసింది కాంగ్రెస్ అన్నారు. మూసీ నది ప్రక్షాళన చేపట్టామని, మూసీ అంటే మురికి కూపం కాదని త్వరలోనే నిరూపిస్తామని అన్నారు. ప్రపంచ పర్యాటకులు మూసీని వచ్చి చూసేలా తయారు చేస్తామని, అమెరికా,లండన్ మాదిరిగా నదిని తీర్చిదిద్దుతామని సిఎం రేవంత్ అన్నారు. ఒకప్పుడు కృష్ణా జిల్లాలో ఎకరం అమ్మితే,హైదరాబాద్‌లో ఎకరాలకు ఎకరాలు కొనేవాళ్లని గుర్తి చేశారు. నేడు ఆ పరిస్థితి లేదని, ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీలో 100 ఎకరాలు కొనొచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభంలో ఉందని,రైతుల అభ్యున్నతి దృష్టిలో పెట్టుకునే వారికి రూ.2లక్షల రుణమాఫీ చేశామని స్పష్టం చేశారు. రుణమాఫీ చేశాం అయినా రైతులకు బాధలు తప్పడం లేదని, సమస్య ఏంటంటే కుటుంబం అంతా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. అగ్రికల్చర్ ఈజ్ అవర్ కల్చర్, వ్యవసాయాన్ని వదలకుండానే కుటుంబంలో ఒకరిద్దరు నైపుణ్యం పెంచుకుని పరిశ్రమలు పెట్టాలని, వ్యవసాయం కొనసాగిస్తేనే ఇతర రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. పరిశ్రమలు పెట్టీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పాలసీని విడుదల చేశామన్నారు. పారిశ్రామికవేత్తలతో ఆనంద్ మహేంద్ర గురువారంనాడు సమావేశం కానున్నారని, స్కిల్ యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామికవేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో రాజకీయ ప్రయోజనం ఏం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ట్రిలియన్ డాలర్లకు చేరుకోవాలంటే ఎంఎస్ఎంఈలు కీలకమని, 2028లో రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ.7లక్షల కోట్లకు చేరుకుంటుందన్నారు. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదని, మా ప్రభుత్వంలో తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు.

**ఇతర రాష్ట్రాల కంటే అద్భుతమైన ఎంఎస్ఎంఈ పాలసీ మనది: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

సూక్ష్మ,చిన్న పరిశ్రమలకు పటిష్టం చేసేందుకు ఆర్థిక వ్యవస్థకు ఎంఎస్ఎంఈలు చాలా కీలకం అని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎంఎస్ఎంఈలపై తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని, దేశంలో మిగిలిన రాష్ట్రాల కంటే అద్భుతమైన ఎంఎస్ఎంఈ పాలసీ మనది పేర్కొన్నారు. ఇంత వరకు పరిశ్రమల పాలసీనే ఉండేదని, కానీ ఇప్పుడు ఎంఎస్ఎంఈ పాలసీ కూడా మనం తెచ్చుకున్నామని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ గతంలో ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలతో చర్చించారని, రాహుల్‌గాంధీ ఆలోచనకు అనుగుణంగా సిఎం రేవంత్‌రెడ్డి కొత్త పాలసీ తెచ్చారని చెప్పారు, మల్టీ నేషనల్ కంపెనీలను సిఎం రేవంత్‌రెడ్డి ఇక్కడికి తీసుకు వస్తున్నారని, భారీ పరిశ్రమలతో పాటు సక్ష్మ,చిన్న తరహా పరిశ్రమలు కూడా చాలా అవసరమని డిప్యూటీ సిఎం చెప్పారు. ఎంఎస్ఎంఈల సంగతి ఏంటీ అనుకున్నా.... కానీ రాయితీలు... భూ కేటాయింపు.... మహిళా కోటా పెట్టి... ఎంఎస్ఎంఈపై పాలసీనే తెచ్చారు అంటే సిఎం ఎంత దృష్టి సారించారో అన్నది అర్థమైందన్నారు.

**తెలంగాణ వన్ ట్రిలియన్ ఎకనామీ చేరుకోవడమే మా లక్ష్యం:శ్రీధర్‌బాబు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఎంఎస్ఎంఈల పాలసీని విడుదల చేస్తున్నామని,దీని ద్వారా మా లక్ష్యం, మా ఆలోచన, మా దృక్పథాన్ని రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఎంఎస్ఎంఈ పాలసీ విడుదల కార్యక్రమంలో శ్రీధర్‌బాబు మాట్లాడారు. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సిఎం సంకల్పించారని చెప్పారు.

ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈలు అని వీటిని కాపాడుకోవాలని మా నాయకుడు రాహుల్‌గాంధీ అనేక సందర్భాలలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారన్నారు. రాబోయే రోజుల్లో ఎంఎస్ఎంఈ అభివృద్ధిలో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. పెద్ద పరిశ్రమలే కాదు,చిన్న మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందాలన్నారు. పరిశ్రమల సంఘాలతో విస్తృతంగా సంప్రదింపులు జరిపిన తర్వాతే నూతన పాలసీని తీసుకుచ్చామన్నారు.



బుధవారం జమ్మూ, కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఓటువేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

# 'విస్తరణ'పై ఊగిసలాట!

>> తీర్చుకోవాలని, నేతలంతా దగ్గరుండీ పని చేసేందుకు దిశానిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పీటీసీ స్థానాలను కాంగ్రెస్ పూర్తిగా కైవసం చేసుకోవాలంటే మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు, నేతలు గ్రామాలకు వెళ్లాల్సిందే. కేబినెట్‌లో చోటు కోరుకునేవారు కూడా తమ పార్టీ కార్యకర్తలను స్థానిక సంస్థల్లో తెత్యధిక స్థానాల్లో గెలిపించి ముందుకు రావాల్సి ఉంటుంది. స్థానిక సంస్థల్లో గెలుపు కోసం వ్యూహ రచన చేయాల్సిందేనని కార్యకర్తలు పార్టీ పెద్దలపై వత్తిడి చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల అజెండాకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని అంటున్నారు. కార్యకర్తలను వదిలేసి ఎమ్మెల్యేల కోసం కీలక పదవుల పందేరానికి, కేబినెట్ విస్తరణపై దృష్టి సారిస్తే అందరిని తృప్తి పరచలేక పోవచ్చునని అంటున్నారు. కీలక పదవులు ఆశించి ప్రయత్నాలు చేస్తున్న నేతలకు మంత్రి పదవులు ఆశించిన ఎమ్మెల్యేలకు పలు కారణాల వల్ల పదవులు దక్కకపోతే తీవ్ర అసంతృప్తి నెలకొనే అవకాశం ఉంటుంది. ఈ ప్రభావంతో స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో సరిగ్గా పనిచేయక పోవచ్చునని ఢిల్లీ అగ్రనేతలు సైతం భావిస్తున్నారు. దీంతో ఇప్పట్లో కేబినెట్ విస్తరణ పార్టీలో మరింత ఇబ్బందులు సృష్టించవచ్చునని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు టార్గెట్ ఆశావాహులకు ఇవ్వడమే మేలని, బాగా పనిచేసిన వారికే మంత్రివర్గ విస్తరణలో అవకాశాలు ఇవ్వడం సరైందని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రులు కూడా కేడర్‌ను గెలుపించుకోవడానికి శాయ శక్తులా పనిచేయాల్సి ఉంటుంది. తాజాగా టిపిసిసి నూతన అధ్యక్షుడుగా మహేశ్‌కుమార్‌గౌడ్ గాంధీభవన్‌లో బాధ్యతల స్వీకరణ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించాల్సి న బాధ్యత మా నాయకులపై ఉందని స్పష్టం చేశారు. మీ ఎన్నికలకు మా ఎన్నికల కంటే ఎక్కువ కష్టపడుతామని కార్యకర్తలకు పూర్తి భరోసా ఇచ్చారు. రాబోయే మూడు,నాలుగు నెలల్లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

**కేబినెట్ విస్తరణపై స్పష్టత కోసం ఢిల్లీకి వెళ్లిన మల్లు భట్టి విక్రమార్క**

ఇదిలా ఉండగా, కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్ఠాన పెద్దల నుంచి స్పష్టత తీసుకునేందుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాత్రి ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. ఏఐసిసి పెద్దలను అయన కలువనున్నారు. ఇప్పటికే ఢిల్లీలో పెద్దలను రేవంత్‌రెడ్డి కలిసి వచ్చిన విషయం తెలిసిందే. ఈ మధ్యనే కేబినెట్ విస్తరణ చేయాలని అనుకున్నప్పటికీ క్లారిటీ రాకపోవడంతో వాయిదా పడిందని పలువురు నేతలు చెబుతున్నారు. కేడర్ గెలుపును దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థలకు ప్రాధాన్యత ఇస్తే కేబినెట్ విస్తరణకు మరింత సమయం పట్టేలా ఉందని అంటున్నారు.

# 'జమిలి'తో ప్రజాస్వామ్యం పటిష్టం

## కోవింద్ సిఫారసులపై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఒక దేశం ఒకే ఎన్నిక విధానంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రూపొందించిననివేదికకు కేంద్రకేబినెట్ ఆమోదముద్రవేసిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కమిటీ సిఫారసులను ఆమోదించింది. ప్రధాని నరేంద్రమోడీ ఎక్స్ వేదికగా ఈ ఎన్నికల విధానంపై స్పందించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తివంతంగా భాగస్వామ్య యుతంగా మార్చే కీలక ముందడుగుగా పేర్కొన్నారు. ఉన్నతస్థాయి కమిటీకి నాయకత్వం వహించినందుకు నివేదిక రూపకల్పనలో భాగంగా అన్ని వర్గాలతోవిస్తృత చర్చలుజరిపినందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అభినందనలు తెలిపారు. ఒకదేశం ఒకే ఎన్నికలు విధానం అమలుచేయడంద్వారా ఎన్నికల ప్రక్రియ మరింత సులువు అవుతుందని తద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమని కమిటీ తన నివేదికలో వెల్లడించింది. పదేపదే ఎన్నికలవల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడంకోసం సెలవులపై తమ ప్రాంతాలకువెళ్లవలసి వస్తోందని, దీనితో ఉత్పత్తిలో అంతరాయం కలుగుతున్నట్లు వెల్లడించింది. ఇటువంటి వాటినివారణకు జమిలి ఎన్నికలు ఒక్కటే మార్గమని అదే పరిష్కారమని వివిరించింది. ఈ బిల్లును పార్లమెంటు శీతాకాలసమావేశాల్లో ప్రవేశపెట్టాలని ఎన్డీయే నిర్ణయించింది. 18 రాజ్యాంగసవరణలను కోవింద్ ప్యానెల్ సిఫారసుచేసింది.

## వారం - వర్జ్యం

తేది : 19-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.12.40
ఉత్తరాభాద్ర ఉ.8.03, రేవతి తె.5.15
వర్జ్యం : సా.6.39-8.04
దు.ఉ.10.08-10.57,
(2) మ.3.01-3.50
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి. కోపతాపాలకు దూరంగావుండండి.

**వృషభం :** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వ హిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** సన్నిహితుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది. వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:**వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో ఆర్థిక లాభాలు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయంసాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటుంది.

**తుల :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. వాహనాల విషయాలలో జాగ్రత్త అవసరం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:**ఆకస్మికంగా ప్రయాణాలలో నూతన పరిచయాలు. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహన సౌఖ్యం.

**మీనం :** దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### జమ్ము- కాశ్మీర్‌లో
## మొదటి విడత ప్రశాంతం
### 59% పోలింగ్

**శ్రీనగర్, సెప్టెంబరు 18:** జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దయిన తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి దశకుగాను 24 నియోజకవర్గాల్లోజరిగిన ఎన్నికల్లో సాయంత్రం ఐదు గంటలప్రాంతానికి 59శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 59శాతంవరకూ నమోదయిందని ముఖ్య ఎన్నికల అధికారి పికె పాల్ వెల్లడించారు. కిష్త్‌వార్‌లో 77.23శాతం, దోడాలో 69.33శాతం, రాంబాన్‌లో 67.71శాతం, కుల్గాంలో 59.62శాతం, షోపియన్‌లో 53.64శాతం, అనంతనాగ్‌జిల్లాలో 54.17 శాతం చొప్పున పోలింగ్ జరిగినట్లు రాష్ట్ర సిఇఒ తెలిపారు. పుల్వామా ప్రాంతంలో అతితక్కువగా 43.87శాతం నమోదయింది. 24 స్థానాల్లో 16 స్థానాలు కాశ్మీర్‌ప్రాంతంలోను, ఎనిమిది స్థానాలు జమ్ముప్రాంతంలోను తొలిదశ పోలింగ్‌కు వచ్చాయి. రెండు మూడు విడతలపోలింగ్‌లు ఈనెల 25, అక్టోబరు ఒకటవ తేదీ జరుగుతాయి ఓట్ల లెక్కింపు అక్టోబరు 8వ తేదీ జరుగుతుంది. అదేరోజు ఫలితాలనుప్రకటిస్తారు. ఈసారి జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలమధ్య గట్టిపోటీ ఎదురవుతోంది. కొన్ని చోట్ల స్వతంత్రులనుంచి కూడా తీవ్ర పోటీ ఉంది. నేషనల్ కాన్ఫరెన్స్, ఐఎన్‌సి పార్టీలు పొత్తులతోపోటీచేస్తున్నాయి. ఇంజినీర్ రషీద్‌గా పిలిచే షేక్ అబ్దుల్ రషీద్ పార్టీ ఆవామి ఇత్తేహాద్‌పార్టీ మొత్తం అన్ని స్థానాలకు పోటీచేస్తోంది. రషీద్ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్‌సీ నేత ఓమర్‌అబ్దుల్లాను ఓడించి లోక్‌సభకు ఎన్నికయిన సంగతి తెలిసిందే. ఈసారి రషీద్ పార్టీ ఎన్సీ, కాంగ్రెస్, పిడిపిలకు గట్టిపోటీ ఇస్తోంది.

## ఎస్‌ఎల్‌బిసి సొరంగ మార్గం త్వరలో పూర్తి

>> తెలిపారు. రాష్ట్రంలో సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేయడంతో పాటురాబోయే అరేడు మాసాలలో యాదాద్రి పవర్‌ప్లాంట్ పనులు పూర్తి చేసి ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని భారీ ప్రాజెక్ట్‌లను నిర్మించినఘనత కాంగ్రెస్‌దేనని, ప్రపంచ బ్యాంక్ అర్థిక సహకారంతో ఎడమకాలువ లైనింగ్ పనులు పూర్తి చేయడంతో అయకట్టు చివరి వరకు సాగునీరుఅందుతుందన్నారు. స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే పైఓవర్ల సమస్యలను పట్టించుకోకపోవడంతో ఎక్కువగా ప్రమాదాలు జరిగాయని, అభివృద్ధి చేసేవారికే ప్రజలు పట్టం కడతారన్నారు. అయన కనీసం సర్పంచిగా కూడా గెలవడన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిమర్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 18/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 922277
2nd Prize Rs.7000/- 89435
3rd Prize Rs.3500/-
12853 42890 43190 49300 49313
56531 61899 64364 68901 87654
4th Prize Rs.200/-
0640 1625 3055 4807 5213
6208 7346 8147 9180 9502
5th Prize Rs.100/-
0585 1017 1664 1869 3644
4103 4971 6704 6970 8864
6th Prize Rs.50/-
0056 1912 3416 4992 6522 8434
0114 2012 3465 5168 7002 8688
0197 2090 3572 5197 7059 8757
0277 2202 3642 5505 7186 8777
0301 2248 3734 5552 7272 8945
0380 2404 3778 5678 7304 8949
0454 2609 4047 5684 7402 8958
0470 2611 4122 5834 7533 9058
0569 2768 4182 5876 7563 9301
0727 2854 4194 5921 7568 9406
0754 2860 4287 5933 7673 9500
0762 2995 4358 5942 7771 9734
0952 3027 4384 6023 7829 9811
0970 3107 4415 6079 7842 9866
1157 3145 4462 6140 7849 9930
1495 3147 4558 6246 8344
1863 3386 4867 6466 8423

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 589019
2nd Prize Rs.7000/- 30101
3rd Prize Rs.3500/-
01385 05200 41434 48166 48572
61888 75344 79082 91722 97424
4th Prize Rs.200/-
0108 1366 1951 2376 3443
3883 4387 6565 9336 9997
5th Prize Rs.100/-
0221 1821 2005 3787 6482
7408 7661 8308 9667 9675
6th Prize Rs.50/-
0291 1691 3218 5031 7185 8890
0377 1764 3226 5083 7192 9009
0405 1816 3241 5125 7388 9155
0428 1872 3253 5189 7469 9217
0435 1935 3287 5342 7479 9332
0482 1938 3553 5420 7628 9351
0578 2081 3705 5571 7987 9446
0682 2404 3769 5729 8004 9457
0686 2459 4003 5760 8013 9603
0759 2868 4072 5792 8049 9617
0905 2869 4095 5970 8085 9626
1023 2892 4109 6074 8135 9726
1327 3054 4156 6112 8258 9778
1423 3095 4282 6497 8358 9790
1509 3149 4752 6573 8483 9972
1560 3175 4851 6951 8751
1613 3177 4966 7126 8886

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 445787
2nd Prize Rs.7000/- 97615
3rd Prize Rs.3500/-
16344 33535 34678 48019 57031
63247 65077 73223 76335 88392
4th Prize Rs.200/-
1179 4524 5233 5322 6714
7440 9448 9549 9709 9942
5th Prize Rs.100/-
0288 1138 1151 1955 1977
2319 3496 4287 6687 8846
6th Prize Rs.50/-
0093 1027 2863 4573 6408 8589
0115 1115 2868 4742 6410 8594
0125 1207 2912 4765 7037 8635
0153 1306 2973 5187 7072 8716
0173 1326 3043 5207 7183 8835
0251 1459 3165 5293 7195 8866
0267 1492 3198 5429 7200 8937
0318 1929 3366 5889 7413 9085
0377 2053 3390 5897 7422 9091
0438 2079 3446 5898 7425 9153
0531 2085 3610 5971 7690 9185
0629 2170 3651 5974 7951 9410
0652 2313 3941 6042 7961 9595
0708 2469 4124 6172 8021 9724
0774 2558 4160 6235 8114 9888
0820 2686 4502 6261 8245
0974 2841 4525 6281 8273

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 311963
2nd Prize Rs.7000/- 66582
3rd Prize Rs.3500/-
13773 17195 42211 66710 70966
77359 83335 88152 93580 97556
4th Prize Rs.200/-
0974 1071 1348 3864 4003
5037 5600 5885 6551 8262
5th Prize Rs.100/-
1400 1668 1905 4747 5094
5705 6436 7080 7790 9387
6th Prize Rs.50/-
0314 2952 4552 6161 8066 9052
0350 3102 4661 6220 8067 9059
0644 3399 4761 6292 8068 9204
0779 3410 4807 6630 8070 9350
0796 3674 4836 6873 8086 9363
0864 3700 4868 6901 8132 9406
1310 3764 4976 6938 8341 9493
1327 3810 5067 7025 8522 9540
1404 3865 5307 7277 8536 9546
1880 3935 5382 7301 8570 9711
1918 4185 5456 7352 8603 9742
2018 4261 5536 7379 8625 9785
2107 4360 5787 7497 8642 9786
2205 4430 5878 7537 8672 9885
2743 4435 6020 7623 8673 9975
2749 4468 6043 7673 8776
2870 4503 6095 7814 8864

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 717302
2nd Prize Rs.7000/- 70864
3rd Prize Rs.3500/-
06290 06748 15087 18539 32904
34884 51253 60104 69450 71251
4th Prize Rs.200/-
2068 2096 2815 4181 4202
5037 5239 5751 8690 9913
5th Prize Rs.100/-
0092 1109 3173 3423 3663
4843 5990 6082 6167 9798
6th Prize Rs.50/-
0063 1698 2892 4522 6824 8777
0079 1802 3000 4788 6847 8804
0173 1809 3123 4811 7049 8840
0367 1891 3238 4863 7448 8956
0450 1945 3388 5160 7615 9048
0480 2052 3396 5175 7644 9281
0515 2073 3755 5212 7740 9345
0625 2192 3769 5393 7830 9384
0823 2207 3844 5747 7889 9411
0880 2366 3854 5952 7955 9612
1162 2368 3981 6006 8032 9698
1307 2387 4038 6159 8109 9793
1319 2576 4177 6255 8312 9801
1405 2592 4294 6384 8470 9859
1496 2624 4312 6393 8495 9869
1579 2831 4416 6466 8661
1669 2842 4481 6803 8742

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 195304
2nd Prize Rs.7000/- 02844
3rd Prize Rs.3500/-
12534 22917 34757 36949 53593
59921 76115 82526 83638 93511
4th Prize Rs.200/-
1618 1924 2605 3880 5101
6036 6789 7758 7814 8944
5th Prize Rs.100/-
1304 2184 2383 3235 4762
7765 8193 8803 9782 9944
6th Prize Rs.50/-
0006 1714 3224 4726 7062 8411
0033 1791 3240 4905 7266 8599
0476 1997 3264 5008 7287 8716
0644 2001 3512 5134 7362 8722
0856 2082 3516 5325 7424 8824
0913 2211 3675 5384 7462 8919
0991 2221 3970 5672 7603 8927
1016 2348 3979 6016 7614 8978
1092 2417 4047 6095 7672 8988
1127 2521 4057 6189 7684 9310
1180 2656 4202 6230 7825 9392
1247 2748 4324 6272 8280 9622
1275 2949 4386 6472 8284 9744
1327 2964 4393 6496 8313 9817
1453 3050 4395 6652 8376 9924
1605 3105 4451 6893 8403
1708 3120 4697 6980 8410

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 216235
2nd Prize Rs.7000/- 73429
3rd Prize Rs.3500/-
01241 10270 12762 28096 31101
33904 37447 39408 73455 74406
4th Prize Rs.200/-
0575 1187 3232 3414 5108
7701 9260 9521 9725 9811
5th Prize Rs.100/-
0163 0997 2260 2908 3266
3391 5985 6748 8440 9179
6th Prize Rs.50/-
0103 1216 3312 5338 6867 8544
0140 1333 3494 5363 6935 8772
0165 1529 3785 5430 7110 8899
0184 1668 3989 5437 7118 8920
0222 1696 4066 5473 7196 9185
0258 1737 4181 5584 7349 9237
0437 1829 4243 5705 7422 9250
0476 1918 4441 5766 7465 9434
0533 1964 4521 5799 7540 9527
0668 2409 4537 5838 7752 9535
0771 2442 4790 5871 7759 9543
1024 2496 4880 6133 7775 9619
1083 2550 4908 6436 7912 9685
1127 2746 5001 6482 7987 9850
1167 3011 5013 6519 8043 9926
1174 3140 5201 6557 8341
1181 3225 5273 6612 8344

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 982115
2nd Prize Rs.7000/- 81207
3rd Prize Rs.3500/-
00211 29431 33153 48472 50930
56328 69207 69998 71178 74284
4th Prize Rs.200/-
0213 1006 1975 3539 5261
5621 5814 6010 7652 8167
5th Prize Rs.100/-
1026 1699 2763 3016 4504
5014 5265 8082 8759 9467
6th Prize Rs.50/-
0018 1919 3888 4936 6141 8378
0053 1927 3900 5096 6228 8387
0158 1938 3935 5127 6279 8569
0177 2121 3941 5179 6480 8597
0244 2315 4191 5227 6569 8886
0412 2443 4204 5264 6805 9058
0918 2563 4343 5285 6856 9127
0986 2608 4346 5361 7024 9236
1327 3031 4414 5387 7052 9244
1407 3140 4471 5668 7111 9315
1413 3225 4514 5735 7133 9684
1431 3265 4617 5739 7506 9767
1444 3426 4651 5856 7625 9828
1550 3441 4710 5930 7729 9913
1624 3671 4741 6012 7874 9961
1655 3706 4765 6023 8270
1884 3727 4879 6074 8335

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 658941
2nd Prize Rs.7000/- 53580
3rd Prize Rs.3500/-
06783 11059 19822 23742 30007
49039 51154 53560 68308 99327
4th Prize Rs.200/-
0002 0305 0577 0766 4214
7276 9157 9339 9645 9832
5th Prize Rs.100/-
0991 1170 1812 2108 3412
6322 8794 8930 9198 9351
6th Prize Rs.50/-
0128 2552 4286 5833 7785 8912
0308 2613 4298 5927 7914 8955
0350 2626 4503 6050 7936 9024
0437 2862 4684 6203 7946 9026
0723 2876 4733 6318 7999 9189
0804 2938 4773 6460 8075 9195
0847 2960 4884 6473 8170 9197
1161 3081 4960 6729 8335 9411
1837 3223 4986 6821 8351 9424
1887 3257 5104 6946 8380 9433
2190 3387 5123 7128 8394 9454
2192 3828 5206 7182 8523 9675
2217 3883 5329 7475 8585 9692
2259 3994 5403 7495 8689 9733
2416 4164 5559 7566 8696 9998
2429 4241 5580 7640 8697
2511 4251 5769 7725 8719

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 367336
2nd Prize Rs.7000/- 71155
3rd Prize Rs.3500/-
00573 02010 04672 04948 19229
54672 71537 76386 89557 97532
4th Prize Rs.200/-
0661 1385 3815 5967 6131
7082 7383 7724 8290 9037
5th Prize Rs.100/-
1507 3020 3491 4025 4334
4401 4469 4644 5791 6017
6th Prize Rs.50/-
0038 2028 3768 5291 6030 8018
0136 2291 3844 5355 6185 8179
0169 2423 3916 5368 6204 8601
0683 2629 3951 5468 6221 8671
0711 2777 3956 5580 6310 8691
0729 2809 4006 5611 6729 8804
1022 2823 4133 5649 6854 8901
1089 2834 4146 5675 6874 8920
1128 2921 4267 5694 7070 8948
1170 3058 4434 5720 7140 9025
1290 3179 4484 5723 7268 9068
1405 3216 4503 5740 7304 9127
1474 3272 4658 5745 7390 9450
1554 3469 4800 5881 7467 9567
1638 3526 4900 5930 7872 9965
1753 3565 5182 5993 7987
1886 3609 5241 6026 8006

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 258842
2nd Prize Rs.7000/- 71829
3rd Prize Rs.3500/-
14219 14995 25413 36515 47153
58382 69345 71440 82451 93633
4th Prize Rs.200/-
0498 0536 3196 3370 4064
6451 6723 8701 8770 9690
5th Prize Rs.100/-
3279 3609 4297 5462 5658
5802 6045 6085 7392 8273
6th Prize Rs.50/-
0028 1231 3595 6142 7469 8621
0053 1242 3848 6162 7635 8682
0083 1247 3853 6172 7681 8808
0373 1276 3896 6201 7701 8860
0393 1294 3970 6220 7703 9161
0619 1325 4209 6280 7718 9179
0671 1497 4293 6284 8064 9263
0673 1988 4313 6319 8118 9365
0762 2032 4500 6598 8211 9495
0775 2249 4706 6734 8331 9529
0807 2634 4790 6896 8361 9617
0817 3097 4969 7117 8387 9622
0864 3322 5224 7203 8459 9811
0989 3350 5376 7292 8474 9873
1036 3354 5466 7315 8515 9923
1117 3444 5930 7328 8551
1226 3590 6114 7349 8587

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 824735
2nd Prize Rs.7000/- 35937
3rd Prize Rs.3500/-
13587 24417 35339 46441 57835
68820 79463 81223 81753 92662
4th Prize Rs.200/-
1574 1987 2237 3166 3888
4556 5803 7836 8558 9092
5th Prize Rs.100/-
1359 1792 3174 3576 5151
6144 7652 8141 8295 9494
6th Prize Rs.50/-
0105 1853 3885 5354 7396 8938
0110 2141 3916 5451 7422 9030
0312 2165 3947 5654 7523 9123
0326 2206 4166 5736 7605 9165
0471 2364 4261 5804 7617 9172
1092 2567 4349 5953 7750 9182
1140 2683 4358 5972 8166 9508
1237 2703 4421 5977 8237 9609
1276 2719 4431 5997 8379 9641
1332 2755 4531 6124 8493 9661
1435 3031 4568 6198 8656 9693
1582 3164 4580 6588 8664 9699
1629 3181 4620 6855 8698 9807
1658 3250 4983 6945 8818 9817
1786 3351 5000 6948 8873 9819
1816 3573 5121 6984 8899
1835 3681 5125 7049 8915

# రేపు ఐపిఎస్ ప్రొబేషనరీల దీక్షాంత్ పెరేడ్

## ముఖ్యఅతిథిగా కేంద్రహోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్, తెలుగు రాష్ట్రాలకు నలుగురేసి అధికారుల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** యువ ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారుల దీక్షాంత్ పరేడ్ శుక్రవారం జరగనుంది. శివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో జరగనున్న ఈ దీక్షాంత్ పరేడ్‌కు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 76వ బ్యాచ్ ఐపిఎస్ అధికారులు పాల్గొననున్న ఈ దీక్షాంత్ పరేడ్ కోసం ఇప్పటికే పోలీసు అకాడమి ముస్తాబయ్యింది. మొత్తం 207 మంది అధికారులు పాల్గొంటున్న ఈ పరేడ్‌లో 188 మంది ఐపిఎస్ అధికారులు కాగా మిగతా 19మంది విదేశీ అధికారులున్నారు. మొత్తం అధికారుల్లో 56 మంది మహిళా అధికారులు ఒడగా ఇందులో 54 మంది ఐపిఎస్‌లు కాగా ఇద్దరు విదేశీ అధికారిణులు వున్నారు. యువ ఐపిఎస్ అధికారులకు 45 వారాల పాటు కఠిన శిక్షణ ఇచ్చినట్లు బుధవారం జరిగిన మీడియా సమావేశంలో అకాడమి ఇంఛార్జి డైరక్టర్ అమిత్ గార్గ్ తెలిపారు. ఈ బ్యాచ్‌లో మొత్తం 219 అభ్యర్థులు వుండగా 12 మంది శిక్షణ సమయంలో ఐఎఎస్‌కు ఎంపికవడంతో అందులో చేరారని ఆయన తెలిపారు. శిక్షణలో భాగంగా బేసిక్ కోర్సుతో పాటు అవుట్ డోర్, ఇండోర్ విభాగాలలో అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి నట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కేసులో ఎలా ముందుకు సాగాలనే దానిపై భిన్న కోణాల్లో శిక్షణ ఇచ్చామని ఆయన తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చే నిమిత్తం పారా మిలటరీ బలగాలలో కీలక హోదాలో వున్న అధికారులతో పాటు ప్రైవేటు రంగంలో వున్న నిపుణులతోనూ తర్ఫీదు ఇప్పించామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో యువ అధికారులకు పది వారాల సునిశిత కఠిన శిక్షణ ఇచ్చామని, ఈ పదివారాలు గ్రే హౌండ్స్‌తో పాటు సాయుధ బలగాలు, పారా మిలటరీ బలగాలు, మిలటరీలో వివిధ విభాగాలలో వీరంతా తర్ఫీదును పొందారని అమిత్ గార్గ్ తెలిపారు. తెలంగాణలో జరిగిన పలు పండగలు, వేడుకల్లో బందోబస్తులో కూడా యువ అధికా రులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. దీంతో పాటు హైదరాబాద్ పోలీసు విభాగంలో కొనసాగుతున్న పలు ఉప విభాగాలను వీరు సందర్శించి అనుభవం గడించారని ఆయన వెల్లడించారు. ఈ ఏడాదికిగానూ తెలంగాణకు నలుగురు, ఎపికి నలుగురు అధికారులను కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అకాడమి జాయింట్ డైరక్టర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణలో ఉత్తమ ప్రతిభ కన బరచిన యువ ఐపిఎస్‌లు తమ అనుభవాలను పంచు కున్నారు. కాగా ఈ దఫా ఎపి, తెలంగాణల నుంచి 12 మంది ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. ఇందులో తెలంగాణ నుంచి ఆరుగురు వుండగా అందులో ఒకరు మహిళా అధికారి వున్నారు.

ఎపి నుంచి ఆరుగురు వున్నారు, వీరిలో ఇద్దరు మహిళా అధికారులున్నారు. దీక్షాంత్ పరేడ్‌కు కేరళకు చెందిన ఆ రాష్ట్ర కేడర్ అధికారి అచ్యుత్ అశోక్ కమాండర్‌గా వ్యవహరించనున్నారు. ఈ బ్యాచ్‌లో అశోక్ టాపర్‌గా నిలిచారు.



బుధవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అకాడెమీ ఇంఛార్జి డైరక్టర్ అమిత్ గార్గ్

**తెలంగాణకు కేటాయించబడ్డ అధికారులు:** తెలంగాణకు కేటాయించబడినఅధికారుల్లో రిత్విక్ సాయి, సాయికిరణ్ (వీరిద్దరు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారు), జమ్మూ కాశ్మీర్‌కు చెందిన మన్నన్ బట్, యుపికి చెందిన వసుంధర యాదవ్ వున్నారు.

**ఎపికి కేటాయించబడ్డ అధికారులు:** ఎపికి కేటాయించబడిన అధికారుల్లో హర్యానాకు చెందిన దీక్ష, తమిళ నాడుకు చెందిన సుస్మిత, ఎపికే చెందిన బొడ్డు హేమంత్, మనీష వంగలరెడ్డి ఉన్నారు.

# షేర్ వ్యాపారం పేరిట హైదరాబాద్ వైద్యుడికి రూ.5.27 కోట్ల టోకరా

## సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చిక్కిన బెంగాల్ కేటుగాడు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18: ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల గోల్‌మాల్ వ్యవహారాలు, మాయాజాలం నుంచి జాగ్రత్తగా వుండాలని పోలీసులు ఎంతగా ప్రచారం చేస్తున్నా మోసపోతున్న వారి సంఖ్య మాత్రం తగ్గడంలేదు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడు సైబర్ కేటుగాడి మాయలో పడి అక్షరాల ఐదు కోట్ల 27 లక్షల 69 వేల రూపాయలను పోగొట్టుకున్నాడు. గత జూన్ నెలలో ఇతగాడు మోసపోగా దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఈ నేరానికి పాల్పడిన వ్యక్తిని గుర్తించి అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. గత మే నెలలో హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడు ఫేస్‌బుక్‌లో వచ్చిన షేర్ మార్కెట్ వ్యాపార ప్రకటనను గమనించి దీనిపై ఆసక్తి కనబరి చాడు. దీనిపై వెంటనే అంకుర్ కేడియా అనే వ్యక్తి వాట్సాప్ కాల్ చేసి తాను ఐఐఎఫ్‌ఎల్ కంపెనీలో చీఫ్ ఇన్వెస్టింగ్ ఆఫీసర్‌గా వున్నానని చెబుతు హైదరాబాద్ వాసి ని నమ్మించాడు. అనంతరం హైదరాబాద్ వాసికి లేనిపోని ఆశలు కల్పించి అంకుర్ కేడియా స్టాక్ మార్కెటింగ్, షేర్ బిజినెస్ కంపెనీ పేరిట విడతల వారిగా ఐదు కోట్ల 27 లక్షల 69 వేల రూపాయలను కైవసం చేసుకున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ వాసికి ఒకసారి 45 వేల రూపాయలు లాభం వచ్చినట్లు చూపాడు. దీని తరువాత నయాపైసా లాభం ఇవ్వకపోగా పత్తా లేకుండా పోయి, ఆఖరుకు ఫోన్‌కు కూడా స్పందించడం మానేశాడు. దీంతో బాధితుడు తాను మోసపోయినట్లు గ్రహించి సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఫిర్యాదు చేయగా దీనిపై విచారణ చేబట్టిన అధికారులు ఈ నేరానికి పాల్పడింది పశ్చిమ బెంగాల్‌లోని కొంటాయ్ సిటీకి చెందిన సైదుల్ ఇస్లాం ఖాన్‌గా తేల్చారు. ఇతగాడు అక్కడ ఓ చిన్నపాటి పెట్రోల్ బంకు నిర్వహిస్తున్నాడు. ఇందులో లాభాలు రాక పోవడంతో సైబర్ నేరాలకు దిగి హైదరాబాద్ వైద్యు డిని నిండా ముంచాడు. ఇందుకోసం స్థానికంగా ఐసిఐసిఐ బ్యాంకులో ఎస్ఎస్ఆర్ ట్రిక్ ఫీల్డ్ కంపెనీ పేరిట ఓ ఖాతాను తెరిచి హైదరాబాద్ వాసి నుంచి కాజేసిన డబ్బులను ఇందులో జమచేసి అనంతరం వేరు వేరు ఖాతాలకు పంపాడు. ఈ గోల్ మాల్‌లో మరి కొందరు కూడా వున్నట్లు తేలింది. దీనిపై విచారిస్తున్నారు. అద నపు డి సిపి ప్రసాద్ నేతృత్వంలో ఈ కేసు విచారణ సాగుతోంది.

## పోలీసు శాఖలో డిఎస్‌పిగా చేరిన బాక్సింగ్ వరల్డ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ డిజిపి జితేందర్‌తో భేటీ.. విధుల్లో చేరిక పత్రం అందజేత




పోలీసు శాఖలో డిఎస్‌పిగా చేరిన సందర్భంగా తన నియామక పత్రాన్ని డిజిపి జితేందర్‌కు అ ందజేస్తున్న వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 18: ప్రభాతవార్త:** బాక్సింగ్‌లో వరల్డ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో డిఎస్‌పిగా ఉద్యోగం ఇచ్చింది. దీనికి సం బంధించిన నియామక పత్రాన్ని నిఖత్ జరీన్ బుధవారం నాడు డిజిపి జితేందర్‌కు అందచేశారు. డిజిపి కార్యాలయంలో డిజిపి పేషీలో డిజిపి జితేందర్‌తో భేటీ అయిన సందర్భంగా నిఖత్ జరీన్ ప్రభుత్వం తనకు అందజేసిన నియామక పత్రాన్ని ఆయనకు ఇచ్చారు. ఈ సందర్భంగా డిజిపి జితేందర్ నిఖత్ జరీన్‌ను అభినందించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన నిఖత్ జరీన్ ఇప్పటి వరకు రెండుసార్లు బాక్సింగ్‌లో ప్రపంచ ఛాంపియన్ గెలుపొందారు. దీంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు గెలు పొందారు. పోలీసు శాఖలో డిఎస్‌పిగా చేరిన నిఖత్ జరీన్‌ను డిజిపి జితేందర్ అభినందించారు. స్పోర్ట్స్ కోటాలో పోలీసు శాఖలో ఇటీవల కాలంలో డిఎస్‌పిగా ఉద్యోగం పొందిన మొదటి క్రీడాకారిణి నిఖత్ జరీన్ కావడం గమనార్హం. ఇంతకు ముందు పలువురు క్రీడాకారులకు వివిధ శాఖల్లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం లభించినా పోలీసు శాఖలో గ్రూప్ వన్ అధికారిగా నేరుగా డిఎస్‌పిగా పోస్టింగ్ లభించడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు బ్యాట్మింటన్ క్రీడలో రెండు ఒలింపిక్ పత కాల సహా పలు వరల్డ్ ఛాంపియన్ షిప్ పతకాలు సాధించిన పి.వి సింధు ఎపిలో గ్రూప్ వన్ అధికారిగా నేరుగా ఆర్‌డిఓగా చేరారు. ఆ తరువాత గ్రూప్ వన్ అధికా రిగా డిఎస్‌పిగా తెలంగాణలో చేరిన క్రీడాకారిణి నిఖత్ జరీన్. కాగా ఆమెకు స్పెషల్ పోలీసు విభాగంలో ఉద్యోగం ఇచ్చారు. కాగా నిఖత్ జరీన్ పోలీసు శాఖలో డిఎస్ పిగా చేరడం పట్ల శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ సంతోషం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. కాగా నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ అధికారిగా ఉదో ్యగం ఇవ్వడంతో పాటు ఇంటి స్థలం ఇస్తానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం తెలిసిందే. ఇంటి స్థలం ఇప్పటికే కేటాయించగా తాజాగా డిఎస్‌పిగా ఉద్యోగం ఇచ్చారు. నిఖత్ జరీన్‌తో పాటు క్రికెట్ క్రీడాకారుడు మహమ్మద్ సిరాజుద్దీన్‌కు కూడా గ్రూప్ వన్ అధికారి ఉద్యోగం ఇస్తాననని సిఎం హామీ ఇవ్వడం తెలిసిందే. సిరాజుద్దీన్‌కు కూడా పోలీసు శాఖ లేదా క్రీడల విభాగంలో పోస్టింగ్ లభించే వీలుందని తెలిసింది.

# రెండోరోజున కూడా సాగిన గణేశ నిమజ్జనం

## రెండు షిఫ్టుల్లో విధులు నిర్వహించిన పోలీసులు

## బుధవారం రాత్రి 8గం. తర్వాత ట్రాఫిక్ పూర్తిగా పునరుద్ధరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** జంట నగరాలలో మంగళవారం మొదలైన సామూహిక గణేష్ నిమజ్జనోత్సవం బుధవారం రెండవ రోజు కూడా కొనసాగింది. బుధవారం తెల్లవారు జామున పాతబస్తీకి సంబంధించిన విగ్రహాల తరలింపు పూర్తవగా ఇతర ప్రాంతాలకు చెందిన విగ్రహాలు ఆటుపిమ్మట రావడం మొదలయ్యాయి. బుధవారం ఉదయం పది గంటల వరకు ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో వందల సంఖ్యలో గణేష్ విగ్రహాలు బారులు తీరడంతో వీటిని ట్యాంక్‌బడ్‌తో పాటు ఇతర మార్గాలలో ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా నిమజ్జనం చేశారు. కాగా బుధవారం మధ్యాహ్నం తరువాత ట్యాంక్‌బండ్ మార్గంలో గణేష్ విగ్రహాలను కొంతమేర తగ్గించి, ఇతర మార్గాలవైపు మళ్లించి ఈ మార్గంలో సాధారణ ట్రాఫిక్‌ను పునరుద్దరించారు. అయితే ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో సా ధారణ ట్రాఫిక్ పునరుద్ధరణ సాయంత్రం ఆరు గంటల తరువాతే సాధ్యమయ్యింది. అయితే వినాయక విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు తరలిరావడం బుధవారం రాత్రి వరకు కొనసాగాయి. మంగళవారం పౌర్ణమి అయినందున పున్నమి గడియలు ముగిసిన తరువాత అంటే బుధవారం తెల్లవారు జామున చాలాచోట్ల గణేష్ విగ్రహాల ను నిమజ్జనానికి తరలించడం ప్రారం భించడంతో నిమజ్జనోత్సవం సుదీర్ఘంగా సాగింది. హైదరాబాద్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనం మరోసారి సుదీర్ఘంగా కొనసాగింది. హైదరాబాద్ నగరంలో 1980 దశకంలో మొదలైన సామూహిక గణేష్ నిమజ్జనం కా ర్యక్రమం మొదట్లో మొదటి రోజు సాయంత్రం సమయంలోనే ముగుస్తుండేది. అయితే కొన్నేళ్ల తరువాత అర్థరాత్రి వరకు, ఆ తరువాత మరుసటి రోజు ఉదయం వరకు కొనసాగేది. అయితే కొన్నేళ్లుగా ఈ నిమజ్జనం రెండు రోజుల పాటు సాగడం ఆనవాయితీగా మారింది. కరోనా సమయంలో రెండేళ్ల పాటే ఇళ్లకే పరిమితమైన గణేష్ వే డుకలు ఆ సమయంలో సమీపంలోని బావులు, చెరువుల్లో పరిమిత సంఖ్యలో పోలీసుల పహారాలో కరోనా ఆంక్షలను పాటిస్తూ నిమజ్జనం చేశారు. 2021లో నిమజ్జన ఆంక్షలు తొలగడంతో ట్యాంక్‌బండ్ వద్ద సందడి మధ్య నిమజ్జనం మొదలయ్యింది. గడచిన రెండేళ్లుగా నిమజ్జనం రెండవ రోజు కొనసాగగా ఈ సంవత్సరం ఇదే ఆ నవాయితీ సాగడం గమనార్హం. ఈ ఏడాది గణేష్ నిమజ్జనం మంగళవారం ఉదయం మొదలుకాగా బుధవారం మధాహ్నం వరకు వైభవంగా భారీ రద్దీ మధ్య సాగింది. శివార్లలోని బాలాపూర్ నుంచి మొదలైన ఈ శోభాయాత్ర పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట, అలియాబాద్, లాల్‌దర్వాజ, చార్మినార్, అఫ్జల్‌గంజ్ మీదుగా మోజం జాహీ మార్కెట్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్‌లోని మూడు మార్గాల వరకు సాగడం తెలిసిందే. ఇదే సమయంలో తూర్పు, ఉత్తర, మధ్య, పశ్చిమ మండలాలకు చెందిన విగ్రహాలు ఆయా ప్రాంతాలలోని రహదారుల నుంచి ప్రధాన ఊరేగింపులో కలుస్తూ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం అవుతుంటాయి. ఇందుకోసం ట్యాంక్‌బండ్ చుట్టూ గల మూడు మార్గాలలో 36 భారీ క్రేన్లను ఏర్పాటు చేయగా వీటిద్వారా ఎక్కడా ఆలస్యం కాకుండా వేగంగా నిమజ్జనం చేశారు. ఇక ఈ ఏడాది గణేష్ విగ్రహాల రద్దీ గత ఏడాదికన్నా 15 శాతం ఎక్కువగానే వుండడం గమనార్హం. ప్రధాన మార్గంలో సాగిన శోభాయాత్ర, వీటికి అనుసంధానంగా వున్న సమాంతర మార్గాలలో కూడా బుధవారం ఉదయం వరకు విగ్రహాల తరలింపు కొనసాగింది. ఇక ట్యాంక్‌బండ్ వద్ద బుధవారం రాత్రి వరకు విగ్రహాల నిమ్జనం కొనసాగింది. అయితే విగ్రహాల తరలింపు కోసం ట్యాంక్‌బండ్ వద్ద సాధారణ ట్రాఫిక్‌ను ఆపకపోవడం వాహనదారులకు కొంతమేర ఊరటనిచ్చిందని చెప్పాలి. ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలో బల్దియా సిబ్బంది వేగంగా పారిశుధ్య పనులను నిర్వహించి రహదారులపై వున్న చెత్తను తొలగించారు. ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ మార్గంలో పరిమిత సం ఖ్యలో రెండు రోజుల పాటు క్రేన్లు వుం చుతామని అధికారులు తెలిపారు. ఇక గణేష్ నిమజ్జనం కోసం పోలీసులు రెండు షిఫ్టుల్లో విధులు నిర్వహించారు. ఇదే సమయంలో బుధవారం తెల్లవారుజాము వరకు విధులు నిర్వహించిన వారికి ఉదయం పూట సెలవు ఇవ్వడంతో వారు వి శ్రాంతి తీసుకున్నారు. అయితే అధికారులు, ఉన్నతాధికారులు మాత్రం అర్థరాత్రి దాటే వరకు డ్యూటీలు నిర్వహించి కొన్ని గంటలు విధులు నిర్వహించిన చోటే విశ్రాంతి తీసుకుని తిరిగి బుధవారం ఉదయం విధుల్లో చేరారు. మొత్తం మీద గణేష్ నిమజ్జనం సాఫీగా సాగేందుకు పోలీసులు పటిష్టమైన వ్యూహాన్ని అమలు చేయడంతో పాటు అహర్నిశలు శ్రమించారు. డిజిపి జితేందర్, సిటీ కొత్వాల్ ఆనంద్ సహా ఇతర అధికారులు బందోబస్తును స్వయంగా పర్యవేక్షించారు.

# ఎంఎస్‌ఎంఇలకు ఎన్నో ప్రోత్సాహకాలు

## 10 పార్కులు ఏర్పాటు..ఒకటి మహిళలకు కోసం

## టి.ప్రైడ్ కింద భూమిపై 33.3 నుంచి 50శాతం వరకు రాయితీ

## మూలధన పెట్టుబడి రాయితీ 25శాతానికి పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎంఎస్‌ఎంఈలకు ఎన్నో ప్రోత్సాహలను అందిస్తున్నామని, యువతకు వ్యవసాయం, పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టేందుకు తగిన చేయూతనివ్వనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఎంఎస్‌ఎంఈలకు సంబంధించి కొత్త పాలసీని విడుదల చేశారు. అందుబాటులో సరసమైన ధరలకు భూమి లభ్యత ఉంచినట్లు పాలసిలో వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్‌ఎంఈలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. వీరి కోసం సరసమైన ధరలకు భూమిని అందుబాటులో ఉంచడం ద్వారా ప్రభుత్వం లభ్యతను సులభతరం చేస్తుంది. ప్రభుత్వం నిర్మించాలని యోచిస్తున్న ప్రతి పారిశ్రామిక పార్కులో 20శాతం పాట్లు ఎంఎస్‌ఎంఈలతో రిజర్వు చేస్తున్నట్లు, వచ్చే ఐదు సంవత్సరాలలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామిక పార్కును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. దీంతో పాటు ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు మదయ 10 పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించనుందని పాలనలో వెల్లడించారు. ఈ 10 పారిశ్రామిక పార్కులలో ఐదు ఎంఎస్‌ఎంఈ పార్కులు, ప్రతి ఎంఎస్ఎంఈ పార్కులో, ఐదు శాతం మహిళా పారిశ్రామిక వేత్తలకు 15శాతం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రిజర్వు చేసారు. ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న ఐదు ఎంఎస్ఎంఈ పార్కులలో, ఒక పార్కు మహిళలు యాజమాన్యంలోని ఎంఎస్‌ఎంఈల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు. ఒక పార్కు వినూత్న అంకుర సంస్థలకు ప్రత్యేక నిర్మిస్తున్నారు. ఈ పార్కులో హాస్టళ్లు, పిల్లలకు ఆటస్థలాలు, టాయిలెట్లు, నాణ్యత ప్రమాణ పరీక్షా కేంద్రాలు, పరిశోదన, అభివృద్ధి కేంద్రాలు వంటి సౌకర్యాలు ఉండదనున్నాయి. భూమికొనుగోలుకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వ్యవస్థాపకులు నిర్వహిస్తున్న ఎంఎస్‌ఎంఈలకు ప్రస్తుతం టి ప్రైడ్ కింద భూమి ధరపై రూ.30లక్షల పరిమితితో 33.3శాతం రాయితీ ఇస్తున్నట్లు,రూ.50లక్షల పరిమితి ఉంటే 50శాతం రాయితీ ఇవ్వనున్నట్లు కొత్త పాలసీలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈల క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కింద ప్రయోజనాలను పెంచింది. టి ప్రైడ్ కింద తయారీ సంస్థలు ప్రస్తుతం రూ.20లక్షల పరిమితి వరకు 15శాతం మూలధర పెట్టుబడి రాయితీని పొందుతున్నారు. ప్రస్తుతం రూ.30 లక్షల పరిమితిని 25శాతం సబ్సిడీ అందివ్వనుంది. టిప్రైడ్ కింద ఎస్సీ, ఎస్టీ యాజమాన్యంలోని సూక్ష్మ, చిన్న తయారీ సంస్థలు ప్రస్తుతం రూ.75లక్షల పరిమితి వరకు 35శాతం మూల ధర పెట్టుబడి రాయితీని పొందుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ యాజమాన్యంలోని ఎంఎస్‌ఎంఈలకు సబ్సిడీ 1కోటి రూపాయల పరిమితి వరకు 50శాతం సబ్సిడీ పెంచుతున్నారు. టిప్రైడ్ రెండు పథకాల కింద, మహిళల యాజమాన్యంలోని ఎంఎస్‌ఎంఈల ప్రస్తుతం రూ.10లక్షల పరిమితి వరకు 10శాతంసబ్సిడీ, 20లక్షల పరిమితివరకు 20శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈల కోసం ఆదాయ ఆధారిత ఫైనాన్సింగ్ పైలెట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. ఎంఎస్‌ఎంఈల భవిష్యత్తు అమ్మకాల ఆధారంగా క్రెడిట్‌ను యాక్సెస్ చేయగలవు, ముందస్తు భారాలను తగ్గించడం, నిధులను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ప్రత్యేకించి మహిళల నేతృత్వంలోని వెంచర్‌లను, రాష్ట్రంలోకి ఎంఎస్‌ఎంఈలను ఫైనాన్స్ కోసం ఆసక్తిని కలిగి ఉన్నాయో, అంచనా వేయడానికి ఫైలన్ ప్రోగ్రామ్ ప్రభుత్వానికి సహాయం చేస్తుంది, మరింత ఆదాయ ఆధారిత ఫైనాన్సింగ్ ప్రోత్సాహించడానికి ప్రభుత్వ జోక్యాలను గుర్తించంలో సహాయ చేస్తుందన్నారు. 2024లో తెలంగాణన ప్రభుత్వం తీసుకుని వచ్చిన ఎంఎస్‌ఎంఈ పాలసీ, దేశంలోని అత్యుత్తమంగా, ఆదర్శవంతంగా ఎదగడానికి వీలు కల్పించే విప్లవాత్మక పాలసీగా నిలుస్తుంది. ఎంఎస్‌ఎంఈ విధానం ఎండ్ టూ ఎండ్ సపోర్టు అందించడం ద్వారా ఎస్‌హెచ్‌జిలను ఎంఎస్‌ఎంఈలుగా మార్చడానికి మార్గాన్ని సుల భతరం చేస్తుందని, ఈ విధానం దిగుమతుల ప్రతామ్యాయానికి ప్రాధాన్య తనిస్తూ దేశంలోనప్రముఖ ఎగుమతిదారుగా మన స్థానాన్ని బలపరుస్తుంది. రాష్ట్రంలోని యువతకు నాణ్యమైన ఉపాధి కల్పన, అత్యంత శక్తివంతంమైన ఎంఎస్‌ఎంఈ పర్యవరణ వ్యవస్థను సృష్టించడం అనే తుది లక్ష్యాన్ని సాధించడం కోసం కాలనుగుణంగా నిర్వహించి పాలసీని అత్యుత్తమ స్థాయిలో సమర్థవంతమైన పర్యవేక్షణతో దేశంలో ఒక బలమైన సంస్థాగత యంత్రాంగాన్ని స్థాపించడంపై ఈ విధానం దృష్టిసారించనుంది.

**DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD**
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD -500001

**O.A.No. 251 of 2024**

**Summons under Sub-section (4) of Section 19 of the Act, read with sub-Rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (procedure) Rule, 1993**

**Indusind Bank Limited**
VS
**M/s. Sunitha Traders and Others**

To
**M/s. Sunitha Traders**
Rep. by its proprietor Mr. Siddam Sarveshwar Reddy,
Plot No. 121, Ganesh Nagar Colony, Ragannaguda,Turkayamjal,
Abdullapurmet Mandal, K.V.Ranga Reddy District-501510

**SUMMONS**

Whereas, OA 251/24 is filed by Indusind Bank DRT II, Hyderabad and the same is posted to **22-10-2024** for service of summons.

Whereas the Hon'ble Registrar of Debt Recovery Tribunal-II is pleased to issue summons on the said application under section 19 (4) of the Act, filed against you for Recovery of debt of **Rs.4,20,25,394.58 (Rupees Four Crores Twenty Lakhs Twenty Five Thousand Three Hundred Ninety Four and Fifty Eight Paise Only)**

In accordance with Sub-section 4 of section 19 of the Act, you the Defendants are directed as under.
(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) To disclose particulars of assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business. any other assets over which security interest is created and / or other assets and properties specified by applicant under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) you are liable to account for the sale proceeds realized by the sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to appear before the Registrar, Debt Recovery Tribunal-II on **22-10-2024 at 10.30 AM** and file the written statement with a copy thereof furnished to the applicant failing which the application shall be heard and decided in your absence.

**By the order of the Hon'ble Debt Recovery Tribunal, Hyderabad**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
(MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
1st Floor at Triveni Complex, Abids, Hyderabad

**O.A.NO.353 OF 2024**

**SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB RULE (2A) OF RULE 5 OF THE DEBT RECOVERY TRIBUNAL (PROCEDURE) RULE, 1993**

**The Karur Vysya Bank Ltd., Rashtrapathi Road Branch, Secunderabad Vs M/s Glitter Ferrous Non Ferrous Metals and another**

To
**01. M/s Glitter Ferrous Non Ferrous Metals Rep by its Proprietor Mr Jain Hitesh Ramesh Kumar @ Hitesh Ramesh Jain, S/o Ramesh Kumar Ottarmal Jain,** Survey No.223, Rampally Village, Keesara Mandal, Ranga Reddy - 501 301. **Also at:** H.No.4-156/1, Jawahar Rail Colony, Sikh Village, Secunderabad - 500 009.
**02. Mr Jain Hitesh Ramesh Kumar @ Hitesh Ramesh Jain S/o Ramesh Kumar Ottarmal Jain,** D.No.1-8-50/3/10 & 11/B, Plot No.43, Sai Vatika, P.G. Road, Street No.11, Sindhi Colony, Secunderabad-500 003. **Also at:** H.No.2-3-450, Flat No.303, B-Block, Sri Sid Residency, Gayadeen Bagh, MG Road, Nallagutta, Secunderabad - 500 010.

**SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION**

**Whereas the O.A.No.353 OF 2024 was listed before the Registrar on 11-09-2024.**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19 (4) ofthe Act, (OA) filed against you for recovery ofdebts of **Rs.2,92,52,656.93 Ps.**

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under:
**(i)** to show cause within 30 days ofthe service of summons as to why relief prayed forshould not be granted.
**(ii)** to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
**(iii)** you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed underserial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
**(iv)** you shall nottransfer by way of sale, lease or otherwise, except in the ordinary course ofyour business any ofthe assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A ofthe original application without the prior approval ofthe Tribunal.
**(v)** you shall be liable to accountforthe sale proceeds realized by sale of secured assets or other assets and propertiesin the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on **22-10-2024 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

**Given under my hand and seal ofthis Tribunal on this 12th Day of September 2024**

**(BY ORDER OF HON'BLE REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD)**

**The Registrar**
**DEBTS RECOVERY TRIBUNAL-II,**
**1st FLOOR, TRIVENI COMPLEX,**
**ABIDS, HYDERABAD-500001**

पावरग्रिड POWERGRID

**ప్రకటన**

1. 2019-24 టారిఫ్ బ్లాక్‌కు టారిఫ్ ప్రసారం యొక్క నిర్ణయం-కం-ట్రూయింగ్ కొరకు పిటిషన్. మరియు 2024-29 టారిఫ్ బ్లాక్ కొరకు టారిఫ్ ప్రసారం యొక్క నిర్ణయం. **"సదరన్ రీజియన్‌లో కల్పక్కం PFBR (500 MW) ప్రాజెక్ట్‌తో అనుబంధమైన ప్రసార విధానం"** క్రింద ఆస్తులకు విద్యుత్ చట్టం 2003 యొక్క సెక్షన్ 79 (1) (d)తో చదువబడే సెక్షన్ 62 క్రింద మరియు రెగ్యులేషన్ 15 (1) (a) క్రింద మరియు కేంద్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ యొక్క రెగ్యులేషన్ 23 (వ్యాపార నిర్వహణ) కేంద్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌తో చదువబడే 2023 రెగ్యులేషన్‌లు (టారిఫ్ రెగ్యులేషన్‌ల యొక్క నియమాలు మరియు నిబంధనలు) 2019 మరియు కేంద్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (టారిఫ్ రెగ్యులేషన్‌ల యొక్క నియమాలు మరియు నిబంధనలు) 2014.
2. పైన పేర్కొన్న ట్రాన్స్మిషన్ పద్ధతి వలన ప్రయోజనం పొందేవారు:
(a) TANGEDCO (b) TSNPDCL (c) KSEB (d) TSSPDCL (e) గోవా యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (f) పుదుచ్చేరి యొక్క విద్యుత్ విభాగం (g) APEDCL (h) APSPDCL (i) CESC (j) MESCOM (k) BESCOM (l) GESCOM (m) HESCOM (n) APCPDCL (o) TANTRANSCO (P) BHAVINI
3. టారిఫ్ వివరాలు:

a) 2019-24 బ్లాక్

| ఆస్తి వివరణ | DOCO/ ECOD | 31.03.2024 నాటికి పరిపూర్తి వెల | |
|---|---|---|---|
| కలిసి ఉన్న ఆస్తి-1 & 2 | 24.02.2012 | 7952.31 | ట్రూయింగ్ అప్‌పై ఆధారపడిన సవరించబడిన AFC |
| ఆస్తి-3 | 01.04.2014 | 4884.87 | ట్రూయింగ్ అప్‌పై ఆధారపడిన సవరించబడిన AFC |

| 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | 2023-24 |
|---|---|---|---|---|
| 1312.54 | 1278.59 | 1245.15 | 1213.58 | 1185.13 |
| 851.91 | 830.50 | 809.47 | 789.67 | 771.91 |

b) 2024-29 బ్లాక్

| ఆస్తి వివరణ | DOCO/ ECOD | 31.03.2029 నాటికి పరిపూర్తి వెల | |
|---|---|---|---|
| కలిసి ఉన్న ఆస్తి | 12.12.2012 | 12837.18 | AFC |

| 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | 2023-24 |
|---|---|---|---|---|
| 1849.20 | 1259.98 | 1263.34 | 1267.11 | 1271.94 |

4. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ కొరకు తయారు చేయబడిన దరఖాస్తు యొక్క ఒక కాపీ, దరఖాస్తుదారుని వెబ్‌సైట్ పై **www.powergrid.in** వద్ద ఉంచబడినది.
5. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ ప్రతిపాదనలపై దరఖాస్తులోని ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే ఏ వ్యక్తి అయినా లబ్దిదారుడు అయినా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 6వ, 7వ & 8వ అంతస్తులు, టవర్ బి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ-110029 (లేదా కమిషన్ యొక్క కార్యాలయము ఉన్న ఇతర చిరునామా)కు దరఖాస్తుదారునికి ఒక కాపీతో దాని కార్పొరేట్ కార్యాలయం చిరునామా వద్దకు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపుగా పంపవలెను.

ప్రదేశం: గురుగ్రామ్ సం/-
తేది: 12.09.2024 చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్/RC)

PG/CC/Notice-69/Advt-94/2024-25/APEX

**పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**
(ఒక భారత ప్రభుత్వ ఎంటర్‌ప్రైజెస్)
కార్పొరేట్ కార్యాలయం: సౌదామిని, ప్లాట్ సం.2, సెక్టార్-29, గురుగ్రామ్, హర్యానా-122001
రిజిస్టర్డ్ కార్యాలయం: B-9, కుతబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సరాయ్, న్యూఢిల్లీ-110016
వెబ్‌సైట్: www.powergird.in CIN: L40101DL1989GOI038121
ఒక మహారత్న PSU

**DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD**
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD-500001

**O.A. No 343 of 2024**

Summons under Sub-Section (4) of Section 19 of the Act, read with sub-Rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (procedure) Rule, 1993

**PEGASUS ASSETS RECONSTRUCTION PRIVATE LTD**
**VS**
**M/s. Raghuveer Reddy and others**

To
**1. RAGHUVEER REDDY S/O MALLA REDDY MADI REDDY** H.no. 16-1-27/8/2, Jayanagar Colony, Opp. Prime Swimming Pool Saidabad, Hyderabad-500059 **Also at** Nakshatra Heath Care Pvt Ltd Plot no. 54, Sy.no. 9/1/K., LB Nagar Circle, Saroor Nagar Mandal, Opp. Traffic PS, Hyderabad-500074
**2. ARCHANA POTHA W/O RAGHUVEER REDDY** H.no. 16-1-27/8/2, Jayanagar Colony, Opp. Prime Swimming Pool Saidabad, Hyderabad-500059 **...DEFENDENTS**

**SUMMONS**

Whereas, OA 343/24 is filed by PEGASUS ASSETS RECONSTRUCTION PRIVATE LTD before DRT II, Hyderabad and the same is posted to 22.10.2024 for service of summons.

Whereas the Hon'ble Registrar of Debt Recovery Tribunal-II is pleased to issue summons on the said application under section 19 (4) of the Act, filed against you for Recovery of debt of **Rs 8,01,89,377.91 (Rupees Eight Crores One Lac Eighty-Nine Thousand Three Hundred Seventy-Seven and paisa Ninety-One only)** In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:
i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and / or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You are liable to account for the sale proceeds realized by the sale of the secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with bank of financial institution holding security interest over such assets.

You are also directed to appear before the Registrar, Debt Recovery tribuanl -II on 22.10.2024 at 10.30 AM and file the written statement with a copy thereof furnished to the applicant failing which the application shall be heard and decided in your absence.

**BY ORDER OF THE TRIBUNAL**

**Debts Recovery Tribunal - II, Hyderabad.**

వార్త

యుద్ధానికి ఎవరూ కారణాలను అన్వేషించరు, ఫలితం ఏమిటనే మాత్రం అందరూ ప్రశ్నిస్తారు.

-సెనెకా

## భయపెడుతున్న వీధికుక్కలు

వీధికుక్కలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఎప్పుడు ఏ కుక్క ఎవరిమీద ఎలా దాడిచేస్తుందో ఊహించని పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కాలంలో కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులు సమీక్షలు, సమావేశాలు పెట్టి చర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలతో చేతులు దులుపుకుంటున్నారు. చివరకు ఈ విషయంలో న్యాయస్థానం జోక్యం చేసుకున్నా పరిస్థితి మెరుగుపడడం లేదు. గుంపులు, గుంపులుగా ముక్కుపచ్చలారని చిన్నారులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో చనిపోయేవరకు వదిలిపెట్టడం లేదు. ఇటీవల హైదరాబాద్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న మూడేళ్ల బాలికను వీధికుక్కలు కర్కశంగా పొట్టన పెట్టుకున్నాయి. అంతకు ముందు బాగ్ అంబర్‌పేట్‌లో నాలుగేళ్ల బాలుడు ఈకుక్కలబారినపడి చనిపోయినతీరు అందరిని కలచివేసింది. 2022లో కుక్కలదాడుల్లో దాదాపు ఇరవైవేల మంది కిపైగా క్షతగాత్రులుకాగా, 2023లో ఇరవైఆరువేలకుపైగా పెరిగింది. ఈ యేడాది మరింత పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. జవహర్‌నగర్‌లో వీధికుక్కలు దాడి చేసి ఒక బాలుడిని చంపిన సంఘటనలో ముఖ్యమంత్రి కూడా తీవ్రంగా స్పందించారు. పునరావృతం కాకుండా చూడాలని ఆదేశాలిచ్చారు. ఇక అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. శ్రీకాకుళం జిల్లా జి.సింగడా మండలంలో మంచంపై నిద్రిస్తున్న ఒకటిన్నర సంవత్సరం పసిపాపను కుక్కలు గొంతుపట్టి ఈడ్చుకువెళ్లి హతమార్చాయి. చిత్తూరుజిల్లాలో ఒక పిచ్చికుక్క స్వైరవిహారం ధాటికి ఒకేరోజు నలభైమందికిపైగా గాయపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లో కుక్కల దాడులు పెరిగిపోతున్నాయనేందుకు అధికార రికార్డులే స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా కూడా నమోదవుతున్న కేసులను పరిశోధిస్తే ఆందోళనకరంగా ఉంది. 2022లో దాదాపు ఇరవైలక్షలకుపైగా కుక్కకాటు కేసులు నమోదు కాగా 2023నాటికి ఇరవైఏడు లక్షలకుపైగా కేసులు నమోదయ్యాయి. ఇక హైదరాబాద్‌లో ఈయేడాది మొదటి నాలుగునెలల్లోనే తొమ్మిదివేల మందికిపైగా కుక్కకాట్లకు గురయ్యారు. వీధికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ పిల్లలు, వృద్ధులపై దాడి చేసి కరవడం యేళ్లతరబడి జరుగుతున్నా నియంత్రణకు అవసరమైన సాధన సంపత్తి అన్నింటికంటే ముఖ్యంగా రేబిస్ నివారణకు మందుల విషయంలో పాలకులు శ్రద్ధ తీసుకోవడం లేదు. దేశంలో 2012నాటికి కోటి డెబ్బైలక్షలకు పైగా కుక్కలుండగా, 2019 నాటికి కోటియాభై మూడు లక్షలకు తగ్గిందని కేంద్రప్రభుత్వం ఇటీవల లోక్‌సభలోనే ప్రకటించింది. దేశవ్యాప్తంగా 2021లో పదిహేడు లక్షల మంది, 2022లో ఇరవై లక్షల మంది కుక్కకాటుకు గురయ్యారు. అంటే ప్రతిరోజూ సగటున ఐదువేల ఐదు వందల మంది శునకాల దాడుల్లో గాయపడుతున్నారు. ఘనవ్యర్థాలను సరైనరీతిలో నిర్ణీత ప్రదేశాల్లో పారవేయకపోవడం వల్ల, హోటళ్లు, మాంసం దుకాణాల్లో మిగిలిపోయిన మాంసాహారాన్ని ఎక్కడపడితే అక్కడ వేస్తుండడం వల్ల వీధికుక్కల సంతతి పెరగడానికి కారణమవుతుందని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇక కుక్కకాట్లకు గురైనవారికి రేబిస్ వ్యాధిసోకుతున్నది. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న రేబిస్ మరణాల్లో భారత్‌లోనే ముప్పైఆరు శాతంపైగా చోటు చేసుకుంటున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ మూడేళ్లక్రితమే ఆందోళన వ్యక్తంచేసింది. 99శాతం రేబిస్ వ్యాప్తికి కుక్కకాటేనని హెచ్చరించింది. రేబిస్ ప్రాణాంతకమే అయినా సరైన, సకాలంలో వైద్యం అందితే నివారించవచ్చునని వైద్యనిపుణులు అంగీకరిస్తున్నారు. వాస్తవంగా చూసినా 2030 నాటికి దేశంలో రేబిస్‌ను పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం జాతీయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నది. దీన్ని చేరుకోవడానికి వీధికుక్కల నియంత్రణ ఎంతో ముఖ్యం. ఇప్పటివరకు సిక్కిం, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ రేబిస్ కేసులు సమర్థవంతంగా అరికట్టాయి. గ్రామీణ ఆస్పత్రుల్లో యాంటిరేబిస్ టీకాలు లేకపోవడంతో చాలామంది నాటువైద్యాన్ని ఆశ్రయించి పసరు మందులతో చికిత్స చేయించుకొని ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. జనంపై పడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలను పట్టి దూరంగా వదిలివచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. గ్రామీణప్రాంతాల్లో అయితే అసలులేరనేచెప్పొచ్చు. టీకాల ధరల విషయంలో కూడా పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీల్లో కానీ, ఇటు పంచాయతీల్లో కానీ నిర్దిష్టమైన ప్రణాళికలు, కార్యక్రమాలు తీసుకోకపోవడంతో అంతకంతకు పెరిగిపోతున్నాయి. సీజన్ మారినప్పుడల్లా, కొత్తనీరు వచ్చినప్పుడువాటికి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. వీధికుక్కలకు వచ్చినజబ్బులకు చికిత్స చేసే విధానం కానీ, సిబ్బంది కానీ, ప్రక్రియ కానీ లేదనేచెప్పొచ్చు. తెలుగురాష్ట్రాల్లో అనేకమంది బాలలు, వృద్ధులు కుక్కల బారినపడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధతీసుకోవడంలేదనేవాదనకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరంఉంది. కుక్కకాటుకు గురైనవారికి తక్షణ వైద్య సహాయం అందించే ఏర్పాటుచేయాలి. నగరాల్లో, పట్టణాల్లోనేకాదు మండలకేంద్రాల్లోని ఆస్పత్రుల్లో రేబిస్ చికిత్సకు అవసరమైన మందులు అందు బాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యంచేసినా కుక్కకాట్లు, తద్వారా వచ్చే రేబిస్ వ్యాధి మరెందరినో కబళించక తప్పదు.

> అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.
>
> ఆడమ్ స్మిత్

> దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.
>
> అంబేద్కర్

## ప్రజావాక్కు



### పేదరికం నిరుద్యోగాలకు మూలకారణం

ఒక్క ఐడియా మీ జీవితాన్నే మార్చేస్తుంది అన్న యాడ్ లాగా నిరక్షరాస్యత నిర్మూలన అనేది ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఇది ఒక రాష్ట్రానికో, దేశానికో సంబంధించిన సమస్యకాదు. ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్న సమస్య. జనాభా తక్కువగా ఉన్న ఒకనాటి కాలంలో ప్రాథమిక విద్యవరకు చదువుకున్న వారికి కూడా జీతం తక్కువైనా వారిస్థాయికి తగ్గ ఉద్యోగం లభించేది. అక్షరం ముక్కరాని వాళ్లు కూడా ప్రశాంతంగా పల్లె ప్రాంతాల్లో ఏదో ఒకపనిచేసుకుంటూ బతికేవారు. మారిన కాలానికనుగుణంగా విద్యకు ఉన్న ప్రాధాన్యతను అందరూ గుర్తించారు. కానీ ఇప్పుడు విద్యారంగం పట్ల ప్రభుత్వాల చిన్నచూపుతో ప్రైవేట్ రంగం వేళ్లూనుకొనిపోయింది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### బదలీలతో సరిపెట్టవద్దు!

రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అనేక మంది అధికారులు, ఉద్యోగులు విధినిర్వహణలో వ్యవహరించడం, అక్రమాలకు పాల్పడిన విషయాలు పత్రికల్లో అన్ని ఆధారాలతో వస్తున్నాయి. మీడియాలో, సోషల్ మీడియాలో వస్తున్న ఒత్తిడితో పాలకులు అటువంటివారిని బదలీలతో సరిపెట్టడం చూస్తున్నాం. బదలీ అయితే సదరు ఉద్యోగికి వచ్చిన నష్టం ఏమీ లేదు. అక్కడ కూడా తన అక్రమాలను అదే విధంగా కొనసాగిస్తాడు. ఇక బాధితులకు స్వాంతన ఎక్కడ? కావున ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి కఠిన శిక్షలు విధించాలి. అప్పుడే ఇలాంటి తప్పులకు అడ్డుకట్ట పడుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### విగ్రహాలపై అగ్రహాలు

గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో రెండు విగ్రహాలకై రెండు పార్టీల నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అన్నట్టుగానే తెలంగాణఅసెంబ్లీలో ఆవిష్కరించారు. అలాగే తెలంగాణా తల్లి విగ్రహాన్ని కూడా లోపల పెడతామని తెలిపారు. అయినా కూడా బారసా శాంతించడం లేదు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కచ్చితంగా అసెంబ్లీ గేటు వద్ద ఉండాలని పట్టుబడుతున్నారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### కేజ్రీవాల్ ఎత్తుగడ

ఆప్ అధినేత కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి, సహచర మంత్రి ఆతిశిని ఆపీఠంపై తాత్కాలికంగా కూర్చోబెట్టడం ఉన్నంతలోతెలివైన ఎత్తుగడ. సుప్రీంకోర్టు బెయిల్‌పై బయటకువచ్చారు. కేసు నమోదు అయినప్పుడు కానీ, జైలులో ఉన్నప్పుడు కానీ ముఖ్యమంత్రి పీఠం వదులుకొని, ప్రజాభిమానం పొందేవరకు ఇటు చూడనని అనలేదు. ఎందుకంటే ముఖ్యమంత్రిగా కొనసాగినా సుప్రీం ఆదేశాలు ఆయన అధికారాలకు కత్తెరవేసింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లరాదని, ఫైళ్లుకదపరాదని సవాలక్ష ఆంక్షలు. ఒకవైపు లెఫ్టినెంట్ గవర్నర్, రెండో వైపు ఆంక్షల పరిధుల్లో ఆయన చేయగలిగేది తక్కువ. పోనీ అసెంబ్లీ రద్దుచేసి ఎన్నికలకు వెళ్దామంటే అది ఆయనచేతుల్లో లేదు. రద్దుమాత్రం చేయగలడుకానీ ఎన్నికలకుఅనుకున్న టైమ్‌లో వెళ్లగలగడం లెఫ్టినెంట్ గవర్నర్ ఇష్టం మీద ఉంటుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రైవేటీకరణ దిశగా భారత్ రైల్వేలు

భారతదేశంలో కరోనా వైరస్‌వ్యాప్తి నుండి కేంద్రప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే సామాన్యుడికి దూరమవుతూ వస్తోంది. ఓ పథకం ప్రకారం రైల్వేను ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో సామాన్య ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. జనరల్ బోగీల్లో సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లోఊపిరాడక చిన్నారుల ప్రాణాలుపోయిన సందర్భాలున్నాయి. అదే సమయంలో దూర ప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్ క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. ఇప్పటికే దశలవారీగా రాయితీలను ఎత్తివేసిన కేంద్రప్రభుత్వం రైల్వేలను పూర్తిస్థాయిలో ప్రైవేట్ సంస్థల చేతుల్లో పెట్టినా ఆశ్చర్యపోనవసరం లేదు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### రూపురేఖల మార్పు గొప్ప సంస్కరణ

ఎపిలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రాచరికపు పోకడల రద్దుకు ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. ప్రజలకు చేరువగాపరిపాలన ఉండాలన్న సిఎం ఆకాంక్ష మేరకు ప్రభుత్వానికి ఆదాయ వన రుగా ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రార్, సబ్‌రిజిస్ట్రార్‌లకు ప్రత్యేకంగాఉండే ఎత్తైనపోడియం, బల్లచుట్టూ ఉండే వస్త్రం తొలగిస్తున్నారు. వారి కుర్చీసాధారణ అధికారి తరహాలోనే ఉంటుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కమలాహారిస్ 'లేడీ ప్రెసిడెంట్' కాగలరా?

**ఇంతవరకూ డెమ్రాకటిక్ కాండిడేట్‌గా హారిస్ అలాంటివి కూడా తట్టుకొని ముందుకు చొచ్చుకొని వెళ్తుండటం నిజంగా హర్షించదగ్గ విషయం. డెమాక్రట్ పార్టీ నుంచి ఎన్నికయి బతికి ఉన్న ప్రెసిడెంట్లు కూడా వారి సపోర్టును కమలాహారిస్‌కే హృదయ పూర్వకంగా ఇవ్వడం వల్ల అమెరికన్లు ఆమెవైపే మొగ్గు చూపుతున్నట్లుగా కనపడుతున్నది. సమదృష్టితో ఇతర దృక్పథాలకు తావివ్వకుండా అమెరికన్లు ఈ ఎన్నికలలోపాల్గొంటే డెమాక్రటిక్ పార్టీ కాండిడేట్ అయిన వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ ఎన్నికలలో గెలిచే అవకాశాలు ఎక్కువగానేఉన్నాయి. ఆమె గెలుస్తే అమెరికా దేశానికి మొదటి లేడీ ప్రెసిడెంట్‌గా ఆమెచరిత్రలో నిలిచిపోతారు. హిల్లరీ క్లింటన్‌కు దక్కని ఖ్యాతి ఆమెకు దక్కాలని మనం ఆశించటంలో తప్పులేదు.**



రావులపాటి సీతారాం రావు

కొన్ని రోజుల్లో అమెరికన్ ప్రెసిడెంట్‌ను ఎన్నుకోవటానికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల ప్రచారాలు కూడా ఊపందుకున్న సమయంలో మరోసారి ట్రంప్-పూర్వ ప్రెసిడెంట్ రిపబ్లికన్ పార్టీ కాండిడేట్ మీద హత్యాప్రయత్నం జరగడంతో ఎన్నికలు సెన్సేషనల్‌గా మారాయి. మొదటి హత్యాప్రయత్నం పెన్‌సెల్వేనియాలో జరిగింది. ఈసారి గోల్ఫ్‌క్లబ్‌లో జరిగింది. హత్యకు తలపెట్టిన వాడిని సీక్రెట్ సర్వీస్ పోలీసులు పట్టుకున్నారు. ఆ విషయం అటుంచుతే, నవంబర్ 5 నాడు జరగబోయే ఎన్నికలలో ఈ రెండు హత్యాప్రయత్నాల వల్ల ట్రంప్ కొన్ని సానుభూతి ఓట్లు గెల్చుకొనే అవకాశం ఉంది. అంతమాత్రాన ఆ ఎన్నికలలో ట్రంప్ విజయం సాధించగలరని కచ్చితంగా చెప్పలేం! అమెరికాలో ఎన్నికలూ ప్రచారాలూ మొదటి నుంచీ అనేక మలుపులతో కూడుకున్న సంఘటనలతో జరుగుతున్నా ఫలితాలు కొన్నిసార్లు అంచనాలకు అందకుండానే ఉండటం ఆసక్తిపరులు చూస్తూనే ఉన్నారు. ఇమిగ్రేషన్ సమస్య ఒక్కొక్కప్పుడు ఎన్నికల ఫలితాలను తలకిందులు చేసే విధంగా అమెరికన్ ఎన్నికలలో ఎన్నోసార్లు మారింది. ఈసారి రిపబ్లికన్స్ ఎన్నో ఆశలతో ఉన్నా వారివి ఇమిగ్రేషన్ పాలసీ దెబ్బతీసే అవకాశం ఉంది. పూర్వ ఫలితాలను బేరీజు వేసినప్పుడు ఎన్నికలలో ఎక్కువ మంది ఓటర్లు పాల్గొంటే అంటే ఓటర్ల శాతం ఎక్కువ నమోదు అయితే డెమాక్రట్లనే విజయం వరించేది. ఇప్పుడు ఈ చారిత్రాత్మక యు.ఎస్ ఎన్నికలలో భారతదేశానికి ఎక్కువ ఆసక్తి. మన సంతతికి సంబంధించిన కమలాహారిస్, డెమాక్రటిక్ కాండిడేట్‌గా పోటీచేస్తూ ఉండటం వల్లనే అని చెప్పక తప్పదు. కమలా హారిస్ మూడుశాతం పాయింట్లు ఎక్కువతో ఉందని ఎన్నికల అంచనాలు సాగుతుంటే ఆ మాత్రం తేడాను తేలిగ్గా అధిగమించవచ్చని ట్రంప్ మద్దతుదారులు నమ్ముతున్నారు. విశ్లేషకులు ఇది పెద్ద తేడా కాదని, దీన్ని ఆధారం చేసుకొని కమలాహారిసే గెలుస్తుందని అనుకోవటం అత్యాశే అని చాలా మంది రిపబ్లికన్లు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో పోటీదారులు కత్తిమీద సాము చేస్తున్నట్లుగానే భావించక తప్పదు! జోబైడెన్ రేటింగ్ చాలా తక్కువ స్థాయికి 2022లో దిగజారినప్పుడు, రిపబ్లికన్లదే రాజ్యమని విశ్లేషకులు అనుకున్నప్పుడు డెమాక్రటిక్ పార్టీ సానుభూతిపరులు ఎక్కువ స్థాయిలో పాల్గొని ఫెడరల్ హక్కును ఎబార్షన్ విషయంలో తలకిందులు చేసి అంచనాలను తారుమారు చేశారు. డిబేట్లతో ట్రంప్ మీద కమలా హారిస్ ఇప్పటివరకు పైచేయి సాధిస్తూనే ఉంది. ట్రంప్ అందరూ భావించినట్లుగానే చిల్లర మల్లర మాటలు మాట్లాడుతూ ముఖ్యంగా ఇమిగ్రెంట్స్‌ను నొప్పించే విధంగా డిబేట్లలో కామెంట్స్ చేస్తూ చాలావరకు ఆ సెక్షన్లను దూరం చేసుకోవడం అందరూ చూస్తూనే ఉన్నారు. దేశాభిమానం,




రొస్‌పరంగా ప్రీతి ఎంతవున్నా అమెరికన్లు కొన్ని కొన్ని విషయాల్లో నిజాయితీగా ధర్మబద్ధంగా ఆలోచిస్తారు. అందుకనే డెమాక్రటిక్ పార్టీ, వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న కమలా హారిస్‌ను అభిమానించి ట్రంప్ మీద ఈ ఎన్నికల పోటీలో నిలబెట్టింది. ట్రంప్ మొదటి టర్మ్‌లోనే 'ముస్లిమ్ బాన్ ట్రావెల్'ను ప్రోత్సహించి చాలా మంది ఓటర్లను దూరం చేసుకున్నారు. అదే విధంగా మెక్సికో, లాటిన్ అమెరికన్ ఇమిగ్రెంట్‌ను తక్కువ చేసి ట్రంప్ మాట్లాడటం వల్ల వారు కూడా ట్రంప్ పట్ల ఆసక్తిని ప్రదర్శించడం లేదు. 'రేసిస్ట్ నేటివిజం'ను ట్రంప్ ఇంకా 'ట్రంప్ కార్డు' అనుకొని వాడుతూనే ఉన్నారు. దానివల్ల అతను కోల్పోతున్న ఓటింగ్ పర్సంటేజిని లెక్కలోకి తీసుకుంటున్న దాఖలాలు లేవు. అయితే ఈ విధమైన ట్రంప్ ధోరణి, కమలాహారిస్‌కు ఎంత వరకు ఎన్నికలలో ఉపయుక్తంగా మారుతుందో ఫలితాలు నిర్ణయిస్తాయి. మానవీయత ప్రతిబింబించే ధోరణి ముఖ్యంగా అన్‌డాక్యుమెంటెడ్ వర్కర్స్‌ను దృష్టిలోపెట్టుకొని, అమెరికన్ సొసైటీకి సహకరించే ప్రొడక్టివ్ మెంబర్స్ అందరూ అమెరికన్ సిటిజెన్స్, వారిని దగ్గరకు తీయాల్సిన బాధ్యత అమెరికన్లకు ఉందని ప్రచారంలో ఆమె హైలైట్ చేయగలిగితే ఇప్పుడున్న రెండు శాతం మార్జిన్‌ను పెంచుకొని విజయాన్ని సాధించడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా దేశంలో ట్రంప్‌లాంటి రాజకీయ నాయకుల వల్ల రేసిస్టత్వం పెరుగుతున్నట్లు అక్కడి పరిస్థితుల ను బట్టి అర్థం అవుతున్నది. ఇతర దేశాల మాదిరే వారిలో కూడా దేశాభిమానం పెరగడమేకాకుండా, ఇతర దేశాల నుంచి వచ్చిన వారు ముఖ్యంగా భారతీయులు ఐటి లాంటి వాటిల్లో గణనీయంగా అభివృద్ధి సాధిస్తూ, వారిని వెనక్కు నెట్టివేస్తున్నారనే అభిప్రాయం దురదృష్టవశాత్తు బలపడుతున్నది. మన వారు కూడా వారి 'ఫీలింగ్స్' గమనించకుండా డామినేట్ చేయడానికి (అందరూ కాదు కొందరు) ప్రయత్నిస్తుంటారని మన దేశస్థులే చెప్తుంటారు. అయితే అమెరికన్లు సహజంగా 'ఫెయిర్ ప్లే'కు అలవాటుపడినవారు. కచ్చితత్వం లాంటి ధోరణులకు దూరంగా ఉంటారు. ముఖ్యంగా ఎన్నికలలో పార్టీపరంగా ఓటు వేసే సాంప్రదాయాన్ని పాటించడానికి అలవాటు పడినవారు కాబట్టి ఇలాంటి పోకడలు కమలాహారిస్ ఎన్నిక కావడానికి అడ్డుపడకపోవచ్చని భావించవచ్చు. వైస్ ప్రెసిడెంట్‌గా కమలాహారిస్ మంచి పేరు సంపాదించుకోవటమే కాకుండా దేశ ప్రజల మన్ననలుకూడా పొందారు. అందువల్లే పోల్‌స్టర్స్ ఆమెదే పైచేయి అని ఈ రోజు వరకూ భావిస్తున్నారు. అమెరికాలో ఎన్నికలప్పుడు చిన్న చిన్న లోపాలను కూడా పెద్దవిగా చేసి విపరీతార్థాలు తీసే అలవాటు ఉంది. ముఖ్యంగా మీడియా అన్ని విషయాలలోనూ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ, ఛానెళ్ల రేటింగ్‌ల కోసం, పేపర్ల సర్క్యులేషన్ల కోసం చిలవలు పలవలుగా చిన్న వాటిని కూడా పెద్దవిగా చిత్రీకరిస్తుంటాయి. ఇంతవరకూ డెమాక్రటిక్ కాండిడేట్‌గా హారిస్ అలాంటివి కూడా తట్టుకొని ముందుకు చొచ్చుకొని వెళ్తుండటం నిజంగా హర్షించదగ్గ విషయం. డెమాక్రట్ పార్టీ నుంచి ఎన్నికయి బతికి ఉన్న ప్రెసిడెంట్లు కూడావారి సపోర్టును కమలాహారిస్‌కే హృదయ పూర్వకంగా ఇవ్వడం వల్ల అమెరికన్లు ఆమెవైపే మొగ్గు చూపుతున్నట్లుగా కనపడుతున్నది. సమదృష్టితో ఇతర దృక్పథాలకు తావివ్వకుండా అమెరికన్లు ఈ ఎన్నికలలోపాల్గొంటే డెమాక్రటిక్ పార్టీ కాండిడేట్ అయిన వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ ఎన్నికలలో గెలిచే అవకాశాలు ఎక్కువగానేఉన్నాయి. ఆమె గెలుస్తే అమెరికా దేశానికి మొదటి లేడీ ప్రెసిడెంట్‌గా ఆమెచరిత్రలో నిలిచిపోతారు. హిల్లరీ క్లింటన్‌కు దక్కని ఖ్యాతి ఆమెకు దక్కాలని మనం ఆశించటంలో తప్పులేదు. ●

# శాంతి విరబూయాలంటే చర్చలే ప్రధానం!

**కనుమ ఎల్లారెడ్డి**

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ఇప్పట్లో ముగిసేటట్లుగా లేదు. ఒక దశలో శాంతి చర్చలు త్వరలో ఫలిస్తాయి అనుకుంటున్న తరుణంలో 'నాటో' సైనిక కమిటీ ఛైర్ అడ్మిరల్ రాబ్‌బవెర్ ఒక తీవ్రమైన ప్రకటన చేశారు. అదేమిటంటే ఉక్రెయిన్‌ను అస్థిర పరచాలని రష్యా గనుక పూనుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, తద్వారా పశ్చిమ దేశాలు పంపిణీ చేసే క్షిపణులను రష్యాపైకి ప్రయోగిస్తామని, అందుకు ఉక్రెయిన్‌కు అనుమతి ఇస్తామని'నాటో' ప్రకటించింది. ఈ ప్రకటనకు స్పందించి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌ను గట్టిగా హెచ్చరించాడు. పశ్చిమ దేశాలకు, నాటోకు రష్యా హెచ్చరిక యుద్ధం తీవ్రస్థాయిలో జరిగే సంఘటనలు కనపడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే యుద్ధం పరిసమాప్తి అయ్యేలా కనిపించడం లేదు. రష్యా దాడి చేస్తే ఇక చూస్తూ ఊరుకునేది లేదని 'కీవ్'కు రక్షించుకునే అధికారం ఉంటుందని, ఇది యుద్ధంలో ఓ భాగమని తేల్చి చెప్పారు. దీనితో యుద్ధం ఉధృతమయ్యే విధంగా ఉంది. అటు పుతిన్ కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కితో భారత ప్రధాని మోడీ సమావేశం కావడం మాస్కోకు అసంతృప్తిని కలిగించిందని, అందు నిమిత్తం పుతిన్ భారత్‌పై కినుకవహించరాదని తెలుస్తోంది. భారత్, రష్యా మధ్య సంబంధాలు ఈనాటివి కావు. ఎప్పుడూ బలంగానే ఉంటాయి. పుతిన్, భారత్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడం వెనుక ఏ కారణాలు ఉన్నాయో. భారత్ ఎప్పుడూ శాంతి పక్షమని మోడీ పదేపదే పునరుద్ఘటించారు. పుతిన్ వైఖరి తేటతెల్లం అవడంతో, పుతిన్‌కు అన్నీ విడమరచి చెప్పేందుకు భారత్ నుంచి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దొభాల్‌ను రష్యాకు పంపినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈనెలలో రష్యాలోని కజన్‌లో బ్రిక్స్ దేశాల సదస్సు జరిగే నేపథ్యంలో




ప్రధాని మోడీ, పుతిన్ మధ్యచర్చలు జరుగుతాయని పుతిన్‌కు దోభాల్ ప్రతిపాదించినట్లు భోగట్టా. యుద్ధం విరమణ జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్‌గా ఉంది. ఇందునిమిత్తం ఐరోపా, అమెరికా దేశాలు పుతిన్‌పై ఒత్తిడి తేవాలని బహిరంగంగా కోరుతున్నాయి. మాకు రష్యా, ఉక్రెయిన్ రెండూ సమానమేనని ఎవరికీ మద్దతు పలకమని, శాంతివైపు భారత్ ఉంటుందని ప్రధాని చెప్పడంగమనార్హం. శాంతిని కాంక్షించే గత జులైలో రష్యాను సందర్శించినమోడీ పుతిన్‌తో యుద్ధ విరమణకు చర్చలుజరిపారు. మోడీ, పుతిన్‌తో సమావేశం కావడం అమెరికా, ఐరోపా దేశాలకు నచ్చలేదు. ఆ దేశాలు మోడీని విమర్శిస్తుంటే మోడీ మనసు కలక్కుమంది. అందుకే తర్వాత దాదాపు నలభై రోజులకు మోడీ ఉక్రెయిన్ రాజధాని 'కీవ్' వెళ్లి జెలెన్స్కితో ప్రత్యేకంగా శాంతిచర్చలు జరిపారు. ప్రస్తుతం రెండు దేశాలు పట్టు విడుపులు మాని, పరస్పర సహకారంతో, ముందుకు వెళ్లాలని, యుద్ధం ఆపి పౌరులభద్రత, సంక్షేమం వైపు, ప్రగతి వైపు ఇరుదేశాలు పయనించాలని సమస్యను ఇరు దేశాధినేతలు శాంతి వాతావరణంలో కూర్చొని పరిష్కరించుకోవాలని భారత్ ఆకాంక్ష. ఇద్దరి మధ్య నేను (మోడీ) ఉంటాను అని భారత్ చెప్పడం కూడా సముచితమే. భారత్ శాంతి పక్షంకు పుతిన్ అంగీకారం తెలపడంతో రష్యా, ఉక్రెయిన్ సంబంధాలు ఒక కొలిక్కి వస్తాయని అందరూ ఆకాంక్షించారు. అయితే 'నాటో' ప్రకటన ఇందుకు విరుద్ధంగా ఉంది. ఉక్రెయిన్‌కు అమెరికా, ఐరోపా దేశాలు బలమైన క్షిపణులు పంపడం మానుకోవాలని, ఒకవేళ వాటిని ఉపయోగించి రష్యాపైకి వదిలితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయనిరష్యా, ఉక్రెయిన్ మందలించింది. అయితే ఆ క్షిపణులను రష్యాపైకి నిరభ్యంతరంగా వాడవచ్చని నాటో చెప్పడం చూస్తేయుద్ధం ఆగేటట్లు కనిపించడం లేదు. నాటో ప్రకటన యుద్ధాన్ని ఉధృతం చేసే విధంగా అగ్నికి ఆజ్యం పోసేవిధంగా ఉంది. శాంతి విరబూయాలంటే చర్చలే ప్రధానం. ●

# భూముల నిస్సారం, పోషకాలు తగ్గుముఖం




మేకిరి దామోదర్

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హరిత విప్లవం మూలంగా ఏడున్నర దశాబ్దాల కాలంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. వివిధ పంటల్లో నూతనవంగడాల రాకతో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. ఆకలి మంటల్లో అలమటించిన భారతావని తలరాతను మార్చేసింది. 1961లో, దేశంలో 72.3 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, 2022-23 వచ్చేసరికి అది 329.69 మిలియన్ టన్నులకు ఎగబాకింది. అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలు రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగంతో ఆహార ఉత్పత్తుల దిగుబడులు పెరగసాగాయి. అధిక దిగుబడి సాధించడానికి నేల ఆరోగ్యం అత్యంత కీలకం. కానీ అదే సమయంలో రసాయన ఎరువులను మోతాదుకుమించి వాడడం కారణంగా భూసారం నాశనమవుతుంది. వ్యవసాయ భూముల్లో సేంద్రీయ కర్బనం కనీసం 2.5శాతం మేరకు ఉండాలి. కానీ దేశంలో అది 0.5 శాతం కన్నా తక్కువకే పరిమితమైనట్లు అంచనా. దీంతో పంటల్లో పోషకాల శాతం క్షీణించిపోతుంది. ఆహార పదార్థాల్లో రసాయన అవశేషాలు అధికమవుతున్నాయి. పంటల దిగుబడులువృద్ధి కోసం విచ్చలవిడిగా వాడుతున్న పురుగుమందుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా యేడాదికి రెండు లక్షల మంది మరణిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి గతంలో హెచ్చరించింది. క్యాన్సర్లు, ఆల్జీమర్స్, పార్కిన్ సన్స్ వంటి వ్యాధుల వ్యాప్తికి రసాయన క్రిమిసంహారకాలు కారణం అవుతున్నాయి. కేంద్ర లెక్కల ప్రకారం 2021-23లో దేశంలో 1.27 లక్షలమెట్రిక్ టన్నుల ఎరువులను పొలాల్లో చల్లారు. 2021-24 మధ్య 1.68 లక్షల మెట్రిక్ టన్నుల రసాయన పురుగు మందులను పంటలపై పిచికారీ చేశారు. నేల సత్తువను, జన ఆరోగ్యాన్ని హరిస్తున్న వీటి వినియోగాన్ని కట్టడి చేయకపోతే భవిష్యత్తు సమాజం ప్రమాదంలో పడుతుంది. కాబట్టి కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది. పర్యావరణానికి హానిచేస్తున్న రసాయన ఎరువులు, కలుపు మందులను విపరీతంగా వినియోగిస్తున్నారు. ఫలితంగా పొలాలు కాలుష్యానికి గురై ఉప్పు, చౌడు వంటి సమస్యాత్మక భూములుగా మారుతున్నాయి. సాధారణంగా అవసరానికి మించిన యూరియా, కాంప్లెక్స్ వాడటం వల్ల భూముల్లో భాస్వరం నిల్వలు అధికమవుతున్నాయి. భూగర్భజలాలు సైతం కలుషితమవుతున్నాయి. దీంతో సూక్ష్మ పోషకమైన జింకు అందుబాటు తగ్గిపోతుంది. ఇలా అధిక దిగుబడుల కోసం చాలా మంది రైతులు ఇబ్బడిముబ్బడిగా రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో పొలాలు అంతకంతకు నిస్సారమైపోతున్నాయి. ఇలా వ్యవసాయ సేద్యంలో వచ్చిన విపత్కర పరిణామాలను అధిగమించడానికి దేశవ్యాప్తంగా భూసార పరీక్షలను విరివిగా చేపట్టి పంటభూములు సంరక్షించుకోవడం ప్రస్తుత తక్షణ అవసరం. అదే వేళ ప్రధానఆహార ధాన్యాల్లో పోషక విలువలు పడిపోతున్నాయి. ముఖ్యంగా వరి, గోధుమ పంటల్లో జింక్, ఐరన్ వంటి పోషకాలు తగ్గిపోయినాయి. అదే సమయంలో వరిలో ప్రమాదకరమైన ఆర్సెనిక్ పరిమాణాలు అధికమైనట్లు భారతీయ వ్యవసాయ



పరిశోధనామండలి శాస్త్రవేత్తలు ఇటీవల గుర్తించారు. కూరగాయలు, పండ్లలోను ప్రాణాంతక పురుగుమందుల అవశేషాలు తరచూ బయటపడుతున్నాయి. సాగులో రసాయనాల వాడకంతో ప్రజారోగ్యం దెబ్బతినడంతోపాటు, నేలచౌడు బారిపోతుంది. దిద్దుబాటులో భాగంగా సేంద్రియ వ్యవసాయాన్ని విరివిగా ప్రోత్సహించాలి. తెలంగాణ రాష్ట్రంలో రసాయన ఎరువుల వినియోగం యేడాదికి యేడాది భారీగా పెరుగుతుంది. నిరుడు 44 లక్షల టన్నులు. ఈ యేడాది 47 లక్షల టన్నులు రాష్ట్రంలో పంటలకు రసాయన ఎరువులు, పురుగు మందుల విరివిగా వినియోగిస్తున్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నా రైతులు మాత్రం వాటికి మొగ్గుచూపడం లేదు. అన్నదాతలను అవగాహన పరచాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ ప్రభుత్వంపైనే ఉంది. అంతేకాదు జాతీయ సగటు కంటే ఎక్కువ ఇక్కడి రాష్ట్రంలోనే వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎకరా పంటకు సగటున 78.4 కిలోల ఎరువులు వినియోగిస్తుండగా, దేశంలో 51.2 కిలోలుగా ఉంది. తెలంగాణలో మాత్రం దాదాపు 130 కిలోల వాడుతున్నారు. రాష్ట్రంలో 2014-15లో 15.12 లక్షల టన్నులుగా ఉన్న సరఫరా 2024-25 నాటికి 47.18లక్షల టన్నులకు పెరిగింది. వరికి ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పోటాషియం ఎరువులను 4:2:1 నిష్పత్తిలో వాడాల్సి ఉండగా 9:5:27:1 నిష్పత్తిలో వాడుతున్నారని తెలుస్తుంది. రైతులు ప్రతి వ్యవసాయ సీజన్లో విత్తనాల కంటే ముందు ఎరువులను కొనుగోలు చేసి నిలువ చేస్తున్నారు. ఏపుగా పెరగాలని ఆశతో రసాయనాలను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ అధ్యయనంలో తేలింది. యూరియా వేస్తే వరి ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందనే అపోహ రైతుల్లో బాగా ఉంది. అందుకని వినియోగం చాలాపెరిగిపోతుంది. యూరియా 2015-16లో 12.53 లక్షల టన్నుల యూరియా వినియోగమవ్వగా ఈ యేడాది 21 లక్షల టన్నులు ఉంటుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో ఎరువుల వినియోగం పెరుగుదల ఇలా (లక్షల టన్నుల్లో) 2014-15లో 15.12 లక్షల టన్నులు, 2015-16లో 20.30, 2016-17లో 24.90, 17-18లో 26.82, 18-19లో28.96, 19-20 35.54, 20-21లో 36.87, 21-22లో 41.22, 23-24లో 45.39, 24-25లో 47.18 లక్షల టన్నుల్లో. ఇలా పంటలన్నీ రసాయన ఎరువులమయమై అటు భూసారాన్ని, ఇటు మానవ ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని హాని చేస్తున్న వేళ ప్రభుత్వాలు స్పందించి దేశంలో, రాష్ట్రాలలో రసాయన ఎరువుల సగటు వాడకాన్ని నియంత్రిస్తూ, రసాయన ఎరువులకు బదులుతొలకరివానలు కురవగానే పొలంలో పిల్లిపెసర, జీలుగు, జనుము లాంటివి పెంచి దున్నితే భూమికి అవసరమైన నత్రజని అందుతుంది. యూరియా వాడకాన్ని తగ్గించవచ్చు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ భూసార పరీక్షా కేంద్రాలను విరివిగా ఏర్పరిచి రైతు కమతాలను భూసార పరీక్షలునిర్వహించాలి. భూమిలో ఉన్న పోషక లోపాలకు అనుగుణంగా శాస్త్రవేత్తల సూచనల మేరకు రసాయన, సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలను పండించేలా రైతులను చైతన్యపరచాలి. వ్యవసాయ సేద్యంలో ఆధునిక శాస్త్ర సాంకేతికతను శాస్త్రవేత్తల సూచన మేరకు ఉపయోగిస్తూ భూసారాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలి. పోషక విలువలు సమపాళ్లలో ఉన్న ఆహారత్పత్తులను పండించాలి లేదంటే తను 'కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్నట్లు' అవుతుంది. ఇది రాత్రికిరాత్రే వచ్చిన ప్రమాదం కాదు. అట్లని రాత్రికిరాత్రే పరిష్కారం కాదు. ప్రభుత్వాలు, రైతులు, సమాజం నిర్లక్ష్యం వీడి తగు జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పొంచి ఉన్న ప్రాణాంతక ప్రమాదంలోంచి భావితరం బయటపడుతుందని గమనించండి. ●

# మళ్లీ చంద్రుని పైకి వెళుతున్నాం



## ఈ సారి తిరిగి భూమికి వస్తాం

### చంద్రయాన్-4 ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

### మొత్తం నాలుగు ఇస్రో ప్రాజెక్టులు సిద్ధం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 18 ప్రభాతవార్తం:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టనుంది. బుధవారం కేంద్ర కేబినెట్ ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఇప్పటి దాకా శ్రీహరికోటనుంచి మూడుసార్లు చంద్రయాన్‌లను ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు నాలుగవ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించింది. శాస్త్రవేత్తలు సైతం ఇప్పటికే ఈ దిశలో అడుగులు వేస్తున్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మేరకు చంద్రయాన్-4 చంద్రునిపై వెళ్లడమే కాకుండా భూమికి తిరిగి రావడానికి, అక్కడి నమూనాలను తీసుకురావడానికి తద్వారా తన సాంకేతికతను ప్రపంచానికి ప్రదర్శించడానికి ఈ ప్రయోగం విజయవంతం కావాల్సి ఉంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో 2040 నాటికి చంద్రునిపై చంద్రయాన్-4 దిగనుంది. అక్కడ నుంచి సాంకేతిక సామర్థ్యాలను సాధించి సురక్షితంగా తిరిగి భూమికి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. డాకింగ్/అన్‌డాకింగ్, ల్యాండింగ్, భూమికి సురక్షితంగా తిరిగి రావడానికి చంద్ర నమూనా సేకరణ కోసం శాస్త్రవేత్తలు విశ్లేషించేందుకు కూడా ఈ సాంకేతిక వ్యవస్థ ఉపయోగపడుతుంది. 2035 నాటికి అంతరిక్షంలో భారతీయ అంతరిక్ష్ స్టేషన్, చంద్రునిపై 2040 నాటికి భారత ల్యాండింగ్‌ను ఊహించి అమృత్‌కాల్ సమయంలో భారత అంతరిక్ష కార్యక్రమం కోసం ప్రభుత్వం విస్తృత దృష్టిని ఈ సమావేశంలో వివరించింది. సంబంధిత అంతరిక్ష రవాణా మరియు మౌలిక సదుపాయాల సామర్థ్యాల అభివృద్ధితో సహా చంద్రయాన్ ఫాలో ఆన్ మిషన్లు ఊహించబడ్డాయి. చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్-3లోని ల్యాండర్ సురక్షితమైన మరియు మృదువైన ల్యాండింగ్ విజయవంతంగా ప్రదర్శన వల్ల ఇప్పటికే కీలకమైన సాంకేతికతలను నిరూపించుకోగలిగిన మన దేశం కొన్ని ఇతర దేశాలు మాత్రమే కలిగి ఉన్న సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఈ చంద్రయాన్-4ను ఉపయోగించుకోనుంది. సాంకేతిక ప్రదర్శన కోసం చేపడుతున్న చంద్రయాన్-4 ప్రాజెక్టుకు 2104.06 కోట్లు అవసరమవుతాయని కేబినెట్ పేర్కొంది. వ్యోమనౌక అభివృద్ధి, ఎల్‌విఎం-3 లోని రెండు ప్రయోగ వాహనాల మిషన్లు, బాహ్య డీప్ స్పేస్ నెట్‌వర్క్ మద్దతు మరియు డిజైన్ ధ్రువీకరణకోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించడంకూడా ఈ ప్రయోగ ఏర్పాట్లలో ముఖ్యమైనవి. ఇందుకోసం భారతీయపరిశ్రమల యొక్క గణనీయమైన సేవలు అందుకునే అవకాశాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. ఈ ప్రధాన ప్రాజెక్టులు నిర్ధారణ కాగానే అటు ఇస్రో శాస్త్రవేత్తలు, ఇటు షార్ శాస్త్రవేత్తలు, అధికారుల్లో కూడా మరోసారి తమ సత్తా చాటుకునే అవకాశం దొరికిందని పలువురు అంటున్నారు.



## ఇజ్రాయెల్, గాజా యుద్ధానికి ముగింపు పలకాలి

### -కమలా హారిస్

**వాషింగ్టన్, సెప్టెంబరు 18:** గతేడాది మొదలైన ఇజ్రాయెల్, గాజా యుద్ధంలో వేల మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా ఉపాధ్యక్షురాలు పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్, పాలస్తీనా ఎన్‌క్లేవ్‌ను తిరిగి ఆక్రమించవద్దని సూచించారు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడుల నేపథ్యంలో అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 41,252 మందికిపైగా మృతి చెందగా 95,497 మందికిపైగా గాయపడినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఫిలడెల్ఫియాలో జరిగిన విలేకరుల సమావేశంలో హారిస్ మాట్లాడారు. ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మిలిటెంట్ల మధ్య కాల్పుల విరమణ జరగాలి. ఇరాన్ శక్తిమంతం కాకుండా పశ్చిమాసియా స్థిరత్వాన్ని సాధించాలి. ఇది ఆ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికి ఎంతో మేలు చేస్తుంది అని కమల అన్నారు. వలసదారులపై రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. ఇది ద్వేషపూరితమైనదిగా అభివర్ణించారు. అమెరికాలో ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక శ్రేయస్సు వంటివి ప్రస్తుతం ప్రజలను ప్రభావితం చేసే పెద్ద సమస్యలలో ఒకటిగా హారిస్ వ్యాఖ్యానించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు కమలాహారిస్ ఫోన్‌చేసి పరామర్శించినట్లు వైట్‌హౌస్ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రమాదం నుంచి ట్రంప్ క్షేమంగా బయటపడినట్లు తెలుసుకుని హారిస్ సంతోషం వ్యక్తం చేశారని వెల్లడించింది.

## రాహుల్ గాంధీ హత్యకు కుట్ర

### - అజయ్ మాకెన్ ఆరోపణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హత్యకు కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ మేరకు పలువురు బిజెపి నేతలపై బుధవారం ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజయ్ మాకెన్ ఫిర్యాదు ప్రతిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. రాహుల్‌గాంధీని ఉగ్రవాదిఅని సంభోధిస్తూ పలువురు ఎన్డీఏ నేతలు వారి మిత్ర పక్షాలు ఆయనపై దాడి చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. రాహుల్ పేదలు, దళితులు, మహిళలు, విద్యార్థుల సమస్యలపై కేంద్రాన్ని నిరంతరం ప్రశ్నిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో అశాంతి నెలకొనేలా చేయడానికి కుట్రలు పన్నుతున్నారు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెప్టెంబరు 11న రాహుల్‌పై బహిరంగ బెదిరింపులకు పాల్పడిన బిజెపినేత తర్విందర్ సింగ్ మార్వా, రైల్వేశాఖ సహాయ మంత్రి రవనీత్ బిట్టు, శివసేనఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాలుకను ఎవరైనా కోసేస్తే వారికి రూ.11 లక్షల రివార్డు అందిస్తానంటూ ఇటీవల మహారాష్ట్రలోని బుల్డానా నియోజకవర్గ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

## హత్యాచారం కేసులో కీలక ఆధారాలు నాశనం




### బెంగాల్ పోలీసులపై సిబిఐ ఆరోపణలు

**కోల్‌కతా, సెప్టెంబరు18:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సిబిఐ చేపట్టిన ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. హత్యాచార ఘటనలో పోలీసుల తీరుపై దర్యాప్తు సంస్థ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ ఘటన తర్వాత నిందితుడికి సంబంధించిన వస్తువులను ఆలస్యంగా స్వాధీనం చేసుకోవడమే అందుకు కారణం. తొలుత ఈ కేసును బెంగాల్ పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే ఆ విచారణపై అనుమానాలు వ్యక్తమవడంతో కోల్‌కతా హైకోర్టు ఆ కేసును సిబిఐకి బదిలీ చేసిన సంగతి తెలిసిందే. వైద్యురాలిపై అఘాయిత్యం జరిగిన రెండు రోజుల తర్వాత నిందితుడు సంజయ్‌రాయ్ దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సిబిఐ ఆరోపించింది.
ఒకవేళ వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని ఉంటే సాక్ష్యాధారాలు దొరికే అవకాశం ఉండేదని తెలిపింది. అప్పుడు కేసులో కొంతవరకు పురోగతి కనిపించేదని పేర్కొంది. తొలుత బెంగాల్ పోలీసులు కీలక ఆధారాలను నాశనం చేసే ఉద్దేశంతోనే విచారణ చేపట్టారని సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొంది. కాగా కోల్‌కతా ఆర్‌జి కర్ వైద్యకళాశాలలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ ఘటనను నిరసిస్తూ వైద్యులు నిరసనలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ కేసు విచారణలో భాగంగా వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ మోసపూరిత సమాధానాలు ఇస్తున్నారని సిబిఐ పేర్కొంది. ఆయనకు పాలీగ్రాఫ్ టెస్టు, వాయిస్ అనాలిసిస్ నిర్వహించగా కీలకమైన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం లేదని సిబిఐ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నిరసనలు తెలుపుతున్న వైద్యులు వినిపించిన అయిదు డిమాండ్లను సిఎం మమతా బెనర్జీ మూడింటిని అంగీకరించారు. పలు డిమాండ్లను వినిపించేందుకు మరోసారి సిఎంతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతు చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్‌కు వైద్యులు మెయిల్ పంపించారు. అప్పటివరకు తమ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు.

## సిఎం మమతతో మళ్లీ సమావేశానికి వైద్యుల డిమాండ్

**కోల్‌కత్తా, సెప్టెంబరు 18:** కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన ఇప్పటికీ ప్రకంపనలు సృష్టిస్తూనే ఉంది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలుజరిపిన వైద్యులు తమ నిరసనలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. మరికొన్ని డిమాండ్లను వినిపించేందుకు సిఎంతో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలనికోరారు. బాధితురాలికి పూర్తిగా న్యాయం జరిగేంతవరకూ తమ నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. ఆరోగ్యకార్యదర్శిని తొలగించాలని డిమాండ్‌చేస్తూ బుధవారం ఉదయంనుంచి రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసనలు కొనసాగిస్తున్నారు. మా డిమాండ్లు పూర్తిగా నెరవేవరేంతవరకూ ఈనిరసనలు కొనసాగుతూనే ఉంటాయి. కోల్‌కత్తా ఆరోగ్యశాఖకార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను విధులనుంచి తొలగించాలి. అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత వాతావరణం కల్పించాలి. ఆరోగ్యవ్యవస్థను పునర్నిర్మించడం అత్యవసరం మరికొన్ని డిమాండ్లను వినిపించేందుకు సిఎంతో మరోసారి చర్చలుజరపాల్సిన అవసరం ఉందని వైద్యులు చెపుతున్నారు.
సిఎం మమతతో మరోసమావేశాన్ని ఏర్పాటు చేయాలనికోరుతూ ప్రధాన కార్యదర్శిమనోజ్ పంత్‌కు మెయిల్‌పంపించినట్లు తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులకు కల్పించే భద్రతతోపాటు ప్రభుత్వం కేటాయించిన రూ.100 కోట్లను ఎలా ఖర్చుచేయాలనుకుంటున్నారనే అంశాలపై సమగ్రంగా చర్చించాలని పేర్కొన్నారు. కాగా జూనియర్ వైద్యురాలి హత్యాచారఘటన రాజకీయాలనుకుదిపేస్తోంది. ఈ ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న వైద్యులతో మమతాబెనర్జీ చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. వైద్య విద్యార్థులు ఐదు డిమాండ్లలో మూడింటిని దీదీ అంగీకరించారు. ఆందోళనకారులు డిమాండ్ మేరకు కోల్‌కత్తా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌పై వేటుపడింది. ఈ క్రమంలోనే నూతనకమిషనర్‌గా మనోజ్‌ఖుమార్ వర్మను నియమిస్తూ దీదీప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే మరికొన్ని డిమాండ్లు వినిపించేందుకు మరోసారి సిఎంతో సమావేశం నిర్వహించాలని వైద్యులు కోరుతున్నారు.

## ఏకకాలంలో ఎన్నికలు ఆచరణకు అసాధ్యం



### ఇండియా కూటమిలోని 15 పార్టీల వ్యతిరేకత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఏకకాలంలో ఎన్నికల నిర్వహణను దేశంలోని 15 రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయి. కాంగ్రెస్‌తోపాటు కూటమిలోని ఇతర పార్టీలు కూడా కొన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. కాంగ్రెస్ తన వైఖరినిచెపుతూ ఇది ఎంతమాత్రం ఆచరణసాధ్యం కాదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. వచ్చేనెలలో జరిగే హర్యానా ఎన్నికలకోసం పార్టీమేనిఫెస్టోను విడుదలచేస్తూ ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారుచేస్తున్న కొత్తకుట్ర అని వ్యాఖ్యానించారు. దేశప్రజలు ఈ పద్ధతిని ఎంతమాత్రం ఆమోదించరని ఆయన అన్నారు. ఎన్నికలు వచ్చినపుడల్లా వారికి సమస్యలు కనిపించవని అందువల్లప్రజల దృష్టిని మరల్చేందుకు ఇలాంటివి తెరపైకి తెస్తుంటారని ఖర్గే ఎద్దేవాచేసారు. గతవారంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిచిదంబరం కూడా ఏకకాలం ఎన్నికలు ఆచరణ సాధ్యం కాదని వాదించారు. ప్రస్తుత రాజ్యాంగ వ్యవస్థలో ఒకే ఎన్నిక ఒకేదేశం ఎట్టిపరిస్థితుల్లోను అమలుచేయలేరని ఇందుకు సంబంధించి కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం అవుతాయన్నారు. ఇతర పార్టీలపరంగా సమాజ్‌వాదిపార్టీ, తృణమూల్‌కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలుకూడా ఈ ఏకకాలం ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడులోని డిఎంకె అయితే గత లోక్‌సభ ఎన్నికల్లోనే అధినేత స్టాలిన్‌మాట్లాడుతూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఒకదేశం ఒకే ఎన్నిక విధానాన్ని రద్దుచేస్తుందని అన్నారు. రెండునెలల తర్వాత టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీ కూడా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చివేసేందుకు ఎన్డీయే కుట్రచేస్తోందని ఆరోపించారు.
అలాగే కొన్నిప్రాంతీయ పార్టీలు కూడా కొంత ఆందోళన వ్యక్తంచేసాయి. పరిమిత వనరులున్న తమ పార్టీలకు ఎన్నికల వ్యయం అధికం అవుతుందని, ఓటర్లకు ప్రధాన సమస్యలను ప్రస్తావించలేనిపరిస్థితి వస్తుందని, కేవలం జాతీయ స్థాయి సమస్యలు లోక్‌సభ ఎన్నికలకే పరిమితం అవుతాయని వాదిస్తున్నాయి. అలాగే మరింత సంఖ్యలో ఇవిఎంలను కొనుగోలుచేయాలని, ఇందుకు సంబంధించి ప్రతి 15 ఏళ్లకోసారి పదివేలకోట్లు వ్యయం అవుతుందని చెపుతోంది. ఒకేదేశం ఒకే ఎన్నిక అంటే దేశంలోని ఓటర్లు అందరూకూడా లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఓటుహక్కు వినియోగించుకుంటారు. ఏకకాలంలో అంటే ఒకే సంవత్సరంలో మాత్రమే ఎన్నికలప్రక్రియముగుస్తుంది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో కొత్తప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాలు కొత్తప్రభుత్వాలతో ఉన్నాయి. అలాగే ఇప్పటికే దేశం మొత్తం ఏప్రిల్,జూన్‌నెలల్లో లోక్‌సభ ఎన్నికలు పూర్తిచేసింది. ఇక వచ్చేనెలలో హర్యానా ఎన్నికలు జరుగుతాయి. జార్ఖండ్, మహారాష్ట్రలు కూడా ఈ ఏడాదిలోనే ఎన్నికలుజరగాలి. జమ్ము కాశ్మీర్‌లో ఇప్పటికే ఎన్నికలప్రక్రియ ప్రారంభం అయింది. మిగిలిన రాష్ట్రాలు ఐదేళ్లకాలం సైకిల్‌ను అనుసరించాలి. కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే ఓటింగ్ పూర్తిచేసుకున్నాయి. ఇపుడు విపక్షాలకు ఈ అంశాలే ప్రధాన అస్త్రాలుగా మారాయి. ఎన్నికైన ప్రభుత్వాల కాల వ్యవధిని కూడా కట్‌చేయడం వల్ల ఆరాష్ట్రాలకు అదనపు భారం పెరుగుతుందని వాదిస్తున్నాయి. నాలుగింటిలో బిజెపి మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ కర్ణాటక తెలంగాణల్లో అధికారంలోకి వచ్చింది. ఈ రాష్ట్రాలు వచ్చే 2028లో మాత్రమే మళ్లీఎన్నికలకు వస్తాయి.

## కేరళలోమరో ఎంపాక్స్‌కేసు నమోదు

**మలప్పరం(కేరళ), సెప్టెంబరు 18:** ప్రాణాంతకంగా మారుతున్న మంకీపాక్స్ వ్యాప్తి ఇప్పటికే పలు దేశాలను కలవరపెడుతోంది. ఇప్పటికే ఒక కేసు వెలుగులోకి రావడం వాటిపై కట్టడిచర్యలు చేపట్టిన ఆరోగ్యశాఖకు ఇపుడుమరోకేసు కూడా నమోదుకావడంతో ఆందోళన పెరిగింది. యుఎఇ నుంచి వచ్చిన 38ఏళ్ల వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. మలప్పురం జిల్లాకు చెందిన వ్యక్తి మంకీపాక్స్ లక్షణాలతో ఆసుపత్రిలోచేరి చికిత్సపొందుతున్నాడని ఆరోగ్యశాఖమంత్రి వీణాజార్జ్ ఫేస్‌బుక్ వేదికగా వెల్లడించారు.
విదేశాలనుంచి వచ్చే ఎవ రైనా మంకీపాక్స్ లక్షణాలు కనబడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, త్వరగా చికిత్స పొందాలని ఆమె విజ్ఞప్తిచేసారు. బాధితుడు ఈ లక్షణాలను ముందుగానే గుర్తించి తన కుటుంబం నుంచి ఐసొలేట్ అయ్యాడని తెలిపారు. ప్రస్తుతం మంజేరి వైద్యకళాశాలలో చికిత్సపొందుతున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.
ఆతడి నమూనాలను పరీక్షలకు పంపించగా మంకీపాక్స్ పాజిటివ్ లక్షణాలు నిర్ధారణ అయ్యాయని ఆరోగ్యమంత్రి వీణాజార్జ్ వెల్లడించారు.




హర్యానా ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులు

## కరోనాలో కొత్త 'ఎక్స్‌ఇసి' వేరియంట్

### 27 దేశాల్లో వేగంగా వ్యాప్తిచెందుతున్న వైరస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** కరోనాలో కొత్త వేరియంట్ ఇపుడు సతమతం చేస్తోంది. మొత్తం 27 దేశాల్లో శరవేగంగా వ్యాప్తిచెందుతున్నట్లు వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు. మహమ్మారి కట్టడికి రెండేళ్లపాటుప్రపంచం మొత్తం అవిరళ కృషిచేసింది. ఇపుడు ఈ కొత్తవేరియంట్ పెరుగుతుండటంతో శాస్త్రవేత్తలు కూడా కలవరం వ్యక్తంచేస్తున్నారు. ఎక్స్ఇసి వేరియంట్ అని పేరున్న ఈ కొత్తప్రమాదకర వేరియంట్ గత వేరియంట్లకంటే ప్రమాదకరమైనదని తీవ్రత కూడా ఎక్కువేనని చెపుతున్నారు. యూరోప్ దేశాల్లో ఈ వేరియంట్ విపరీతంగా విస్తరిస్తున్నట్లు తేలింది. యూరోప్ ఇతర ప్రాంతాలకు కూడా అక్కడినుంచి వ్యాపిస్తోంది. ఆగస్టులోనే పరిశోధకులు ఈ వేరియంట్‌పై హెచ్చరికలుచేసారు. బ్రిటన్, అమెరికా, డెన్మార్క్, పోలండ్, నార్వే, లగ్జెంబర్గ్, ఉక్రెయిన్, పోర్చుగల్, చైనా వంటి దేశాల్లో శరవేగంగా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. ఎక్స్ఇసి వేరియంట్ గత జూన్‌లో జర్మనీలో కూడా వెలుగులోకి వచ్చింది. ఈ మొత్తం 27 దేశాలనుంచి 500 నమూనాలను సేకరించి పరీక్షలకు పంపిస్తే పాజిటివ్ నిర్ధారణ అయింది. ఇపుడున్న అన్ని వేరియంట్లకంటే ఈ కొత్తఎక్స్ఇసి వేరియంట్ మరింతగా ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒమిక్రాన్ వేరియంట్‌కు ఉప వేరియంట్‌గా ఎక్స్ఇసిని గుర్తించారు. ముందు జర్మనీలోని బెర్లిన్‌లో గుర్తించారు. కొవిడ్ డేటా అనలిస్టు మైక్ హనీ ఈ కొత్తవేరియంట్‌ను ధృవీకరించారు. యూరోప్, ఉత్తర అమెరికా, ఆసియాలోని కొన్ని దేశాల్లో ఈ వేరియంట్ వేగంగా విస్తరిస్తున్నట్లు కూడా హెచ్చరించారు. ఆగస్టు నెలలో స్లోవేనియాలో కూడా ఇదేవిధమైన కొవిడ్ వేరియంట్‌ను గుర్తించారు. సేకరించిన నమూనాల్లో పదిశాతం శాంపిల్స్ పరీక్షచేస్తే పాజిటివ్ నిర్ధారణ అయింది. జర్మనీ, డెన్మార్క్ వంటి దేశాల్లో మరింత శక్తివంతంగా వృద్ధిలోకి



వస్తున్నట్లు తేలింది. ఇతర కొవిడ్ వేరియంట్లకు ఉన్న లక్షణాలే ఈ ఎక్స్ఇసికి కూడా ఉన్నాయి. సాధారణంగా జలుబు, ఫ్లూవంటి జ్వరంముందు కనిపిస్తుంది. ఎక్స్ఇసి సోకినవారికి ముందు అత్యధిక టెంపరేచర్ నమోదవుతుంది. వొళ్లు నొప్పులు, అలసట, గొంతు బొంగురుపోవడం, దగ్గు వంటివి కనిపిస్తాయి. కొన్నివారాల్లోనే ఎక్కువ కేసులు రికవరీ అవుతున్నాయి. సుదీర్ఘ కాలంగా బాధపడుతున్నవారికి మాత్రం కొంత జాగ్రత్తలు తప్పనిసరి అని కొవిడ్ డేటా అనలిస్టు మైక్ హనీ చెప్పారు. ముందు ఈ వేరియంట్ సోకినవారిని ట్రాకింగ్‌చేయడం, రొటీన్ కొవిడ్ పరీక్షలు కూడాచేయాల్సి ఉంటుందని దీనివల్ల కొంతవరకూ కట్టడి చేయవచ్చని చెపుతున్నారు. ఒమిక్రాన్ వేరియంట్‌కు ఉపవేరియంట్ అని చెపుతున్నా శాస్త్రవేత్తలు మాత్రం ప్రస్తుత వ్యాక్సిన్లతోనే చేయవచ్చని, బూస్టర్ డోసులు ఇస్తే మరికొంత రక్షణ ఉంటుందని చెపుతున్నారు. తీవ్రస్థాయిలో ఉంటూ ఆసుపత్రుల పాలయిన వారిపట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెపుతున్నారు.ఎక్స్ఇసి వ్యాప్తి వేగాన్ని కట్టడిచేసేందుకు కొవిడ్‌కు నిర్వహించే అన్ని పరీక్షలు నిర్వహించవచ్చని చెపుతున్నారు. ఎక్స్ఇసి వేరియంట్ సోకిన రోగులను నిశితంగా నిరంతరం పరీక్షిస్తుండాలని, నిరంతరాయంగా చికిత్సద్వారానే ఈ వేరియంట్‌ప్రభావం ఇతరులకు సోకకుండా చూడగలమని వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు.

## లాలూప్రసాద్, తేజస్వికి ఢిల్లీ కోర్టు సమన్లు



**పాట్నా, సెప్టెంబర్ 18:** మనీలాండరింగ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వీని యాదవ్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆర్జేడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన భూమికి ఉద్యోగం కుంభకోణంతో సంబంధమున్న మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు లాలూకు సమన్లు జారీచేసింది. ఎకె ఇన్ఫోసిస్ లిమిటెడ్‌కు డైరెక్టర్ ప్రతాప్ యాదవ్‌కు, మరికొందరికి న్యాయస్థానం సమన్లు పంపింది. అక్టోబరు 7 లోపు తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. 2004 నుంచి 2009 మధ్య లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో భారతీయ రైల్వేలో గ్రూప్ డి ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు సిబిఐ అభియోగాలు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నగదు అక్రమ చెలామణి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఇడి గతేడాది మార్చిలో ఢిల్లీ, బీహార్, ముంబయిలలో మొత్తం 25 చోట్ల సోదాలు చేపట్టింది.
అనంతరం లాలూ కుటుంబ సభ్యులు ముగ్గురితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, రెండు సంస్థల పేర్లతో చార్జిషీట్‌ను దాఖలు చేసింది. లాలూ సతీమణి, బీహార్ మాజీ సిఎం రబ్రీదేవి, కుమార్తెలు ఎంపి మీసాభారతి, హేమాయాదవ్, లాలూ కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్, రైల్వే ఉద్యోగి, లబ్ధిదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హృదయానంద్‌లతో పాటు ఎకె ఇన్ఫోసిస్టమ్స్, ఎబి ఎక్స్‌పోర్ట్స్‌లపై అభియోగాలు మోపింది.

## అధికార నివాసాన్ని వీడనున్న కేజ్రీవాల్

### ఆయన భద్రతపై ఆప్ ఆందోళన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. ఇంటితో పాటు అన్ని రకాల సౌకర్యాలను వదులుకునేందుకు సిద్ధమయ్యారని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ వెల్లడించారు. దీంతో ఆయన భద్రతపై పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల్లోగా కేజ్రీవాల్ అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం కల్పించిన అన్ని రకాల వసతులను వదులుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. కొత్త ఇంటి కోసం అన్వేషణ జరుగుతోంది. కేజ్రీవాల్ ప్రజల మనిషి, ఆయన ఢిల్లీవాసులతో కలిసి జీవించాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం ఉంటున్న నివాసం ఆయనకు సరైన భద్రత కల్పిస్తోంది. ఇప్పుడు ఆయన బయటకు రాబోతున్నారు. కేజ్రీవాల్ భద్రతపై మేమంతా ఆందోలన చెందుతున్నాం అని సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్‌పై ఆప్ నేత విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. కేజ్రీవాల్ రాజీనామాపై ఢిల్లీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన రాజీనామా చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు. ఆయన అవినీతిపరుడంటూ పరువు తీసేందుకు బిజెపి రెండేళ్లుగా ప్రయత్నిస్తోంది. తప్పుడు ఆరోపణలతో కేజ్రీవాల్‌ను జైలుకు పంపింది అని ఆరోపించారు. కాగా ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై సిఎం కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ఇటీవల తీహార్ జైలు నుంచి విడుదలైన ఆయన సిఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. దీంతో ఆప్‌నేతలంతా ఢిల్లీ మంత్రి అతిశిని సిఎంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు కేజ్రీవాల్ తన రాజీనామా లేఖను అందచేశారు. పదవి నుంచి వైదొలగడంతో అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. కొత్తనివాసంకోసం కుటుంబసభ్యులు వెతుకుతున్నట్లు తెలుస్తోంది. కేజ్రీవాల్ భద్రతపై ఆప్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## నేటితో డిగ్రీలో చేరడానికి ముగియనున్న గడువు

### స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 12,756 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరడానికి నేటితో గడువు ముగియనుంది. దోస్త్-2024 ద్వారా స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి నేడు(గురువారం) తుది గడువు. ఈ నెల 16 వరకు ఉన్న గడువును కాస్త నేటి వరకు పొడిగించారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 12,756 సీట్లను కేటాయిస్తూ ఈ నెల 12న దోస్త్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. స్పెషల్ డ్రైవ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేండానికి ఈ నెల 13నుంచి 16 వరకు అవకాశమిచ్చారు. ఆయా కాలేజీల్లో చేరడానికి సోమవారంతో గడువు ముగియడంతో విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించారు. ఇప్పటికే దోస్త్ ద్వారా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేసిన అధి కారులు స్పెషల్ ఫేజ్‌లో మరోసారి సీట్ల కేటా యింపును చేపట్టారు. ఇవి పూర్తయిన తరువాత ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపులు పూర్తయిన తరువాత ఇప్పుడు స్పెషల్‌డ్రైవ్‌లో సీట్లను కేటా యించారు. స్పెషల్ డ్రైవ్‌లో 13,093 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా వారిలో 12,756మందికి సీట్లను కేటాయించారు.

ఆప్షన్లు ఇచ్చిన వారిలో 337 మందికి సీట్లను కేటాయించలేదు. స్పెషల్ డ్రైవ్‌సీట్లను కేటాయించిన తరువాత వారికి కాలేజీల్లో చేరడానికి నేటివరకు అవకాశం కల్పించారు.

## అక్టోబర్ 3 నుంచి టాస్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

### 9 వరకు రెండు సెషన్లలో కొనసాగింపు

### అక్టోబర్ 16 నుంచి 23 వరకు ప్రాక్టికల్ పరీక్షలు

### టైమ్ టేబుల్‌ను విడుదల చేసిన టాస్ డైరక్టర్ శ్రీహరి

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించనున్న టెన్త్, ఇంటర్ పరీక్షలను అక్టోబర్ 3 నుంచి ప్రారంభించనున్నారు. అక్టోబర్ 16 నుంచి ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) డైరక్టర్ పివి శ్రీహరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి టైమ్ టేబుల్‌ను టాస్ డైరక్టర్ విడుదల చేశారు. టెన్త్, ఇంటర్ ధియరీ పరీక్షలను అక్టోబర్ 3 నుంచి 9 వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ప్రాకిక్టకల్ పరీక్షలను అక్టోబర్ 16 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్టు టైమ్ టేబుల్‌లో ప్రకటించారు. టాస్ ద్వారా టెన్త్, ఇంటర్ పరీక్షల కోసం ఫీజును చెల్లించిన అభ్యర్థులు ఈ టైమ్ టేబుల్‌ను ఫాలోకావల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## బిసి, ఇబిసి విద్యార్థుల నుంచి అక్టోబర్ 15 వరకు ఓవర్‌సీస్ దరఖాస్తులు

### ఈ నెల 15 నుంచే ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ

### వార్షికాదాయం రూ. 5 లక్షలు దాటరాదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీ, ఈబీసీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అక్టోబర్ 15 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ ప్రకటించారు. ఈ నెల 15 నుంచే దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. అర్హత ఉన్న బీసీ,ఈబీసీ విద్యార్థులు ఫాల్‌సీజన్ (ఆగస్టు,సెప్టెంబర్)-2024కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారి తల్లిదండ్రులు వార్షికాదాయం రూ.5 లక్షలకి దాటకుండా ఉండాలని తెలిపారు. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫ్యూర్ సైన్స్, అగ్రికల్చర్ సైన్స్, మెడిసిన్, నర్సింగ్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్‌లో పీజీ చేయడానికి ఓవర్సీస్ పథకంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు జులై 1నాటికి 35 సంవత్సరాలు దాటని వారు, డిగ్రీలో 60 శాతం మార్కులను సాధించి ఉండాలి. ఈ యేడాది 300మంది బీసీ విద్యార్థులకి ఓవర్సీస్ విద్యానిధి పథకం అమలు చేయనున్నారు.

## ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పథకాల అమలు

### వంద రోజుల పాలనలో సాహసోపేత నిర్ణయాలు: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ఎన్‌డిఎ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో పూర్తిచేసుకుందని, ఈ వంద రోజుల్లో ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడి 100 రోజుల పాలనలో పేద, మధ్య తంగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, భద్రత, ఇంధనం, సాంకేతికత వంటి అనేక రంగాలలో ఈ ప్రాజెక్టులను నరేంద్రమోడి ప్రభుత్వం గత వంద రోజుల పాలనలో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రగతి నివేదన రూపంలో ప్రజల మందుంచారన్నారు. అయితే దేశంలో మోడి ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనను మెచ్చి ప్రజలు పట్టం కడుతుంటే, కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీ, నెహ్రూ కుటుంబం జీర్ణియించుకులేక అబద్ధపుప్రచారంతో దాడి చేస్తున్నారంటూ లక్ష్మణ్ మండిపడ్డారు. రాహుల్‌గాంధీ భారత ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించకుండా, విదేశాలకు వెళ్లి అక్కడ దేశంపై విషం చిమ్ముతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం లేదని, ప్రధాని మోడి నిందలు వేయడం రాహుల్‌గాంధీకి పరిపాటిగా మారిందంటూ దుయ్యబట్టారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా వాటిని నెరవేర్చేలా నరేంద్రమోడి పాలన అందిస్తుంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాత్రం ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తూ కాలం వెల్లదీస్తుంటూ విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా మోడి 3.ఓ పాలనలో 100 రోజుల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈసమావేశంలో రాష్ట్రఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## అక్టోబరు 2వ తేదీ వరకు సేవా పక్షోత్సవాలు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి జన్మదినోత్సవం సందర్భంగా అక్టోబరు 2వ తేదీ వరకు సేవా పరమో ధర్మం సూత్రాన్ని పాటిస్తూ బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సావాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. సెప్టెంబరు 17,18,19 అన్ని జిల్లా కేంద్రాలలో రక్తదాని శిబిరాలు, సెప్టెంబరు 23న జన ఆరోగ్య యోజన కార్డుల జారీ, ఆయూష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్‌యోజన కింద భరోసా, 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సున వృద్దులందరికి ఆరోగ్య భీమా, రూ.5లక్షల వదరకు ఉచిత వైద్య సేవలు అందనున్నాయి. సెప్టెంబరు 18 నుంచి 24 వరకు అక్టోబరు 2న అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో స్వచ్చత అభియాన్ కార్యక్రమం ఉంటుందన్నారు. సెప్టెంబరు 18 నుంచి సెప్టెంబరు 25 వరకు అన్ని అసెంబ్లీ కేంద్రాలలో మెగా హెల్త్ క్యాంపుల నిర్వహణ, సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ వరకు వరంగల్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మోడి సేవా భావన గురించి సదస్సులు. అక్టోబరు 2న హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో మహాత్మగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రీ విగ్రహాలను శుభ్రపరిచి అలకంరించడం, ఖాధీ దుస్తువులను కొనడం, పారా ఒలంపిక్స్‌లో తెలంగాణ నుంచి పథకం సాధించిన వారికి సన్మానం, 15 రోజులు పాటు నిర్వహించే సేవా మహాయజ్ఞంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

## జీవన ప్రమాణాల మెరుగే లక్ష్యం

### 100 రోజుల పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు: మహేశ్వరరెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** దేశంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరడమే లక్ష్యంగా మోడి వంద రోజుల పాలన పూర్తిచేసుకుందని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కార్మిక, కర్షక, శ్రామికుల అభివృద్ధికి మోడి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళల సాధికారత కోసం మోడి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. 75 సంవత్సరాల పైబడిన ఆరు కోట్ల మందికి హెల్త్‌కార్డులు ఇచ్చినట్లు, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఈకో సిస్టంను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ నిలవబోతుందన్నారు. జమిలీ ఎన్నికలు దేశం అభివృద్ధి కోసమే అన్నారు.

### క్షేత్ర విశిష్టతకు భంగం కలుగకుండా..

# దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

## యాదాద్రి వద్ద దేశంలోనే అతిపొడవైన లింక్ బ్రిడ్జి

## భద్రాచలం ఆలయానికి వరద పోటెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో చేపట్టే అభివృద్ధి పనులలో వాటి ప్రాశస్త్యం, క్షేత్ర విశిష్టతకు భంగం వాటిల్లకుండా, చారిత్రక ఆనవాళ్లు దెబ్బతినకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కీసరగుట్ట,వైటీడీఏ ఆధ్వర్యంలో యాదాద్రి దేవాలయ పురోగతి పనులు, భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయ మాస్టర్ ప్లాన్ పలు దేవాలయాల్లో సౌకర్యాల కల్పనపై బుధవారం తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వైటిడిఏ ఛైర్మన్ కిషన్ రావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకన్న గౌడ్, డీఈఈ ఐశ్వర్య, వైటిడిఏ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, కంచి కామకోఠి వేదపాఠశాల ఛైర్మన్ గోవింద హరి, కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ దేవాలయాల ప్రగతికి చేపట్టే పనులు, ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ నివేదిక సమర్పించిన తరువాత యాదగిరిగుట్ట గర్భగుడి విమాన గోపురం స్వర్ణ తాపడం, వేదపాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంచి కామకోఠి పీఠం ఆధ్వర్యంలో గోవింద హరి ఛైర్మన్‌గా రాయగిరిలో 20 ఎకరాల్లో రూ.43 కోట్ల అంచనా వ్యయంతో వేదపాఠశాలను నిర్మించనున్నట్లు ప్రకటించారు. యాదగిరిగుట్ట వద్ద ఇండియాలోనే అతి పొడవైన లింక్ బ్రిడ్జ నిర్మాణం, యాదాద్రి దేవస్థానానికి రాకపోకల నిమిత్తం ఎగ్జిట్ ఫ్లై ఓవర్‌పైనే ఆధారపడిన భక్తులకు నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జ్‌తో గొప్ప ఉపశమనం లభించనున్నట్లు వెల్లడించారు. మెకల్లె స్టీల్‌తో నిర్మించనున్న 64 మీటర్ల ఈ ఫ్లై ఓవర్ ఇండియాలోనే రెండవ అతి పొడవైన బ్రిడ్జ్ కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచినచ పెడుతుందని అన్నారు. 3 నెలల్లోనే ఈ లింకింగ్ ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గోదావరి నదీ తీరంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం కొలువై ఉన్నందున నదికి వరదలు వస్తే ఆ ముంపు ప్రభావం లేకుండా పలు దశల్లో చేపట్టిన వివరాలను కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి వివరించారు. యాదాద్రితో పాటు భద్రాచలంలోనూ పూజా కార్యక్రమా లకు పూలు, తులసి వంటి పవిత్ర పత్రాలను బయటి నుంచి కొనకుండా దేవాలయ భూము ల్లోనే వాటి పెంపకం చేపట్టాలని ఇందుకోసం ఉద్యానవన శాఖ సహకారం తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ అధికారులనూ ఆదేశించారు.

## ఉద్యోగులకు వరంగా మారనున్న కొత్త హెల్త్ స్కీం

### తొలగిపోనున్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఇబ్బందులు

### ఆపద సమయంలో ఉద్యోగులపై ఆర్థిక భారం లేకుండా చర్యలు

### వైద్య శాఖ మంత్రి దామోదరకు ఉద్యోగుల సంఘం జెఏసి ప్రతిపాదనలు



బుధవారం మంత్రి దామోదర రాజనరసింహకు ప్రతిపాదనలు అందచేస్తున్న జెఏసి నేతలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల కోసం ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జెఏసి కోరింది. ఈమేరకు వివిధ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నూతన ఇహెచ్‌ఎస్ విధానం అమలు కోసం ఒక ముసాయి దాను రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రతిపాదనను బుధవారం తెలంగాణ ఉద్యోగుల జెఏసి ఛైర్మన్ వి.లచ్చిరెడ్డితో పాటు పలువురు జెఏసి నేతలు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు అందజేశారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న హెల్త్ స్కీంలో ఉన్న లోటుపాట్లు కొత్తగా ప్రతిపాదించిన హెల్త్ స్కీం ఉద్యోగులకు వారి కుటుంబాలకు కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వానికి వచ్చే పేరు గురించి మంత్రికి వివరించారు. కొత్త ప్రతిపాదనలతో ప్రభుత్వానికి ఆర్థిక భారం పడకుండా అలాగే, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందే వైద్య సేవల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పాటు రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీవోతో ఉద్యోగులు పడుతున్న కష్టనష్టాల గురించి మంత్రికి వివరించారు. వెంటనే జీవో నం.317ను రద్దు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని మంత్రిని లచ్చిరెడ్డి కోరారు. కాగా, తెలంగాణ ఉద్యోగ సంఘాల జెఏసి ప్రతిపా దించిన కొత్త హెల్త్ స్కీం అమలులోకి వస్తే ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అలాగే, అపరిమిత నగదు రహిత సేవలతో ఈహెచ్‌ఎస్ అమలు చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానం వల్ల ఆపద సమయంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయంలో ముందుగా ప్రభుత్వం పేర్కొన్న రిఫరెల్ హాస్పిటల్‌కు వెళాల్సి వస్తోంది. చికిత్స కోసం అప్పులు చేసి ఆసుపత్రుల్లో ఆసుపత్రుల్లో ఖర్చు చేసిన తరువాత మళ్లీ ఆ డబ్బులను ప్రభుత్వం నుంచి తిరిగి పొందేందుకు ఏడాది నుంచి రెండేళ్ల వరకు సమయం పడుతున్నది. అప్పటి వరకు ద్యోగులపై వడ్డీ భారం తప్పడం లేదు. తెలంగాణ ఉద్యోగుల జెఏసి ప్రతిపాదించిన కొత్త హెల్త్ స్కీం అమలులోకి వస్తే ఉద్యోగులకు ఈ ఇబ్బందులు తీరనున్నాయి.

## ప్రభుత్వ దవాఖానాలను నాశనం చేసే కుట్రలు మానుకోండి

### గాంధీ హాస్పిటల్‌పై బురదజల్లి పేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయొద్దు

### కేటీఆర్‌కు మంత్రి దామోదర హెచ్చరిక



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రభుత్వ దవాఖానాలను నాశనం చేసే కుట్రలను మానుకోవాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా కేటీఆర్‌ను హెచ్చరించారు. గాంధీ హాస్పిటల్‌పై బురదజల్లి ట్రీట్‌మెంట్ కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం దారుణమని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పదేళ్ల పాలనలో గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖానాలను నాశనం చేసిన బీఆర్‌ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా ఇదే తరహా కుట్రలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. గాంధీ వంటి ఆసుపత్రులకు అత్యంత విషమంగా ఉన్న పేషెంటు వస్తుంటారనీ, చివరి నిమిషంలో కూడా వాళ్ల రోగాన్ని నయం చేసి ఎలాగైనా వాళ్లను బ్రతికించేందుకు డాక్టర్లు తమ శక్తి మేర ప్రయత్నిస్తారన్నారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటం వల్ల కొంత మంది ప్రాణాలు కోల్పోతారనీ, అందుకే ఏ హాస్పిటల్‌లో అయినా వందల సంఖ్యలో మరణాలు చోటు చేసుకుంటాయని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మరణాలు జరిగాయంటూ నంబర్లను భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ చేస్తున్నారని విమర్శించారు. ఆయన అజ్ఞానానికి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే ఆయన సహజ గుణానికి ఆయన మాటలు అద్దం పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గాంధీ ఆసుపత్రిని నాశనం చేసి పేషెంట్లను రానీయకుండా చేసి కార్పొరేట్ హాస్పిటళ్లకు లబ్ది చేకూర్చాలని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారనీ, అందులో భాగంగానే గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లుతున్నారని ఆరోపించారు. గాంధీ దవాఖానకు వచ్చేది దొరజనం కాదు, నా జనం.. నేను కూడా పాత గాంధీ హాస్పిటల్‌లోనే పుట్టిన ఆ జనాల బాగోగులు చూసుకోవడం నా బాధ్యత అని మరోమారు స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెడుతున్నామనీ, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ కుట్రలను నమ్మి భయపడవద్దనీ, ధైర్యంగా వచ్చి చికిత్స చేయించుకోవాలనీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిలో పెడుతున్నామని స్పష్టం చేశారు. ఇకనైనా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం కేటీఆర్ మానుకోకపోతే ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా మంత్రి దామోదర హెచ్చరించారు.

### నారాయణ విద్యా సంస్థల దాతృత్వం

## వరద బాధితుల కోసం రూ. 2.50 కోట్ల విరాళం



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలం అయింది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. దీంతో చలించిన నారాయణ యాజమాన్యం తమ దాతృత్వాన్ని చాటుకుంది. విపత్కర సమయంలో మేమున్నాం అంటూ నారాయణ విద్యాసంస్థ ఆపన్నహస్తం అందించింది. సంస్థకి చెంది మేనేజింగ్ డైరక్టర్లు పునీత్ కొత్తప్ప, డాక్టర్ పి సింధూర నారాయణ, శరణి నారాయణ తమ విద్యా సంస్థల తరపున రూ. 2.5 కోట్లు విరాళంగా ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసి బాధితుల కోసం ఆయన సేవల్ని ప్రశంసించారు. ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది.

బాధితులకు ఏ రూపంలోనైనా సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దీతో ఎవరికి తోచిన సాయం వారు చేస్తూ బాధితులకి అండగా నిలుస్తున్నారు.

## భారీగా పెరిగిన వంట నూనెల ధరలు

### దిగుమతి సుంకం 20 శాతం పెంచిన కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** పండుగుల వేళ కేంద్రం సామాన్యులకు భారీ షాక్ ఇచ్చింది. వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతం వరకూ పెంచేసింది. దీంతో సన్‌ఫ్లవర్, సోయాబీన్, రిఫైన్డ్ పామాయిపై ఇంపోర్ట్ టాక్స్ 12.5శాతం నుండి 32.5 శాతానికి చేరింది. ఇంపోర్ట్ టాక్స్ పెంపుతో వంట నూనెల ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. మొత్తంగా ముడి నూనెలపై సుంకం 5.5 శాతం నుండి 27.5శాతానికి, రిఫైన్డ్ నూనెలపై సుంకం 13.75శాతం నుండి 35.75 శాతానికి పెరిగింది. ఈ విధంగా కేంద్రం దిగుమతి సుంకాన్ని 20శాతం పెంచడంతో అన్ని రకాల వంట నూనెల ధరలు లీటరుపై ఒక్కసారిగా 15 రూపాయల నుండి 25 రూపాయల వరకూ పెరిగాయి. హైదరాబాద్‌లో పామాయిల్ ధరకిలో 100 రూపాయల ఉండగా, అది 115నుండి 120 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. అలాగే సన్‌ఫ్లవర్ ఆయిల్ 115రూపాయలు ఉండగా, ఇప్పుడది 130నుండి 145 రూపాయల వరకూ, 155 రూపాయలు ఉండే వేరుశెనగ నూనె 165 నుండి 170 రూపాయల వరకూ అమ్ముతున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు స్టాక్ లేదంటూ బోర్డులు పెట్టి అధిక ధరలకు అమ్ము కుంటున్నారు. మరికొందరు పాతస్టాక్‌ను కూడా పెరిగిన ధరలకు అమ్ముకుంటున్నారు.

## 2050 నర్సింగ్ ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్

### 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణలో 2050 నర్సింగ్ ఆఫీసర్లు (స్టాఫ్ నర్సు) పోస్టుల భర్తీకి సంబంధించి రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లలో 1576 పోస్టులను భర్తీ చేయనున్నారు. అలాగే, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో 332 నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఆయుష్ శాఖలో 61 నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేయనుండగా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో 1 నర్సింగ్ ఆఫీసర్‌ను భర్తీ చేయనున్నారు. ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో 80 మంది నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 28 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనుండగా, దరఖాస్తుల సమర్పణకు అక్టోబర్ 14 చివరి తేది. కాగా, తెలంగాణ ప్రభుత్వం 2050 నర్సింగ్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల తెలంగాణ నర్సస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ్మకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐఐటీల్లో 17,760 సీట్లకి 17,695 మంది చేరిక

### టాప్-1000 ర్యాంకర్లలో 246 మంది ఐఐటీ ముంబయిలో అడ్మిషన్లు

### ఐఐటీ హైదరాబాద్‌లో 41 మంది చేరిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** దేశంలోని 23 ఐఐటీల్లో సీట్ల ప్రక్రియను జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) పూర్తి చేసింది. దేశంలో ఉన్న 23 ఐఐటీల్లో మొత్తం 17,760 సీట్లకి గానూ 17,695 సీట్లు భర్తీ అయ్యాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్-2024కి 2,50,284 మంది అర్హత సాధించారు. వారిలో 1,80,200 మంది పరీక్షలు రాశారు. జోసా కౌన్సెలింగ్‌కి 48,248 మంది అర్హత సాధించారు. దేశంలో ఉన్న 23 ఐఐటీల్లో 3,566 సూపర్ న్యూమరీ సీట్లు కలిపి 17,760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 17,695 మంది చేరారు. అత్యధికంగా ఐఐటీ ఖరగ్‌పూర్‌లో 363 మంది అమ్మాయిలు చేరారు. టాప్-1000 ర్యాంకర్లు ఎక్కువ మంది ఐఐటీ బాంబేలో చేరారు. టాప్-100 ర్యాంకర్లలో 246 మంది ఐఐటీ బాంబేలో చేరారు. ఐఐటీ ఢిల్లీలో 204 మంది చేరగా.. మద్రాస్ ఐఐటీలో 128 మంది, ఐఐటీ కాన్పూర్‌లో 117 మంది, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో 82 మంది, గువాహటీ ఐఐటీలో 89 మంది, ఐఐటీ హైదరాబాద్‌లో 41 మంది, వారణాసి ఐఐటీలో 23 మంది చేరగా గాంధీనగర్ ఐఐటీలో ఒకరు చేరారు. మొత్తం 17,695 మంది ఐఐటీల్లో చేరారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అమ్మాయిల అర్హతా శాతం గత ఏడాది కంటే తగ్గింది. గత ఏడాది జోసా కౌన్సెలింగ్‌లో 43,596 మంది అర్హత సాధించగా వారిలో అమ్మాయిలు 7509 మంది ఉన్నారు. అర్హత పొందిన వారిలో 17.22 శాతం ఉన్నారు. ఈ ఏడాది 48,248 మంది అర్హత సాధించగా వారిలో బాలికలు 7964 మంది ఉన్నారు. అర్హత పొందిన వారిలో 16.50 శాం ఉంది. గత ఏడాది 17.22 శాతం పొందగా.. ఈ ఏడాది 16.50 శాతం అర్హత సాధించారు.

## అవినీతి నిర్మూలనే సింగరేణి లక్ష్యం

### అక్రమాల సమాచారమిస్తే రూ.10 వేల నజరానా: సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** అవినీతి నిర్మూలన, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని సింగరేణి సిఎండి ఎన్ బలరాం స్పష్టం చేశారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంస్థకు చెందిన విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో బుధవారం విజిలెన్స్ విభాగంపై జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో జరిగే అవినీతి, అక్రమాలకు సంబంధించిన సమాచాం అందిస్తే వారికి 10 వేల రూపాయల చొప్పున నజరానా ఇస్తామని ప్రకటించారు. సంస్థకు చెందిన మెడికల్ బోర్డుతో సహా, కంపెనీకి నష్టం కలిగించే ఉద్యోగులు, ఇతరు సమాచారాన్ని సంస్థ విజిలెన్స్ విభాగం 9491144104కు ఫోన్ చేయాలని సూచించారు. అవినీతి రహిత కార్యకలాపాలకు ప్రాధాన్యతనిస్తుంటే కొందరు అక్రమార్కులు అమాయకులైన కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే సంస్థకు చెందిన మెడికల్ బోర్డులో అక్రమాల ఆరోపణలపై రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థతో విచారణ చేయించడం జరిగిందన్నారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అక్రమార్కులపై విజిలెన్స్ విభాగం గట్టి నిఘాను ఉంచాలన్నారు.

# మన్యంలో తొలి కంటైనర్ పాఠశాల ఏర్పాటు

### అడవి బిడ్డల అఆల ఓనమాలుకు శ్రీకారం

### మరో మూడు కంటైనర్ పాఠశాల నిర్మాణానికి దిశగా ప్రతిపాదనలు

### ఏజెన్సీలో విద్యావ్యవస్థను పటిష్టం చేయడమే లక్ష్యమన్న మంత్రి సీతక్క



**ములుగు జిల్లా, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** గత పదేళ్ల పాలనలో మన్యంలో విద్యావ్యవస్థ ఒంటెద్దు పోకడ పాలకుల తీరుతో నిర్లక్షం నీడన సన్నగిల్లి పోయింది. అడవి బిడ్డల చేత అఆల ఓనమాలు దిద్దించాల్సిన నాటి ప్రభుత్వం, అడవి బిడ్డల అభివృద్ధిని పక్కనపెట్టి, ఈ ఏజెన్సీ ప్రాంత వనరుల విధ్వంసానికే పెద్దపీట వేసింది. పాలకులు మారారు. అధికారుల ఆలోచన తీరు మారింది. ఏజెన్సీ ప్రాంతంపై మంచి పట్టు ఉన్న మంత్రి సీతక్క అధికారంలోకి రాగానే ఏజెన్సీలో గిరిజన గూడేలలో కుంటుబడ్డ విద్యావ్యవస్థపై మెరుగైన ప్రణాళిక రూపొందించే దిశగా అడుగులు వేశారు. ములుగు జిల్లాలో అత్యధికంగా అటవీ ప్రాంతం కావడంతో, అటవీ ప్రాంతం పరిధిలో ఏదైనా పని చేయాలన్న కఠి నమైన ఆంక్షలుతో కూడిన నియమ నిబంధనలను అటవీ శాఖ అమలు చేస్తుం ది. శాశ్వత నిర్మాణాలపై అటవీ శాఖ ఆంక్షలను అధిగమిస్తూ తెలంగాణలోనే తొలి కంటైనర్ పాఠశాలను ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామం బంగారుపల్లి వలస గుత్తికోయ గూడెంలో ఆవిష్కృతమైంది. మంత్రి దనసరి అనసూయ సీతక్క సెప్టెంబర్ 17న ప్రజాపాలన దివస్ సందర్భంగా దీనిని ప్రారంభించారు. ఛతీస్ ఘడ్‌లో నక్సల్ ప్రాబల్యం ఎక్కువగా ఉండి బతుకు భారం అవుతుందని భావించి పోరుగున ఉన్న తెలంగాణలోని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బంగారుపల్లిలో గుత్తికోయలు తలదాచుకుంటున్నారు. పదిహేనేళ్లుగా ఇక్కడే ఉంటూ జీవనం సాగిస్తున్నారు. బంగారుపల్లి గుత్తికోయి గూడెంలో 36 కుటుంబాలు ఉన్నాయి. సుమారు 130 మంది జనాభాలో 27 మంది పిల్లలు చదువుకుంటున్నారు. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలను ప్రారంభించింది. సమగ్ర శిక్షలు కింద నిధులను 2020-21 బడ్జెట్ కేటాయింపులతో పాఠశాల భవనానికి అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పాఠశాల భవనానికి అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పాఠశాల నిర్మాణానికి అధికారులు సన్నాహాలు చేశారు. ఈ పాఠశాల నిర్మాణానికి అటవీశాఖ అధికారులు అభ్యంతరం చెప్పారు. బంగారుపల్లి గుత్తికోయ గూడెం పూర్తిగా అటవీ శాఖ పరిధిలో ఉండటంతో అక్కడ పాఠశాల భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వలేదు. భవన నిర్మాణానికి మంజూరైన నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. నాటి నుండి పాఠశాలను ఓపూరి గుడిసెలో నిర్వహిస్తున్నారు. కంటైనర్ పాఠశాల నిర్మాణానికి ముందు బంగారుపల్లి వలస గుత్తికోయ గూడెంలో పిల్లలు సౌకర్యవంతంగా లేని ఓ గుడిసెలో విద్యాభ్యాసం కొనసాగిస్తు న్నారు. ఓ ఉపాధాయయిని, ప్రధానోపాధ్యా యుడు ఉన్నారు. కొత్త పాఠశాల భవన నిర్మా ణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. ఈ క్రమంలో కలెక్టర్ దివకర టి.ఎస్. వినూత్న ఆలోచనలతో కంటెయినర్ ప్రీ ఫ్యాబ్రికేటెడ్ పాఠ శాల ఏర్పాటుకు బీజం పడింది. కలెక్టర్ నిధులు రూ. 13.50 లక్షలతో చేపట్టి ఈ పనులు పూర్తి చేశారు. ఈ కంటెయినర్ పాఠశాల విస్తీర్ణం చూస్తే 25 అడుగుల వెడల్పు, 25 అడుతుల పొడవు ఉంటుంది. ఇందులో 12 వరకు డ్యూయల్ డెస్క్‌లతో పాటు ప్రధానోపాధ్యా యుడు, ఉపాధ్యాయులు కూర్చోవడానికి 3 కుర్చీలు పటేస్త స్థలం ఉంటుంది. రాష్ట్రంలో కంటెయినర్ దుకాణాలు, ఇళ్లు నిర్మిస్తున్నప్పటికి ప్రభుత్వ పాఠశాలగా తీర్చి దిద్దడం ఇదే తొలిసారి కావడం గమనార్హం కేవలం 10 రోజుల్లో పూర్తి చేసిన ఈ ప్రాజెక్టుకు నిధులు జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నుండి తీసుకోబడింది.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే

### కొల్లాపూర్ ప్రభుత్వాసుపత్రిలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ

### వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం, సమయపాలన పాటించాలని ఆదేశం



**కొల్లాపూర్,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. ఆసుపత్రిలో సూపరింటెండెంట్, డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రి జూపల్లి వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే సీజనల్ వ్యాధులు పెరుగుతున్న క్రమంలో వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకో వాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి (డిఎంహెచ్ఓ) డా.స్వరాజ్యలక్ష్మిని మంత్రి ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభు త్వం సౌకర్యాలు కల్పిస్తుంటే, వైద్యులు, సిబ్బంది విధుల ఆసుపత్రి అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్ర మంలో వైద్యులు, నర్సులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




బుధవారం జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

# గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారు

### తీవ్రవాదుల్లా బిజెపి నేతల వాఖ్యలు

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** గాడ్సే వాంసులు దేశాన్ని పరిపాలిస్తున్నారని రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా ప్రజాస్వామ్యాన్ని లెక్క చేయ కుండా బిజెపి కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలు ప్రధాన మంత్రి మోడి, హోమ్ మంత్రి అమీత్‌షా కనుస న్నల్లో గాడ్సే విధానాలను అనుసరిస్తున్నారని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ అన్నారు. బుదవారం ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎక్స రాహుల్‌గాంధీపై బిజెపి నేతలు చేసిన వివాదాస్పద వాఖ్యలను నిరసనగా హన్మకొండ జిల్లా అంబేద్కర్ సెంటర్ వద్ద హనుమకొండజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ పాల్గొని మాట్లా డుతూ తీవ్రవాదాల్లాగా బిజెపి నేతలు మాట్లాడుతుంటే ప్రధాని, హోమ్ మంత్రి చోద్యం చూస్తున్నారని రాహుల్ గాంధీ ఆషామాషి వ్యక్తి కాదు. దేశ ప్రజలు ఒక ప్రధానమంత్రి కావాలని చూస్తున్న నేతను పట్టుకొని నాలుక కోస్తా, టెర్రిస్టుగా సంభోదిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మేయర్ గుండు సుధారాణి, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ బస్వ రాజుసారయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు....**

హన్మకొండలోని శ్రీభద్రకాళి అమ్మవారిని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి కడియం కావ్యలను అమ్మవారిని దర్శించుకొని ప్రత్యే పూజలు నిర్వహించారు.

**సుబ్రహ్మణేశ్వర స్వామిని దర్శించుకుకున్న టిపిసిసి అధ్యక్షుడు:**

గీసుగొండ మండలం ఊకల్ గ్రామంలో శ్రీనాగ సుబ్రహ్మణ్యశ్వరస్వామి వారిని పీసీసీ అధ్యక్షులు మహేష్ మార్‌గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# సిఎం సహాయ నిధికి శ్రీరామ్ చిట్స్ రూ.కోటి విరాళం

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రూ.50లక్షల విరాళం

### సిఎం సహాయనిధికి పలువురు ప్రముఖుల విరాళాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్18:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. బుధవారంనాడు పలువురు ప్రముఖులు సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి విరాళాలు అందజేశారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా(ఎఎల్ఈపీ) ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5లక్షల విరాళం అందించింది. ఎఎల్ఈపీ అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, ఉపాధ్యక్షురాలు అడుసుమిల్లి దుర్గా భవాని, సంయుక్తకార్యదర్శి పల్లవి జోషి ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఆ మేరకు చెక్కును అందించారు.

వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50లక్షల చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వై.శోభ సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి అందించారు. సిఎం సహాయ నిధికి రూ.కోటీ చెక్కును సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వైఎస్ చక్రవర్తి అందించారు. సిఎం సహాయ నిధికి రూ.25లక్షల చెక్కును సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి మోల్డ్‌టెక్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ అందజేశారు.

# ఇంధన ఇన్వెస్టర్స్ సదస్సులో తెలంగాణ స్టాల్‌కు స్పందన

**హైదరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** ప్రపంచ 4వ పునరుద్ధరణీయ ఇంధన పెట్టుబడ దారుల సదస్సులో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన స్టాల్‌కు భారీ స్పందన వచ్చింది. గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకూ జరిగిన ఈ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్టాల్ దాదాపు 250 నుండి 300 వవరకూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడిదారులు, డవలపర్స్‌ను ఆకర్షించినట్లు తెలంగాణ విద్యుత్ సంస్థ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోలార్, విండ్, బయో ఎనర్జీ రంగాల్లో కీలకమైన సంస్థలు జిందాల్, గ్రీన్ ఎనర్జీ, అమర్ రాజా, సుజలాన్, రిన్యూ సోలార్ తదితర సంస్థలతో పాటు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు, జర్మన్ సంస్థ, ఇతర ప్రముఖ సంస్థలు తెలంగాణ పునరుత్పాదక ఇంధన శాఖ కల్పిస్తున్న అవకాశాలు, ప్రోత్సాహాలపై ప్రత్యేక ఆసక్తిని కనపరిచాయని పేర్కొన్నారు. అంతేకాకుండా యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఎనర్జీ క్లైమేట్ ఆక్షన్, ఎన్విరాన్మెంటన విభాగం ప్రతినిధి బృందం స్టాల్‌ను సందర్శించి తెలంగాణలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు సహకరిస్తామని భరోసా ఇచ్చారని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ సిఎండి వావిళ్ల అనిల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనవరుస్తున్నాయన్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం విక్రమార్క పలు సంస్థల ప్రతినిధులతో భేటీ అయి, తమ ప్రభుత్వం అందిస్తున్న సహకారం గూర్చి వివరించడంతోనే ఇంతటి స్పందన వచ్చిందన్నారు. రాష్ట్రం తరపున పాల్గొన్న ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ రోస్, విద్యుత్ పంపిణీ సంస్థల సిఎండిలు ముషారఫ్ ఫరూఖీ, వరుణ్‌రెడ్డి తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిన్న పేలిన పేజర్లు..నేడు వాకీటాకీలు

### తొమ్మిది మందిమృతి, 300మందికిపైగా గాయాలు



**బీరూట్, సెప్టెంబరు 18:** పేజర్లు పేలి సుమారు మూడువేలమందికిపైగా గాయాలపాలయిన సంఘటన మరువకముందే మరోసారి లెబనాన్‌లో పేలుళ్లు జరిగాయి. తాజాగా వాకీటాకీలు పేలినట్లు తేలింది. పేజర్ల పేలుళ్లఘటనలో మృతి చెందిన హెజ్‌బొల్లా సభ్యులు ఓ చిన్నారి అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలోనే లెబనాన్ రాజధాని బీరూట్‌లో ఈపేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశంలోని పలుప్రాంతాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు పేలాయని ఈ ఘటనల్లో తొమ్మిది మందిమృతిచెందారని, 300 మందికిపైగా గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరోవైపు బీరూట్‌లోని అనేక ప్రాంతాల్లో గృహావసరాలకు వినియోగించే సౌరశక్తి వ్యవస్థలు పేలినట్లు అధికారిక మీడియా తెలిపింది లెబనాన్‌లోని పలుప్రాంతాల్లో పేలుళ్ల సంభవించాయని హెజ్‌బొల్లాసైతంప్రకటించింది. వాకీటాకీలు పేలిపోవడంవల్లనే ఈఘటనలు జరిగాయని వెల్లడించింది. లెబనాన్ సిరియాల్లో ముందురోజు ఒకేసారి వందలాది సంఖ్యలో పేజర్లు పేలిన ఘటన ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనకు గురిచేసింది. ఈఘటనలో 12 మంది మృతిచెందగా 2800 మందికిపైగా గాయపడ్డారు. గాయపడినవారిలో లెబనాన్‌లోని ఇరాన్ రాయబారితోపాటు హెచ్‌బొల్లాకీలక నేతలు న్నారు. ఈ అనూహ్యదాడివెనుక ఇజ్రాయి ల్‌కు చెందిన మొస్సాద్ హస్తం ఉందన్న ఆరోప ణలు వెల్లువెత్తాయి,. సెల్‌ఫోన్లను వినియోగిస్తే ఇజ్రాయిల్ నిఘా ఏజెన్సీలు ఇట్టేట్రాకింగ్ చేస్తు న్నందున అందరూ పేజర్లు వాటాలని హెజ్‌బొల్లా నిర్ణయించింది. ఈ సమాచారం తెలుసుకున్న ముస్సాద్ వెనువెంటనే ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టిందని ఆరోపణలున్నాయి. ఇపుడు తాజాగా వాకీటాకీలు పేలడం వెనుక కూడా మొస్సాద్ హస్తం తప్పనిసరిగా ఉంటుందని హెజ్‌బొల్లా నేతలు ఆరోపిస్తున్నారు.

# పచ్చని చేలే ఇసుక మేటల ఎడారి

### ఆనవాళ్లు లేని పంట పొలాలు

### కోతకు గురైన భూములు

### వర్ణనాతీతంగా అన్నదాతల వేదన

**హైదరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పచ్చని పైరులతో అలారుతుండే పంట పొలాలు ఇప్పులు ఇసుక మేటలతో ఎడారిని తలపిస్తున్నాయి. పది రోజుల క్రితం వరకూ పత్తి, మిర్చి, వరి తదితర పచ్చని పంటలతో కళ కళలాడిన భూములు ఇప్పుడు ఎటు చూసినా ఇసుక మేటలు, ఎండిపోయన బురద, రాళ్లు రప్పలు, తుప్పలు దర్శనమిస్తు న్నాయి. లక్షల రూపాయలు పెట్టుబడిపెట్టిన పంట పొలాలపైనే ఆశలు పెంచుకున్న రైతులకు, ఇప్పుడవి ఆనవాళ్లు లేకుండా వారి గుండెలను పిండేస్తున్నాయి. సుమారు 5 అడుగుల మేర వేసిన ఇసుక మేటలును చూసి రైతుల వేదన వర్ణనాతీతంగా ఉన్నాయి. రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం, సూర్యాపేట్, వరంగల్, నల్లగొండ తదితర జిల్లాల్లో సాగు భూముల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లోని సూర్యాపేట్, హుజూర్‌నగర్, తుంగతుర్తి, కోదాడ తదితర నియోజకవర్గాల పరిధిలోని పలు చెరువులకు గండ్లు పడి కట్టలు తెగి వేలాది ఎకరాల్లోని పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. ఇక ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, చింతకాని మండలాల్లోని పంట పొలాలు కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి. మున్నేరు వరద విలయంతో పెద్ద ఎత్తున పంటల భూములు కోతకు గురయ్యాయి. మరోపక్క ఆకేరు ఉధృతికి లక్షలాది ఎకరాల్లో ఇసుక మేటలు, బురద పంటలను కప్పేశాయి. కాగా ఇప్పటి వరకూ ఎకరానికి వివిధ పంటలకు సాగుకు దాదాపు 20 వేల నుండి 40 వేల రూపాయల వరకూ పెట్టుబడులు పెట్టారు. వరి పంటలకు అయితే ఇప్పటికే 28 వేల రూపాయల వరకూ ఎకరానికి ఖర్చు చేశారు. వరద ధాటికి చేలన్నీ దెబ్బతిని పెట్టుబడులు పోగా, ఇప్పుడు పంట చేలల్లో సుమారు 5 అడుగుల మేర వేసిన ఇసుక మేటలను చూసి రైతులు భోరున విలపిస్తున్నారు. పొలాలుని ఇసుక, బురద మేటలు తొలగించడంతో పాటు, పొలాన్నీ మళ్లీ చదును చేసుకునేందుకు నాణ్యమైన మట్టి పోయాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఇలా ఎకరానికి దాదాపు 50 వేల రూపాయల వరకూ ఖర్చు చేస్తేనే కాని ఇసుక మేటలను తొలగించి, మళ్లీ పంట నాటుకునేందుకు అనువైనదిగా తయారు చేసుకోవాల్సి ఉంటుందని పలువురు రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. పాలేరు నియోజకవర్గంలనే దాదాపు 5 వేల ఎకరాల్లో ఇసుక మేటలు వేసినట్లు అధికారులే గుర్తించారు. ఈ లెక్కన ఎకరానికి 50 వేల రూపాయల ఖర్చు అంటే నియోజకవర్గ రైతులపై మొత్తం దాదాపు 25 కోట్ల రూపాయల మేర అదనపు భారం భరించాల్సి ఉంటుంది. ఇక కోతకు గురైన ప్రాంతాల్లో అయితే రెట్టింపు ఖర్చు తప్పని సరి అవుతోంది. ఒక్క పాలేరు ఏటి పరీవాహక ప్రాంతంలోనే 1200 ఎకరాల్లోని పంట భూములు పూర్తిగా కోతకు గురైయ్యాయి. వీటిని మళ్లీ బాగు చేసుకోవాలంటే ఎకరానికి లక్ష రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి ఉంటుందని వాపోతున్నారు. అసలే పంటలను కోల్పోయి, ఇప్పుడు ఇసుక మేటలు తొలగింపు, కోతకు గురైన పొలాలను చదును చేసుకునేందుకు లక్షల రూపాయలు పెట్టే పరిస్థితి లేని పలువురు రైతులు దిక్కుతోని పరిస్థితుల్లో కొట్టు మిట్టా డుతున్నారు.

### ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

# రూ.1.14 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి సూర్యనారాయణ

### కొత్తగూడెం ఐడీవోసీలో ఘటన...



లంచం తీసుకుంటూ దొరికిపోయిన హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ

**కొత్తగూడెం,సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం ఏసీబీ దాడులు కలకలం రేపాయి. జిల్లా ఉన్నతాధికారి కలెక్టరేట్ ప్రాంగణంలోని తన ఛాంబర్‌లో లంచం స్వీకరిస్తూ పట్టుబడటం సంలచనంగా మారింది. కొత్తగూడెం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న జిల్లా ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ తన కార్యాలయంలో రూ.1.14 లక్షలు లంచం స్వీకరిస్తూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. జిల్లాలో రైతుల కోసం డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు నిర్వహించిన కంపెనీలకు ప్రభుత్వం బిల్లులకు సంబంధించన ఫైల్ క్లియరెన్స్‌కు సంబంధించిన వ్యవహారంలో సూర్యనారాయణ లంచం డిమాండ్ చేశారు. ప్రస్తుత పనులతో పాటు గతంలో మహబూబాబాద్‌లో చేసిన పనులకు సైతం ప్రస్తుతం డిమాండ్ చేశాడు. బిల్లులకు సంబంధించి 2 శాతం లంచంగా రూ.1.14 లక్షలు ఇవ్వాల్సిందిగా కంపెనీ ప్రతినిధులకు తెలిపాడు. లంచం ఇచ్చేందుకు విముఖతతో సదరు కంపెనీ ప్రతినిధులు ఏసీబీని ఆశ్రయించారు. లంచం డబ్బులతో ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులు రంగంలోకి దిగారు. డబ్బులు ఇస్తున్న క్రమంలో రెడ్ హ్యాండెడ్‌గా డీఎస్పిరి రమేష్ పట్టుకొని స్వాధీనం చేసుకున్నాడు. సూర్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. సాక్షాత్తు కలెక్టరేట్‌లో ఏసీబీ దాడులు సంలచనంగా మారాయి.

# సింధుజలాల ఒప్పందం సమీక్ష చేయాల్సిందే

### పాకిస్థాన్‌కు నోటీసులు పంపించిన భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** సింధునదీజలాల ఒప్పందాన్ని పునస్సమీక్షించాలని కోరుతూ భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు నోటీసులు ఇచ్చింది ఈ ఒప్పందంలో సవరణలు అవసరమని, లేనిపక్షంలో భారత్‌కు నష్టం జరుగుతోందన్న వాదనను తెరపైకి తెచ్చింది. 1960లో జరిగిన ఈ ఒప్పందం తూర్పుప్రాంత నదులను భారత్‌కు పశ్చిమప్రాంత నదులనుపాకిస్థాన్‌కు కేటాయించారు. ఈ నదీజలాల వివాదం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. భారత్ తనకు కేటాయించిన జలాలను వినియోగించుకోలేకపోతోంది. కాలానుగతంగా నదీజలాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా సవరణలుచేయాలని భారత్ ఈన నోటీసులో పేర్కొంది. గత ఏడాది జనవరిలో ఒకసారి భారత్ పాకిస్థాన్‌కు నోటీసులు ఇచ్చింది. సింధుజలాల ఒప్పందం ప్రకారం తూర్పుప్రాంతంలో ఉన్న సట్లెజ్, బియాస్, రావి నదులునుంచి వచ్చే జలాలు అంటే 33 మిలియన్ ఏకర్‌ఫీట్ సాలీనా వినియోగించుకోవచ్చు. ఎలాంటి పరిమితులు లేకుండా వినియోగించుకునే అవకాశం ఉంది. ఇక పశ్చిమప్రాంత నదులు సింధు, ఝేలమ్,చేనాబ్ నదులనుంచి వచ్చే 135 మిలియన్ ఏకర్‌ఫీట్ నదీజలాలను పాకిస్థాన్ వినియోగించుకునే విధంగా ఆనాడు ఒప్పందం జరిగింది. ఈఒప్పందంలో భారత్ ఈ నదులపై జలవిద్యుత్‌ప్రాజెక్టులు కూడా నిర్మించుకునే హక్కులు కల్పిస్తోంది. కొన్ని స్పష్టమైన డిజైన్, నిర్వహణ విధానాలతో పశ్చిమప్రాంత నదులపైనా ప్రాజెక్టులు నిర్మించే అధికారం భారత్‌కు కల్పించారు. అయితే పాకిస్థాన్ ఎప్పుడైనా ఈ ప్రాజెక్టుల డిజైన్‌పై అభ్యంతరాలు తెలియజేసుకోవచ్చు. ఈ ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ సింధుజలాలనుంచి 80శాతం జలాలను వినియోగించుకుంది. భారత్ తనకు కేటాయించిన 16.8 కోట్ల యేకర్‌ఫీట్ జలాలనుంచి కేవలం 3.3 కోట్ల ఏకర్‌ఫీట్ జలాలను మాత్రమే వినియోగించుకుంది. ప్రస్తుతం భారత్ తనకు కేటాయించిన జల్లాల్లో 90 శాతం మాత్రమే వినియోగించుకుంది. భారత్‌లోని లడక్, జమ్ముకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఈ సింధుజలాలను వినియోగించుకునే వీలుంది. ఈ రాష్ట్రాలు గంగానది ఉపనది అయిన యమునా నదినుంచి జలాలను తీసుకుంటాయి. ఇక ఇతరత్రా సింధుజలాలపైనే ఆధారపడతాయి. ఎక్కువగా పంజాబ్‌ప్రావిన్స్ పై ఆధారపడాలి. తనకుకటేఆయించిన కోటాను వినియోగించుకునేందుకుగాను, ఒక డ్యామ్‌ను నిర్మించాలని తలపోసినా పాకిస్థాన్ అభ్యంతరాలు చెపుతోంది. దీనివల్ల రెండుదేశాలమధ్య మరింత ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. తుల్బుల్ నేవిగేషన్‌ప్రాజెక్టు ఇందుకు చక్కని ఉదాహరణ. ఊరి ఉగ్రదాడుల తర్వాత భారత ప్రభుత్వం ఈప్రాజెక్టుచేపట్టింది. పాకిస్థాన్ ఈప్రాజెక్టు వుల్లా బ్యారేజిప్రాజెక్టుకు లింకుపెడుతోంది. 1987లో పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తంచేయడంతో అప్పటినుంచి ఈ ప్రాజెక్టు సస్పెన్షన్‌లోనే ఉంది.

# టిల్మన్ గ్లోబల్ హోల్డింగ్స్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చైర్మన్,సీఈవో సంజీవ్ అహుజా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్18:** టిల్మన్ గ్లోబల్ హోల్డింగ్స్ రాష్ట్రంలో డేటా సెంటర్లు,ఈవీ,సెమీకండక్టర్ విభాగాల్లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు హోల్డింగ్స్ చైర్మన్ అండ్ సీఈవో సంజీవ్ అహుజా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సచివాలయంలో బుధవారం కలిశారు.

**సిఎంను కలిసిన ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్**

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ జి.రామేశ్వరరావు కలిశారు. కాలేజ్ ఆవరణలో కన్వెన్షన్ సెంటర్ ప్రారంభోత్సవానికి సిఎంను ఆహ్వానించారు.

# ఆ లెక్కలు బిఆర్ఎస్ ఘనతలే

### ప్రభుత్వం విడుదల చేసిన ఎంఎస్ఎంఇ పాలసీపై మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్18:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల పాలసీపై బిఆర్ఎస్ నేతలు కెటిఆర్,హరీశ్‌రావు విమర్శలు చేశారు. పదేళ్ల కెసిఆర్ పరిపానలో సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధిలో పరుగులు పెట్టిందని కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన,ఎం ఎస్ఎం ఈ అభివృద్ధి బిఆర్ఎస్ సాధించిన విజయాలను తమ ఘనతగా చెప్పుకోవడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వీరిద్దరూ బుధవారం సాయంత్రం ట్వీట్ చేశారు. ఎంఎస్ఎంఈల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా లెక్కలతో సహా వివరించిందని కెటిఆర్ అన్నారు. కెసిఆర్‌పై బురద చల్లాలని తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ లెక్కలు మాత్రం అబద్దాలు చెప్పవని కెటిఆర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తక్కువ చేసి చూపాలని ఎంత ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదని అన్నారు. కెసిఆర్ హయాంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెట్టిందనటానికి కాంగ్రెస్ చెప్పిన లెక్కలే నిదర్శనమన్నారు. గత పదేళ్లలో ఎంఎస్ఎంఈల వృద్ధిరేటు 11 శాతం నుంచి 15శాతం ఉందని ప్రభుత్వమే ఒప్పుకుందని అన్నారు. 2018-2023 మధ్యలో టిఎస్ఐపాస్ ద్వారా పెరిగిన సగటు పెట్టుబడులు 115శాతం ఉందని,జిఎస్డీపీలో ఎంఎస్ఎంఈల వాటాలో 10శాతం వృద్ధి చెందిందని,ఏటా ఎంఎస్ఎంఈల సంఖ్య 15శాతం పెరిగిందన్నారు. ఎంఎస్ఎంఈల కారణంగా ఉపాధి 20శాతం పెరిగిందని, ఎంఎస్ఎంఈల్లో ఎస్సీ,ఎస్టీ మహిళలు 30శాతం ఉద్యోగాలు పొందారని, 2020-2023 మధ్యలో అతి తక్కువ ఎంఎస్ఎంఈలు మూసివేయబడ్డ రాష్ట్రం తెలంగాణ, ఇవి బిఆర్ఎస్ చెబుతున్న లెక్కలు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న లెక్కనేనని కెటిఆర్ చెప్పారు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు అన్నది ఎంత నిజమో... కెసిఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నది అంతే నిజమని కెటిఆర్ అన్నారు. ఇదే విషయాన్ని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వమూ ఒప్పుకోక తప్పదని స్పష్టం చేశారు. కెసిఆర్ పాలనలో ఎంఎస్ఎంఈలు ఎంతో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డా తెలంగాణ రాష్ట్రంలో అనుసరించిన ఐపాస్ లాంటి విధానాలు ఎంఎస్ఎంఈలను దృఢంగా నిలిపాయన్నారు. పెట్టుబడుల్లో 115 శాతం పెరగడంతో దేశంలో అగ్రగామిగా నిలవడమే కాకుండా ఉద్యోగాల కల్పనలో 20శాతం వృద్ధిరేటు సాధించిందన్నారు. తెలంగాణలో ఎస్సీ,ఎస్టీ మహిళలకు 30శాతం ఉద్యోగ అవకాశాలు లభించాయని, ఎంఎస్ఎంఈ రంగంలో స్థిరమైన వృద్ధిని నమోదు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బిఆర్ఎస్ పాలనలో సాధించిన ఘనతను వారి ఖాతాలో వేసుకుంటూ గొప్పలు చొప్పుకుంటున్నారని ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శలు చేశారు.

# 'మత్తువదలరా2'కు మంచి రెస్పాన్స్ వచ్చింది: డైరెక్టర్ రితేష్ రానా



శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియర్స్ థ్రిల్లర్ మత్తువదలరా2. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి, హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. సెప్టెంబరు 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన హిలేరియస్ బ్లాక్ బస్టర్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రితేష్ రానా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు. **మత్తువదలరా2తో పెద్ద హిట్ కొట్టారు. కాంగ్రాట్యులేషన్స్?** థాంక్ యూ. చిరంజీవి, మహేష్ బాబు అప్రిషియేట్ చేయడం ఎలా అనిపించింది. **బెస్ట్ కాంప్లిమెంట్ అంటే ఏం చేప్తారు?** బెస్ట్ కాంప్లిమెంట్ అంటే టీం అంతా హ్యాపీగా ఉంది. అది చాలా సంతోషాన్ని ఇచ్చింది. నెక్స్ట్ చిరంజీవి ట్వీట్ చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. **సీక్వెల్ చేయాలనే ఆలోచన మొదటి నుంచి ఉందా?** సీక్వెల్ చేయాలని చెర్రీగా ఎప్పటి నుంచో అన్నారు. అయితే ఆర్గానిక్‌గా ఓ మంచి ఐడియా వస్తేనే చేయాలి. అలాంటి ఐడియా క్రాక్ చేసి చెర్రీకి, టీంకి చెప్పాను. అది అందరికీ నచ్చింది అన్నారు. **ఖుషి రిఫరెన్స్ తీసుకొని అజయ్ క్యారెక్టర్ చేయాలనే ఐడియా ఎవరిది?** నాదే. ఆ క్యారెక్టర్ గ్రో చూపించాలనేది ఐడియా. ఉన్న మూడు నిమిషాల్లో ఆయన క్యారెక్టర్ ఎస్టాబ్లెస్ చేయాలనుకున్నప్పుడు ఆయన చేసిన పాత సినిమాని వాడాలకున్నాను. అలా చూసిన వెంటనే ఆడియన్స్ కనెక్ట్ అవుతారనేది ఆలోచన. **సత్య చేసిన పదహారేళ్ల వయసు సాంగ్ ముందే ప్లాన్ చేశారా?** అది ఫస్ట్ పార్ట్‌లో తీసింది. అప్పుడు లెంత్ ఎక్కువయిందని కట్ చేశాం. సెకండ్ పార్ట్‌లో మళ్లీ అలాంటి సిట్యువేషన్ వచ్చినప్పుడు అది ప్లేస్ చేశాం. థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నారు. **స్లేవ్ డ్రగ్ కాన్సెప్ట్ ఏమిటి?** స్లేవ్ డ్రగ్‌ని ఒక మెటాఫర్‌లా వాడం. మత్తు అనేది కేవలం నార్కోటిక్స్ నే కాదు. **సింహ, సత్య క్యారెక్టరైజేషన్ గురించి?** బాబు, యేసు ఈక్వెల్ క్యారెక్టరైజేషన్. బాబు లేక పోతే యేసు క్యారెక్టర్ అంతగా పండదు. ఇద్దరూ కాంప్లమెంట్ చేసుకుని యాక్ట్ చేసే క్యారెక్టర్స్ అవి. **చెర్రీ వర్క్ ఎక్స్‌పీరియన్స్ గురించి?** వెరీ హ్యాపీ. ఇప్పటివరకూ అన్నీ సినిమాలు ఆయనతోనేచేశాను. జస్ట్‌లైక్ ఏ ఫాదర్‌ఫిగర్. ఫస్ట్ పార్ట్‌తో పోలిస్తే సెకండ్ పార్ట్‌కి ఎక్కువ బడ్జెట్ అయ్యింది. ఎక్కడ రాజీపడకుండా సినిమాని నిర్మించారు.

# 'రామ్ నగర్ బన్నీ' టీజర్

ఆటిట్యూడ్ స్టార్

చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా రామ్ నగర్ బన్నీ. విస్మయ శ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 4వ తేదీన 'రామ్ నగర్ బన్నీ' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ విస్మయి శ్రీ మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో శైలు క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. చంద్రహాస్‌తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. తను మంచి కో స్టార్. రామ్ నగర్ బన్నీ సినిమా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉంటుంది. మీరంతా అక్టోబర్ 4న మా మూవీని చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ రిచా జోషి మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్ మళయజ, డైరెక్టర్ శ్రీనివాస్‌కి థాంక్స్. లవ్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో మీ అందరినీ ఆకట్టుకునే సినిమా అవుతుంది అన్నారు. హీరోయిన్ అంబికా వాణి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులకు రామ్ నగర్ బన్నీ సినిమాతో పరిచయం కావడం సంతోషంగా ఉంది. అక్టోబర్ 4న మంచి మూవీతో మీ ముందుకు వస్తున్నాం అన్నారు. నటుడు మధునందన్ మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో నటించడం ఒక మంచి ఎక్స్‌పీరియన్స్. ఇందులో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. ప్రభాకర్, దర్శకుడు శ్రీనివాస్‌కి థాంక్స్. చంద్రహాస్‌లో గొప్ప నటుడికి ఉండాల్సిన డెడికేషన్ ఉంది అన్నారు. దర్శకుడు శ్రీనివాస్ మహత్ మాట్లాడుతూ, ప్రభాకర్ నాకు మంచిమిత్రుడు. నా దగ్గర ఉన్న ఒక కథ గురించి తెలిసి ఆయన వింటా అన్నారు. కథ నచ్చడంతో వాళ్ల అబ్బాయి చంద్రహాస్‌తో చేయాలని ముందుకొచ్చాడు. అన్నారు. నిర్మాత మళయజ ప్రభాకర్ మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీసినిమా మీఫ్యామిలీ అందరికీ నచ్చుతుంది. మీ ఇంట్లో ఒకరు సినిమా చూశాక నచ్చితే మిగతా అందరూ చూడండి. ఒక అమ్మగా చెబుతున్నా. మీరంతా మూవీని ఎంజాయ్ చేస్తారు అన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ, నన్ను బుల్లితెర మీద నా సోదరీమణులు ఆదరించారు. కుటుంబ ప్రేక్షకులు చూడడం వల్లే నా సీరియల్స్ సక్సెస్ అయ్యాయి. మా అబ్బాయిని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నప్పుడు నాకున్న ఫ్యామిలీ ఆడియెన్స్‌ను దృష్టిలో పెట్టుకున్నాం. చంద్రహాస్ మొదటి సినిమా సకుటుంబంగా ప్రేక్షకులు చూడాలని అనుకున్నాం. అందుకే మరో రెండు సినిమాలు ఉన్నా, ఈ సినిమానే ఫస్ట్ రిలీజ్ చేస్తున్నాం అన్నారు. హీరో చంద్రహాస్ మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమా టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. నాకు ఇంత మంచి మూవీ చేసే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ శ్రీనివాస్‌కి థాంక్స్. నన్ను స్క్రీన్ మీద బాగా ప్రెజెర్ చేశాడు. ఈ సినిమాకు ప్రతి ఒక్కరం టీమ్ వర్క్ చేశాం. హీరోయిన్స్ అద్భుతంగా నటించారు అన్నారు.



# అక్టోబర్ 31న 'జీబ్రా' రిలీజ్

ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తూ మోషన్ పోస్టర్‌తో రిలీజ్ చేశారు. మూవీ రిలీజ్ డేట్‌ని కూడా అనౌన్స్‌చేశారు. మోషన్ పోస్టర్ సత్యరాజ్, సత్య అక్కల, జెన్నిఫర్ పిసినాటో, సునీల్, ప్రియా భవానీ శంకర్, డాలీ ధనంజయ, సత్యదేవ్‌లని పరిచయం చేసింది.



ప్రతి పాత్రను ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్ ఓ ప్రజెంట్ చేశారు. మోషన్ పోస్టర్ చాలా క్యురియాసిటీని పెంచింది. చివరి ఫ్రేమ్‌లలో మొత్తం నటీనటులు కనిపిస్తున్నారు. మోషన్ పోస్టర్‌లో కాయిన్ తిప్పడం, కరెన్సీ నోట్లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుంచి కారు దూకడం వంటి ఎక్సయిటింగ్ డైనమిక్ ఎలిమెంట్స్ క్రియేటివ్‌గా ప్రజెంట్ చేశారు. రవి బస్రూర్ అందించిన ఇంటెన్స్ గ్రౌండ్ స్కోర్ థ్రిల్‌ని మరింత పెంచింది. ఈ మైండ్ బ్లోయింగ్ మోషన్ పోస్టర్ ద్వారా జీబ్రా అక్టోబరు 31న అన్ని దక్షిణ భారత భాషల్లో హిందీలో థియేటర్లలోకి రానుందని అనౌన్స్ చేశారు. ఈ రిలీజ్ డేట్ ఈ దీపావళి మరింత స్పెషల్ ఉండబోతోందని ప్రామిస్ చేస్తోంది. లక్ ఫేవర్స్ ది బ్రేవ్ అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రానికి సత్య పొన్మార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్. తారాగణం: సత్యదేవ్, డాలీ ధనంజయ, సత్యరాజ్, ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిసినాటో, సత్య అక్కల, సునీల్.

# 'మెకానిక్ రాకీ' నుంచి సాంగ్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హైలీ యాంటిసిపేటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ మెకానిక్ రాకీతో రాబోతున్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరు ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్, ఫస్ట్ గేర్, ఫస్ట్ సింగిల్ ఇలా ప్రతి ప్రమోషనల్ మెటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ సెకండ్ సింగిల్-ఓ పిల్ల సాంగ్‌ని రిలీజ్ చేశారు. ఓ పిల్లా పెప్పీ బీట్స్‌తో ఇన్స్టంట్‌గా లవ్‌లో పడే బ్యూటిఫుల్ నంబర్. ఇటీవలే సరిపోదా శనివారం కోసం బ్లాక్‌బస్టర్ ఆల్బమ్‌ని అందించిన జేక్స్ బెజోయ్ మెకానిక్ రాకీలోని సాంగ్ సిట్యువేషన్‌కి పర్ఫెక్ట్ నంబర్ అందించారు. ఈ పాట రాకీ, ప్రియగా కనిపించిన లీడ్ యాక్టర్స్ లవ్ స్టోరీని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. బి-టెక్ సమయంలో తన ప్రేమను తన అమ్మాయికి ప్రపోజ్ చేసే ఛాన్స్ మిస్ చేసుకునన హీరో మళ్లీ ఆమెతో కలిసే అవకాశం రావడంతో ఆనంద పడతాడు. కృష్ణ చైతన్య రాసిన లిరిక్స్ హీరో లవ్‌పై ఉన్న ఫీలింగ్స్‌ని ప్రజెంట్స్ చేస్తోంది. నకాష్ అజీజ్ ఈ పాటను అద్భుతంగా పాడారు. ఈ పాటలో విశ్వక్ సేన్, మీనాక్షి బ్యూటీఫుల్‌గా కనిపించారు. విజువల్స్ ప్లజెంట్‌గా ఉన్నాయి. శ్రద్ధా శ్రీనాథ్ మరో హీరోయిన్‌గా కనిపిస్తున్న ఈ చిత్రానికి మనోజ్ కటసాని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యా సాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. తారాగణం: విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్, నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘు రామ్.

# 'యుఐది' మూవీ పోస్టర్



కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న మూవీ యుఐది మూవీ. లహరి ఫిల్మ్స్, జి.మనోహరన్ అండ్ వీనస్ ఎంటర్‌టైనర్స్, కెపి శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్‌వచ్చింది. యూనిక్ టీజర్‌తో వీక్షకులను ఫాంటసీ వరల్డ్‌లోకి తీసుకెళ్లారు ఉపేంద్ర. సూపర్ స్టార్ ఉపేంద్రకు బర్త్ డే విషెష్ అందిస్తూ పవర్‌ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. హార్స్ రైడ్ చేస్తూ కనిపించిన ఉపేంద్ర ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ స్పెషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ అక్టోబర్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటి వరకూ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. యూట్యూబ్, సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఉపేంద్ర కెరీర్‌లోనే హైబడ్జెట్ అండ్ క్రేజీ ప్రాజెక్ట్‌గా యుఐది మూవీ గ్రాండ్‌గా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ఇందులో రీష్మా నానయ్య, నిధి సుబ్బయ్య, మురళీ శర్మ అండ్ పి.రవిశంకర్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. కాంతార ఫేమ్ అజనీష్ బి లోక్నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్ శివ కుమార్ జె, సినిమాటోగ్రఫీ హెచ్‌సి వేణుగోపాల్, విఎఫ్ఎక్స్‌ని నిర్మల్ కుమార్ సూపర్ వైజ్ చేస్తున్నారు.

## నభా నటేష్ నయా లుక్



# 'మ్యాడ్ స్క్వేర్' ఫస్ట్ లుక్

యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎప్పుడూ ముందుంటుంది. యువ నటీనటులు, సాంకేతిక నిపుణులతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రూపొందించిన మ్యాడ్ చిత్రం గతేడాది విడుదలైన ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ వినోదాత్మక చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, భారీ బ్లాక్ బస్టర్‌ను సాధించి అందరినీ ఆశ్చర్య పరిచింది. కొన్ని నెలల క్రితం బ్లాక్‌బస్టర్ సినిమా మ్యాడ్‌కి సీక్వెల్‌గా మ్యాడ్ స్క్వేర్‌ని రూపొందిస్తున్నట్లు ప్రకటించిన చిత్ర బృందం, వైభవంగా ప్రారంభ వేడుకను నిర్వహించింది. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా యువత ఈ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైనర్ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో నిర్మాతలు ఒక తీపికబురు చెప్పారు. ఈ చిత్రం నుంచి మొదటి గీతాన్ని సెప్టెంబర్ 20వ తేదీన విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ తీపి కబురుని తెలపడమే కాకుండా, సాంప్రదాయ దుస్తులలో ఉన్న మ్యాడ్ గ్యాంగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది చిత్రం బృందం. ఈ పోస్టర్‌లో వారి వేష ధారణ, శైలి మొదటి భాగానికి భిన్నంగా ఉంది. మ్యాడ్ గ్యాంగ్‌ను సరి కొత్తగా పరిచయం చేస్తున్న ఈ పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. మ్యాడ్ స్క్వేర్ పోస్టర్‌ను చూడగానే మ్యాడ్ అభిమానులు ప్రేమలో పడిపోతారు అనడంలో సందేహం లేదు. మొదటి భాగానికి భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన పాటలన్నీ చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ఇప్పుడు రెండో భాగంలో అంతకుమించిన చార్ట్‌బస్టర్ పాటలు ఉంటాయని నిర్మాతలు వాగ్దానం చేశారు. అందరూ మెచ్చుకునేలా మ్యాడ్ చిత్రాన్ని రూపొందించిన రచయిత, దర్శకుడు కళ్యాణ్ శంకర్. సీక్వెల్‌ను మరింత వినోదాత్మకంగా మలిచే పనిలో ఉన్నారు. మొదటి భాగాన్ని ఇష్టపడిన ప్రతి ఒక్కరూ, రెండో భాగాన్ని మరింత ఇష్టపడతారని నిర్మాతలు ఎంతో నమ్మకంగా చెబుతున్నారు. రెట్టింపు వినోదంతో, రెట్టింపు విజయాన్ని ఖాతాలో వేసుకుంటామని చిత్ర బృందం చెబుతోంది. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవ నాగవంశీ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. మ్యాడ్ కోసం పని చేసిన ప్రతిభ గల సాంకేతిక నిపుణులు మ్యాడ్ స్క్వేర్ కోసం కూడా పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ ఛాయాగ్రహకుడు షామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడవుతాయి.



# 'వీరాంజనేయులు విహారయాత్ర' సక్సెస్ మీట్

నవరస రాయ డా.నరేశ్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్ రోల్స్ నటించిన బ్యూటీఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వీరాంజనేయులు విహారయాత్ర అనురాగ్ పలుట్ల దర్శకత్వం వహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మించారు. సక్సెస్ మీట్‌లో డా.నరేష్ వికె మాట్లాడుతూ, ఈ సినిమా విషయంలో రెండు పెద్ద వాఖ్యలు చేశాను. ఉషాకిరణ్‌కి శ్రీవారికి ప్రేమలేఖ, వీరాంజనేయులు విహారయాత్ర అంత పెద్ద సినిమా అన్నాను. అనురాగ్ వన్ అఫ్ ది బెస్ట్ స్క్రీన్ ప్లే రైటర్ అని చెప్పాను. ఈ రోజు ఈ రెండు మాటలు ప్రూవ్ అయ్యాయి. 200 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌తో సినిమా దూసుకు పోతోంది. బిగ్గెస్ట్ హిట్ ఇది. ఒక గౌరవాన్ని తెచ్చిన సినిమా. ఒక్క ప్రోడక్ట్ జీవితాన్ని మార్చేస్తుంది. ఇది అలాంటి సినిమానే. ఈ సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ. ఇది ప్రేక్షకుల విజయం. ఈ సినిమాలో కీలక నా అదృష్టం అని అన్నారు. డైరెక్టర్ అనురాగ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్స్. నా డైరెక్టర్ టీంకి థాంక్ యూ. డివోపి అంకూర్, ఎడిటర్ నరేష్ మ్యూజిక్ డైరెక్టర్ విక్రం అందరూ వోన్ చేసుకొని పని చేశారు. రవి ఈ సినిమాకి స్టార్టింగ్ పాయింట్. రాగ్ అందరినీ సర్‌ప్రైజ్ చేశాడు. ప్రియ అద్భుతంగా నటించింది అన్నారు. యాక్టర్ రాగ్ మయూర్ మాట్లాడుతూ, ఈ సినిమాని అందరూ వోన్ చేసుకున్నారు. మామూలు ఆడియన్స్ కూడా ఈ సినిమా కోసం రివ్యూలు రాశారు. ఇది ఆర్గానిక్ సక్సెస్. ఇది నాకు పర్సనల్‌గా చాలా కనెక్షన్ ఉన్న సినిమా. వీరు లాంటి మంచి క్యారెక్టర్ ఇచ్చిన అనురాగ్‌కి థాంక్ యూ. మాకు సపోర్ట్ చేసిన నిర్మాతలకు థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ నంద కిషోర్ మాట్లాడుతూ, టీం అందరికీ అభినందనలు. ఇలాంటి మంచి సినిమాలు వస్తున్నప్పుడు ఇంకా మంచి కంటెంట్ చేయాలని స్ఫూర్తి వస్తుంది అన్నారు. డైరెక్టర్ సతీష్ వేగ్నేశ మాట్లాడుతూ, ఈ సినిమా మానవ సంబంధాలయాత్ర. ఇంత మంచి సినిమాని సపోర్ట్ చేసిన వారికి థాంక్ యూజ ఇలా సపోర్ట్ చేస్తే ఇలాంటి సినిమాలు ఎన్నో వస్తాయి అన్నారు. ప్రియా వడ్లమాని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా చాలా పెద్ద హిట్ అయింది. మా సినిమాని సపోర్ట్ చేసిన అందరికీ థాంక్ యూ. ఇందులో చేసిన సరయు క్యారెక్టర్ నాకు చాలా స్పెషల్ అన్నారు. యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.



# పోషకాహారానికి పంచ సూత్రాలు !



మీరు తినే ఆహారమే ఔషధం.. ఆ ఔషధాన్నే ఆహారంగా తీసుకోండి' అన్నారు ప్రాచీన గ్రీకు వైద్యుడు హిపాక్రటీస్. పోషకాలున్న ఆహారంగా తీసుకోండి అన్నారు ప్రాచీన గ్రీకు వైద్యుడు హిపాక్రటీస్. **పోషకాలున్న ఆహారమే తినాలి. అదీ మోతాదులో తింటేనేఏ ఆరోగ్యం...** అన్నది దీని అర్థం కానీ మనమేం చేస్తున్నాం.. ఆ రెస్టరంట్‌లో బిర్యానీ బాగుందనో ఈ హోటల్ కొత్త రకం చేశారనో, ఇన్‌స్టాలో ట్రెండింగ్‌లో ఉందనో లేదా ఈ కాస్తేగా మిగిలింది దాయడమెందుకనో.. ఇలా అన్నీ పొట్టలో వేసేస్తున్నాం. ఫలితమే.. చిన్న వయసులోనే ఊబకాయం, మధుమేహం, హృద్రోగాలు.. వంటి అనారోగ్య సమస్యలు. వీటిని తగ్గించేందుకే.. ఏటా ఫుడ్ అండ్ న్యూట్రిషన్ బోర్డ్ వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన పెంచే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా ఆహారం తీసుకోవడంలో ప్రాథమికంగా పంచ సూత్రాల్ని పాటించాలి అని చెబుతోంది.

✦. రోజూ భోజనంలో పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలూ, పప్పు ధాన్యాలూ పాల ఉత్పత్తులూ.. ఇలా సమతులాహారం ఉండేలా చూసుకోవాలి.

✦. క్యాలరీలు లెక్కించుకోవలి. మహిళలకు రోజువారీ 2000, పురుషులకు 2500 క్యాలరీలు చాలు. చిన్నారులకొస్తే.. 2-3 ఏళ్ల వయసులో (1000), 4-8కి (1200-1400), 9-13 వాళ్లకి (1400-1600), 14-18ల్లో (1800) క్యాలరీలు సరిపోతాయి. అబ్బాయిలైతే మరో రెండు వందల క్యాలరీలు ఎక్కువ ఉండొచ్చు.

✦. ప్రాసెస్ చేసినవి బాగా తగ్గించి ముడి పదార్థాలే వాడాలి. పాలిష్ పట్టిన తెల్ల బియ్యం బదులు దంపుడు బియ్యం లేదా చిరుధాన్యాలు తినాలి. పండ్ల రసాలకన్నా తాజా పండ్లు మేలు. అలాగే లీన్ ప్రొటీన్, వెన్న శాతం తక్కువున్న పాలు, పెరుగు తీసుకోవాలి. వేపుళ్ల కన్నా ఉడికించిన కూరలే తినాలి.

✦. ఉదయం నుంచి నిద్రపోయేవరకూఏ ఎనిమిది గ్లాసుల నీళ్లు తప్పక తాగాలి. దీనివల్ల జీర్ణక్రియ జీవక్రియల పనితీరు మెరుగవుతుంది.

✦ శీతల పానీయాలూ స్వీట్లూ చాలావరకూ తగ్గించి నట్స్‌నీ గింజల్నీ స్నాక్స్‌గా తీసుకోవాలి.

# ఢిల్లీకి అతి పిన్న సిఎం..



ఢిల్లీ రాజకీయాల్లో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తర్వాత ఎక్కువగా వినిపించే పేరు **ఆతిశీ.** తమ నాయకుడు అరెస్టయినా సిఎం తర్వాత సిఎంగా తమ ప్రభుత్వాన్ని, పార్టీని ముందుండి నడిపించారామె. అందుకే 'కేజ్రీవాల్ తర్వాత సిఎం ఎవరు?' అన్న ప్రశ్నకు ఆ రాష్ట్ర శాసన సభా పక్ష నేతలంతా ఆతిశీ వైపే మొగ్గు చూపారు. అలా తాజాగా ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారామె. తద్వారా షీలా దీక్షితన, సుష్మా స్వరాజ్ తర్వాత ఢిల్లీ సిఎం కానున్న మూడో మహిళగా ఘనత సాధించిన ఆమె.. ఆ రాష్ట్రానికి అతి పిన్న ముఖ్యమంత్రి కావడం మరో విశేషం! మరి, ఉన్నత విద్యనభ్యసించినా సేంద్రియ వ్యవసాయంతో మమేకమైన ఆతిశీ.. ఆసలు రాజకీయ రంగ ప్రవేశం ఎలా చేశారు? తెలుసుకుందాం!

**రోడ్స్ స్కాలర్!....** ఆతిశీ మార్లేనా సింగ్.. ఢిల్లీలో పుట్టి పెరిగిన ఆమెది ఉన్నత విద్యావంతుల కుటుంబం. ఆమె తల్లిదండ్రులు త్రిప్తా వాహి, విజయ్ కుమార్ సింగ్.. వీళ్లిద్దరూ ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్లుగా పనిచేశారు. ఇలా తల్లిదండ్రుల స్ఫూర్తితో ఉన్నత విద్యనభ్యసించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఆతిశీ.. చరిత్రలో డిగ్రీ పూర్తిచేశారు. స్కాలర్ షిప్‌తో ఆక్స్‌ఫర్ట్ యూనివరినసటీలో చదువుకున్న ఆమె.. చరిత్రలో తొలి మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. రోడ్స్ స్కాలర్‌గా అదే విశ్వవిదానయలయంలో ఎడ్యుకేషనల్ రీసెర్చ్ విభాగంలో రెండోసారి మాస్టర్స్ పట్టా అందుకున్నారు. పంజాబీ నేపథ్యం ఉన్న తోమర్ రాజు పుత్రుల వంశానికి చెందిన ఆతిశీ.. తనను తన వంశం కంటే పనితోనే అందరూ గుర్తు పెట్టుకోవాలని కోరుకున్నారు. అందుకే తన ఇంటి పేరుతో కంటే ఆతిశీ పేరుతోనే అందరి మధ్యలో ఉండడానికి ఇష్టపడతానంటారామె.

**రైతుగా.. విద్యావేత్తగా....** ఉన్నత విద్యనభ్యసించిన వారెవరైనా.. అందరకు తగ్గ ఉద్యోగం వెతుక్కుని జీవితంలో స్థిరపడాలను కుంటారు.కానీ అలా చేస్తే తనకు మాత్రమే మేలు జరుగుతుందని ఆలోచించిన ఆతిశీ.. నలుగురికీ ఉపయోపడే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలనుకున్నారు. ఈ క్రమంలోనే తన భర్త ప్రవీణ్‌సింగ్‌తో కలిసి మధ్యప్రదేశ్‌లోనిఓ మారుమూల గ్రామంలో సుమారు ఏడేళ్ల పాటు సేంద్రియ వ్యవసాయం చేశారు. మరోవైపు అక్కడి చిన్నారుల్లో చదువు పట్ల ఆసక్తిని పెంచేందుకు పలు విద్యా కార్యక్రమాల్ని రూపొందించారామె. ఇందులో భాగంగానే అక్కడి పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేసిన ఆమె.. ఈ క్రమంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుల్ని తొలిసారి కలిశారు. సమాజ శ్రేయస్సు కోసం ఆమె చేస్తోన్న కృషిని గుర్తించిన ఆ పార్టీ సభ్యులు ఆతిశృలని తమ పార్టీలోకి రావాల్సిందిగా కోరారు. అలా 2013 ఆమె రాజకీయ రంగ ప్రవేశం జరిగింది.

**తిరుగులేని లీడర్‌గా ఎదిగి.....** తాను రాజకీయాల్లోకొచ్చిన తొలి రోజు నుంచే పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేశారు ఆతిశీ. 2013 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ మ్యానిఫెస్టో డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యురాలిగా కీలక పాత్ర పోషించారామె. పార్టీ విధివిధానాల్ని రూపొందించడంలో ముఖ్య భూమిక పోషించిన ఆతిశృ.. ఒక దశలో ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలిగా వ్యవహరించారు. మనీష్ సిసోడియా విద్యా శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు ప్రధాన సలహాదారుగా వ్యవహరించిన ఆమె.. ఆ సమయంలో ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు మార్చడంలో సఫలీకృతురాలయ్యారు. ఈ క్రమంలోనే అక్కడి విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం, నైపుణ్యాల్ని మెరుగుపరి చేందుకు 'హ్యాపీనెస్ కరిక్యులం', ఆంత్రప్రెన్యూర్‌షిప్ మైండ్ సెట్ కరిక్యులం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆతిశీ. అంతేకాదు.. పలు ప్రధాన రాజకీయ పోరాటాల్నీ ముందుండి నడిపించారామె. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా




నిరసనలు, ర్యాలీలు చేసిన ఆమె.. ఢిల్లీ నీటి సంక్షోభం స్వాతి మలివాల్ దాడి కేసుల్లోనూ తన గళాన్ని బలంగా వినిపించారు. ఇలా అడుగడుగునా తనదైన రాజకీయ చతురతను ప్రదర్శించిన ఆమె.. దశాబ్ద కాలంలోనే తిరుగులేని లీడర్‌గా ఎదిగారు.

**ఏకైక మహిళా మంత్రి..** ఢిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోసిస్తూ.. ఆప్ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేసోనతన్న ఆతిశీ.. గతేడాది మార్చిలో ఢిల్లీ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా నియమితు లయ్యారు. దీంతో పాటు ప్రస్తుతం ఆర్థిక, ప్రణాళిక, పిడబ్ల్యూడీ, జల విద్యుత్, ప్రజా సంబంధాలు.. వంటి 14 శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీ కేబినెట్‌లో ఏకైక మహిళా మంత్రిగానూ ఆతిశీ ఘనత సాధించారు. ఇలా కేవలం మంత్రిగానే కాదు.. సిఎం కేజ్రీవాల్ ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయినపనపట్నుంచీ ప్రభుత్వాన్ని పార్టీని ముందుండి నడిపి స్తున్నారామె. ఈ క్రమంఓలనేఇటీవలే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేజ్రీవాల్‌కు బదులుగా జాతీయ జెండాను ఆవిష్కరిం చేందుకు పార్టీ ఆమెను ఎంచుకోవడం ఆమె ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది. అలాగే ఈ ఏడాది ఏప్రిల్, జూన్ మధ్యకాలంలో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆప్ ఎన్నికల ప్రచారానికి ఆతిశీనే నాయకత్వం వహించారు. ఇక అదే నెలలో ఢిల్లీకి నీటి కేటాయింపుల విషయంలో హరియాణా ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ నిరవధిక నిరాహార దీక్ష చేసిన ఆతిశీ. ఒకానొక దశలో ఆరోగ్యం క్షీణించి ఆస్పత్రిలోనూ చేరారు.

**అతి పిన్న సిఎం...** కేజ్రీవాల్ జైల్లో ఉన్నప్పుడు ఇలా పార్టీ ప్రధాన ప్రతినిధిగా మారిన ఆతిశీ.. ఎంతోమంది ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. అయితే ఇటీవలే మధ్యంతర బెయిల్ మీద జైలు నుంచి విడుదలైన కేజ్రీవాల్ తాజాగా తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దాంతో ఆ తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్న విషయంలో పార్టీ నేతలు, శాసనసభా పక్ష నేతలంతా ఆతిశీ వైపే మొగ్గు చేపారు. ఫలితంగా ఆమె ఢిల్లీకి కాబోయే ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. ప్రస్తుతం 43 ఏళ్లున్న ఆమె.. ఈ రాష్ట్ర అతి పిన్న సిఎంగా గుర్తింపు సంపాదించుకోనున్నారు. ఇక షీలా దీక్షిత్, సుష్మా స్వరాజ్ తర్వాత మూడో మహిళా ముఖ్యమంత్రిగా బాధ్యతలు అందుకోనున్నారు.

# రాజసం నిండిన నగలు



పాతనీరు పోయి కొత్తనీరు రావడం.. మరి దేనికైనా ఈ మాట నప్పుతుందేమో కానీ.. నగలకు మాత్రం కాదు. కాబట్టే.. దశాబ్దాలు, శతాబ్దాల కాలం నాటివీ మగువ మనసుల్ని ఇట్టే ఆకట్టుకుంటాయి. కుందన్లనే చూడండి. ఈనాటివా అవి? దాదాపు 2500 ఏళ్ల నాటివి. దేశంలో అత్యంత పురాతన నగలుగానూ వీటికి పేరు. మొగల్స్, రాజ్‌పుత్ మహారాణులు మాత్రమే ధరించిన వీటిని ఈ తరం అమ్మాయిలూ తెగ మెచ్చేస్తున్నారు. బంగారం, కుందన్లు, రూబీ, ఎమరాల్డ్.. ఇంకా ఇతర ప్రీషియస్, సెమీ ప్రీషియస్ రాళ్లతో తీర్చిదిద్దడం అంత సులువేమీ కాదు. బాగానైపుణ్యం ఉన్నవారే తీర్చిదిద్దగలరు. అందుకే ఈ నగల్నీ అందమైన కళాకృతులుగానే చెబుతారంతా. ఇంతటి చూడముచ్చటైన నగలు అందాన్ని మరింత పెంచుతోంటే ఎవరు మాత్రం కావాలనుకోకు? తగ్గట్టే డిజైనర్లూ అమ్మాయిల మనసెరిగి ఆధునికతను జోడించేస్తున్నారు. కాబట్టే ఏరి కోరి ఎంచుకుంటున్నారు. కాస్త భారీ జుంకీలు ముత్యాలు, పూసల దండలతో జోడించిన అందమైన లాకెట్. సెట్ చేసుకుని మురిసిపోతున్నారు. అలాంటివే ఇవన్నీ. రంగురంగుల కుందన్లు, రాళ్లు.. అంతే అందమైన ముత్యాలు, పూసలతో కలిసి 'వారెవ్వా' అనిపించడంలేదూ? ఇంకేం.. మీ ఇంటి యువరాణి దర్పాన్ని మరింత పెంచడానికి రాజసం నిండిన కుందన్ నగలు తెచ్చేయండి మరి. బంగారంతోనే కాదు వెండితో చేసి, బంగారు కోటింగ్ వేసినవీ దొరుకుతున్నాయి. బడ్జెట్‌కు తగ్గవి ఎంచుకోవడమే మీ వంతిక!





## కదిలొచ్చారు కాలేజీ అమ్మాయిలు !



ఆపదలు చెప్పిరావు.. ఆ సమయంలో వచ్చే కష్టా నష్టాల బారిన పడ్డవారికి అండగా నిలవలేక పోతే మానవత్వానికి అర్థమేముంది.. అందుకే, మేం స్పందించాం. బాధితుల కడుపులు నింపాలను కున్నాం అంటున్నారు భీమవరం శ్రీవిష్ణు మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి నరుల బృందం.

బుడమేరు ఉగ్రరూపానికి బెజవాడ బెంబేలెత్తిపోయింది. ఊహించని ఉత్పాతంలా నగరాన్ని వదర చుట్టేయడంతో లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఎలాగోలా ప్రాణాలైతే దక్కించుకున్నారు. కానీ, వారి బాధను కొంతైనా తీర్చాలనుకున్నారీ విద్యార్థినులు. అదే సమయంలో జిల్లా కలెక్టర్ నాగరాణి ఆహార పంపిణీకి చేయూతనందించమని పిలుపునివ్వడంతో గత నాలుగు రోజులుగా 26 మంది యువతులు బృందాలుగా ఏర్పడి సేవలో పాల్గొన్నారు. ఇలా ఇప్పటివరకూ 18 వేల ఆహార పొట్లాలు, 10 వేల రస్కుల ప్యాకెట్లు, 4500 రొట్టెలు ప్యాక్ చేసి పంపించారు. విద్యాసంస్థల ఆవరణలోని బేకరీలోనే అవసరమైన రొట్టెలనూ తయారుచేశారు. భవిష్యత్తు లోనూ మరికొన్ని కార్యక్రమాలు చేయడానికి సమాయత్తమవుతున్నారు.

## చెలి చిట్కా

★ గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటి మిశ్రమాల్ని పెదవులకురాసి పావుగంట తర్వాత కడుగుకోవాలి, పగుళ్ళు తగ్గుతాయి.

★ పెదిమలు పగిలితే వెన్నపూసగాని, నెయ్యిగాని రాస్తే పెదిమలు పగలడం తగ్గుతుంది.

# మీ భర్తకు చికిత్స అవసరం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: నా భర్త వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలి అనిపిస్తోంది. పదేళ్ళ కూతురు ఒంటరిదైపోతుందన్న భయంతో చావలేక పోతున్నాను. నాతోపాటు నాకూతురికి అంత విషం ఇచ్చి ఇద్దరం చనిపోతే మనసుకు శాంతికలుగుతుందని అనిపిస్తుంది. అయితే మరొకరి ప్రాణం తీయడం పాపమే కాకుండా నేరం అన్న భావన కలుగుతోంది దీనితో చావలేక బ్రతకలేక చస్తూ బ్రతుకుతున్నాను. ఈ మానసిక సంఘర్షణ వల్ల నిద్ర పట్టడంలేదు. వారంలో కనీసం ఐదురోజులు విపరీతమైన తలనొప్పితో బాధపడుతున్నాను. తినడం కూడ బాగా తగ్గించివేశాను. ఈ ఆరు నెలల్లో 10 కిలోల బరువు తగ్గాను. నా వయసు 35 సంవత్సరాలు. ఇంటర్ వరకు చదువుకున్నాను. నా భర్త ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. నెలకు 15 వేలు జీతం వస్తుంది. ఆయన వయస్సు 37 సంవత్సరాలు.



రోజు తాగి ఇంటికి వస్తారు. ఇంట్లో నానా గొడవ చేస్తారు. బూతులు తిట్టడం, కొట్టడం అల వాటుగా మార్చు కున్నారు. నెలాఖరు నాటికి వచ్చిన జీతంలో సగం అప్పుల వారికి ఇచ్చేస్తారు. ఐదు నుంచి ఏడు వేలు జీతిలో పెడతారు. ఆయన సంపాదన సరిపోనందున నేను ఇంట్లోనే ఒక కంపెనీ వారి బీడిలు చుట్టి ఐదారు వేలు సంపాదిస్తాను. అయినా బతుకు భారంగా ఉండి. నా భర్తను మార్చుకునే మార్గం చెప్పండి.

- ఒక సోదరి, గూడూరు.

జవాబు : అమ్మా మీ ఆవేదన అర్థం అయ్యింది. మన దేశంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలలో చాలా మంది మీలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. చాలీ చాలని జీతాలతో బతకడం కష్టం అయినప్పటికి తాగుడు వ్యసనాలవల్ల చాల కుటుంబాలు చితికిపోతున్నాయి. దీనివల్ల మనశ్శాంతి కరువు అవుతున్నది పిల్లల భవిష్యత్తు కూడా పాడవుతోంది. ఉన్నత స్థాయి కుటుంబాలలోను ఇలాంటి వారు కొందరు ఉంటారు. లక్షల్లో జీతం వస్తున్నా భార్యా పిల్లలను సుఖపెట్టలేని వ్యసనపరులు ఉన్నారు. అయితే ఇలాంటి వారిని మార్చడానికి శాస్త్రీయంగా ప్రయత్నించడం మాని, బాధపడటంలో అర్థంలేదు. కౌన్సెలింగ్, డీ-అడిక్షన్ చికిత్స ద్వారా ప్రవర్తనను మార్చి వ్యసనాలను దూరం చేయవచ్చు. మీ వారిని ఒప్పించి చికిత్స చేయించండి. అవసరం అయితే పెద్దల సలహా, సహాకరం తీసుకోండి. అంతే తప్ప ఆత్మహత్య పరిష్కారం కాదని గుర్తించండి. నిత్యం గొడవలు పడుతూ బ్రతకడం కంటే సర్దుబాటు, సహనం అలవర్చుకుని భర్తను మార్చుకోవడం మంచిది. వ్యసనం కూడా ఒక మానసిక సమస్య అన్నది గుర్తించి మీ భర్తకు చికిత్స చేయించండి.

వ్యథ

# నువ్వుల చిక్కీ



**కావలసినవి:** నువ్వులు-కప్పు, బెల్లం-ముప్పావు కప్పు, చక్కెర, చక్కెరపొడి, ఎండు కొబ్బరి తురుము-పావు కప్పు చొప్పున, ఇలాచీ పొడి,శొంఠి పొడి-పావు చెంచా చొప్పున.

**తయారీ :** నువ్వులను రెండు గంటలు నానబెట్టుకోవాలి. ఆ తర్వాత నీళ్లు ఒంపేసి కడాయిలో వేసి చిన్న మంటపై దోరగా తడి పూర్తిగా పోయి పొడి పొడిగా అయ్యేవరకు చాలా సేపు వేయించాలి. వీటిని వేరొక మూతలోకి తీసుకుని చల్లార్చాలి. నువ్వులు వేయించిన పాత్రలోనే బెల్లం, చక్కెర వేసి కొన్ని నీళ్లు పోసి ముదురు పాకం తయారుచేసుకోవాలి. ఇందులో శొంఠి, ఇలాచీ పొడులు, ఎండుకొబ్బరి తురుము వేసి ఓ సారి కలిపిన తర్వాత పొయ్యి కట్టేయాలి. ఇందులో వేయించిన నువ్వులను వేసి బాగా కలపాలి. ఆ తర్వాత చదునైన చెక్కపై చక్కెర పొడి చల్లి, దానిపై తయారుచేసి పెట్టుకున్న బెల్లం, నువ్వుల మిశ్రమం వేసి చపాతీ కర్రతో చదునుగా చేసుకోవాలి. దీనిపై కొంచెం కొబ్బరి తురుము వేసి కాస్త వేడిగా ఉన్నప్పుడే నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కోసుకోవాలి.

# తప్పులు క్షమింపుము..

ఆధ్యాత్మికం



భక్తికి కొలతలు లేవు. భక్తుడు దైనిందిన జీవనంలో గాని, ప్రత్యేక సమయంలోగాని తన కోసంగాని, ఇతరుల కోసంగాని, దైవ సహాయం అర్థిస్తాడు జరుగుతుంది. ఆ దైవము కారణము ఏదైనా సరే, భక్తుని కోరికనుగాని, అభీష్టమునుగాని, సంకల్పమునుగాని నెరవేర్చుటకు సిద్ధపడతాడు. ఆహారము లభించక, శిష్యులతోపాటు పస్తులుండిన వ్యాసునకు ఆగ్రహము కలుగుట కూడ తగదన్నవి మన పురాణములు, ఇక ప్రత్యేక్ష దైవమైన సాయి విషయము అందులకు భిన్నముగా ఉండునా? ఉండదా?భాస్కర మగథి, ఆయన భార్య ఇరువురు సాయి భక్తులే. ప్రతి గురువారం ఒక పూలమాలను బాబాకు అర్పించిమరునాడు భార్యాభర్తలు ఇరువురు ఆ పూలమాలను చౌపాతి వద్ద గల సముద్రములో కలిపే వారు. ఆ రోజు మే 7, 1986, భార్యా భర్తలిరువురు మామూలుగా మాట్లాడుకొనుచుండగా ఆ మాటలు భక్తి వైపు మళ్లినవి. ఇక నుండి మీరు సాయిబాబా పూజ మానివేయండి. ఆయన మనకు ఏమి చేసినాడు? మనము ధనికులముగాము అని ఆయన భార్య అన్నది. ఇంకను ఆమెకు కోపము హెచ్చినది. సాయి పటము, ఆరతుల, స్థవనమంజరి పుస్తకములను, పూలమాలను సంచిలో పెట్టుకొని భర్తతో కలిసి చౌపాతి దగ్గర్ను సముద్రములో పారవేసినది. ఇంకను సంచిలో పుస్తకములు, పూవులు ఉన్నవేమోన్న అనుమానముతో సంచిని బోర్లించినది సముద్రములోనికి. ఇక ఆ భార్యాభర్తలు ఇంటికి చేరారు. భాస్కర మగథి మనసులోనే సాయిని ప్రార్థించుకున్నాడు. తరువాత శుక్రవారము నాడు భాస్కర మగథి ఆ సంచీని ఒకసారి తెమ్మన్నాడు. భార్య తెస్తున్నాను అని జవాబిచ్చింది. వెంటనే ఆమె కెవ్వున కేక వేసింది. ఆమె వద్దకు భర్తపోగా, ఆమె ఆ సంచిని చూపినది. ఆ సంచిలో సముద్రములో పారవేసిన సాయి పటము. ఆరతుల, స్థవనమంజరి పుస్తకములు, పూలమాల మొదలైనవి ఉన్నాయి. ఆమెకు సాయి మహత్తు తెలిసినది క్షమింపుమని భర్తని కోరినది. క్షమించు వాడు సాయియే అనినాడు భార్యతో. ఆ భార్యాభర్తలు సాయిని క్షమింపుమని కోరిన, ఆ సిద్ధ పురుషుడు అందుకు సిద్ధమే !

- యం.పి.సాయినాథ్

# కావాలనే నగాల్ గైర్హాజర్

## అఖిల భారత టెన్నిస్ సంఘం ఆరోపణ

**ఢిల్లీ:** భారత్ సింగిల్స్ స్టార్ సుమిత్ నగాల్ ఉద్దేశపూర్వకంగానే వరుసగా డేవిస కప్ పోటీలకుగైర్హాజరవుతున్నాడని అఖిలభారత్ టెన్నిస్ సంఘం (ఐటా) ఆరోపించింది. గాయాలు, ఇతరత్రా కారణాలతో ఈ ఏడాది నగాల్ పాకిస్థాన్, స్వీడెన్‌లోతో జరిగిన డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్-1 టైలకు దూరంగా ఉన్నాడు. ఇటీవల స్టాక్ హోమ్‌లో జరిగిన పోరులో భారత్ 0-4తో స్వీడన్ చేతిలో చిత్తుగా ఓడింది. సుమిత్, యూకీ బంబ్రీ లాంటి స్టార్ ఆటగాళ్లు బరిలోకి దిగితే కచ్చితంగా ఫలితాలు మరోలా ఉండేవని అఖిల భారత్‌టెన్నిస్ సంఘం కార్యదర్శి అనిల్ ధూపర్ తెలిపారు. స్టాక్‌హోమ్‌కు వెళ్లిన భారత్ జట్టులో ఒక్క రామ్‌కుమార్ రామనాథన్ మాత్రమే అనుభవజ్ఞుడు ఉన్నాడని, డబుల్స్ స్పెషలిస్టు శ్రీరామ్ బాలాజీని సింగిల్స్‌లో ఆడించామని వివరించారు. ఆర్యన్ షా, సిద్దార్థ్ విశ్వకర్మ అరంగేట్రం చేసిన ఆటగాళ్లని, అందువల్లే భారత్ చిత్తుగా ఓడిందని వెల్లడించారు. వెన్ను గాయాన్ని కారణంగా చూపించిన నగాల్ అదే సమయంలో చైనాలో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టోర్నమెంట్ ఆడుతున్నాడని అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా ముకుంద్ శశికుమార్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని పేర్కొన్నారు.



# కరీబియన్ లీగ్‌లో ప్లే ఆఫ్స్‌కు రాయల్స్ క్వాలిఫై

## సెయింట్ కిట్స్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో బార్బడోస్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయింది. ఈ సీజనులో ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయిన తొలి జట్టు రాయల్స్ కావడం విశేషం. బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్స్ సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పేట్రియాట్స్ బ్యాటర్ రకీమ్ కార్న్‌వాల్ (4-0-16-5), నవీన్ ఉల్ హక్ (4-0-21-3), ఒబెడ్ మెక్‌కాయ్ (2.1-0-11-2) ధాటికి 19.1 ఓవర్లలోనే 110 పరుగులకే కుప్పకూలింది. పేట్రియాట్స్ ఇన్నింగ్స్‌లో ఆండ్రీ ఫ్లెచర్ 32 పరుగులు, జాషువ డసిల్వ 25 పరుగులు, అన్రిచ్ నోర్జే 22 పరుగులు, హసరంగ 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిఇలోకి దిగిన రాయల్స్ 11.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఆడుతూపాడుతూ విజయ తీరాలకు చేరింది. క్వింటన్ డికాక్ 59 పరుగులతో నాటౌట్‌గా అర్ధ సెంచరీ చేసి రాణించాడు. ఈ సీజనులో డికాక్‌కు ఇది మూడో ఫిఫ్టి ప్లస్ స్కోరు. డికాక్ గత మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. పాయింట్ల పట్టిక విషయానికి వస్తే ఈ సీజనులో రాయల్స్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఇప్పటి వరకూ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిలో విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ ఈ సీజనులో పేలవ ప్రదర్శనలు కనపరుస్తూ పాయింట్ల పట్టికలో చివరి స్థానానికి పరిమితమైంది. ఆ జట్టు ఇప్పటి వరకూ ఆడిఇన ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క దాంట్లో మాత్రమే విజయం సాధించింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో సెయింట్ లూసియా కింగ్స్ రెండో స్థానంలో, గయానా అమెజాన్ వారియర్స్ మూడు, ట్రినిబాగో నైట్ రైడర్స్ నాల్గవ, ఆంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్ ఐదో స్థానంలో ఉన్నాయి.

## మహిళల ఫుట్‌బాల్ కొత్త హెడ్ కోచ్‌గా కశ్యప్



**ఢిల్లీ:** భారత్ సీనియర్ మహిళల ఫుట్‌బాల్ జట్టుకు కొత్త హెడ్ కోచ్ వచ్చాడు. భారత్ మాజీ ఫుట్‌బాలర్ సంతోష్ కశ్యప్‌ను హెడ్ కోచ్‌గా నియమిస్తూ ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) నిర్ణయం తీసుకుంది. పీవీ ప్రియ అసిస్టెంట్ కోచ్‌గా, రఘువీర్ ప్రవీణ్ గోల్ కీపర్ కోచ్‌గా ఉండనున్నారు. నేపాల్‌లో అక్టోబరు నెలలో జరిగే శాఫ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ కశ్యప్‌కు తొలి పరీక్ష కానుంది. ఈ టోర్నీ కోసం 29 మందితో కూడిన భారత్ జట్టు ఈ నెల 20వ తేదీ నుండి గోవాలో ట్రైనింగ్ క్యాంప్‌లో పాల్గొంటుంది. కశ్యప్‌కు దాదాపు 10 ఏళ్ల కోచింగ్ అనుభవం ఉంది. జాతీయజట్టుకు కోచింగ్‌ఇవ్వడం ఎప్పుడూగౌరవమేనని, ఈ సారి శాఫ్ ఛాంపియన్ షిప్ టైటిల్‌ను తిరిగి దక్కించుకుంటామని కశ్యప్ ఈ సందర్భంగా తెలిపాడు.

## అవార్డుల రేసులో భారత్ హాకీస్టార్లు



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక అవార్డుల రేసులో భారత్ పురుషుల హాకీ స్టార్లు అర్హత సాధించారు. భారత్ దిగ్గజం, మాజీ గోల్‌కీపర్ పిఆర్ శ్రీజేశ్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) స్టార్స్ అవార్డుల రేసులో నిలిచారు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య విడుదల చేసిన తుది జాబితాలో భారత్ పురుషుల జట్టు నుండి వీరిద్దరు మాత్రమే నామినేట్ అయ్యారు. ఇక మహిళల జట్టులో ఏ ఒక్కరూ రేసులో నిలవలేకపోయారు. కాగా ఇటీవల ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్ జట్టు కాంస్యం గెలవడంలో హర్మన్ ప్రీత్‌తో పాటు, గోల్‌కీపర్ శ్రీజేశ్‌లు కీలక పాత్ర పోషించిన నేపధ్యంలో ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ కేటగిరీలో హర్మన్‌తో పాటు, నెదర్లాండ్స్‌కు చెందిన బ్రింక్‌మన్, జోఫ్ డిమోల్, జర్మనీకి చెందిన ముల్లర్, ఇంగ్లండ్‌కు చెందిన వాలెస్ నామినేట్ అయ్యారు. ఇక బెస్ట్ గోల్‌కీపర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కోసం శ్రీజేశ్‌తో పాటు, నెదర్లాండ్స్‌కు చెందిన పిర్మన్ బ్లాక్, స్పెయిన్‌కు చెందిన కాల్‌జడో, జర్మనీకి చెందిన డేన్‌బర్గ్, అర్జెంటీనాకు చెందిన శాంటియగో పోటీ పడుతున్నారు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య నియమించిన నిపుణుల ప్యానెల్ వీరిని తుది జాబితాకు ఎంపిక చేసింది. ఈ ప్యానెల్‌లో పలువురు ప్లేయర్లు, కోచ్‌లు, వివిధ దేశాలకు చెందిన సమాఖ్యలోని సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు. కాగా అక్టోబరు నెల 11 వరకూ జరిగే ఓటింగ్‌లో పోల్ అయిన ఓట్ల శాతంతో విజేతలను ప్రకటిస్తారు.

# మారిన మహిళల టి-20 వరల్డ్ కప్ షెడ్యూల్

## భారత్-పాక్ మధ్య 6న హై ఓల్టేజ్ మ్యాచ్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మహిళల టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. అక్టోబరు 3 నుండి ప్రారంభం కానున్న ఈ మహిళల టీ 20 వరల్డ్ కప్‌కు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం ప్రకటించింది. ఈ మహిళల వరల్డ్ కప్ టోర్నమెంట్ అక్టోబరు 20వ తేదీ వరకూ జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొంటుండగా, 23 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఇవి కాకుండా సెమీ ఫైనల్స్, ఫైనల్స్ కోసం రిఇజర్వ్ డే కూడా ఉంచారు. వాస్తవానికి మహిళల టీ20 ప్రపంచ కప్‌ను తొలుత బంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సి ఉంది. కానీ అక్క రాజకీయ పరిణామాలు, అనంతరం చోటు చేసుకున్న ఘర్షణల నేపధ్యంలో ఈ టీ20 ప్రపంచ కప్ టోర్నీ మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మార్చారు. అయితే ఈ టోర్నమెంట్‌కు మాత్రం ఆతిథ్య దేశంగా బంగ్లాదేశ్ కొనసాగనుంది. ఈ టోర్నమెంట్‌లోని మ్యాచ్‌లు షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. అలాగే అక్టోబరు 3 నుండి ప్రారంభమయ్యే టోర్నమెంట్ తొలి మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో బాంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్ల మధ్య జరుగనుంది. టీమిండియా షెడ్యూల్‌ను పరిశీలిస్తే హర్మన్ ప్రీత్ కర్ నేతృత్వంలోని భారత్ మహిళా క్రికెట్ జట్టు అక్టోబరు 4వ తేదీన న్యూజిలాండ్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత అక్టోబరు 6వ తేదీన భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే 10 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎ లో ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు ఉండగా, గ్రూప్ బి లో ఆతిథ్య బంగ్లాదేశ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, స్కాట్లాండ్ జట్లు ఉన్నాయి. ఈ రెండు గ్రూప్‌ల్లో ఏదైనా మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. సెమీ ఫైనల్స్‌లో గెలిచిన జట్లు ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.





### మ్యాచ్‌ల వివరాలు

ఇక మ్యాచ్‌ల విషయానికి వస్తే అక్టోబరు 3న ఫస్ట్ మ్యాచ్ షార్జా స్టేడియంలో మధ్యాహ్నం 3.30కు బంగ్లాదేశ్-స్కాట్లాండ్ జట్లు తలపడనున్నాయి. అదే రోజు అదే స్టేడియంలో రాత్రి 7.30కు పాకిస్థాన్-శ్రీలంక మధ్య, 4న 3.30కు దుబాయ్‌లో దక్షిణాఫ్రికా-వెస్టిండీస్, 7.30కు ఇండియా-న్యూజిలాండ్, 5న షార్జాలో .30కు బంగ్లాదేశ్-ఇంగ్లండ్, 7.70 ఆస్ట్రేలియా-శ్రీలంక, 6న దుబాయ్‌లో 3.30కు భారత్-పాకిస్థాన్, 7.30కు వెస్టిండీస్-స్కాట్లాండ్, 7న షార్జాలో 7.30కు ఇంగ్లండ్-దక్షిణాఫ్రికా, 8న షార్జాలో 7.30కు ఆస్ట్రేలియా-న్యూజిలాండ్, 9న దుబాయ్‌లో 3.30కు దక్షిణాఫ్రికా-స్కాట్లాండ్, 7.30కు భారత్-శ్రీలంక, 10న షార్జాలో 7.30కు బంగ్లాదేశ్-వెస్టిండీస్, 11న దుబాయ్‌లో 7.30కు ఆస్ట్రేలియా-పాకిస్థాన్, 12న షార్జాలో 3.30కు న్యూజిలాండ్-శ్రీలంక, 7.30కు దుబాయ్‌లో బంగ్లాదేశ్-దక్షిణాఫ్రికా, 13న షార్జాలో 3.30కు ఇంగ్లండ్-స్కాట్లాండ్, 7.30కు ఇండియా-ఆస్ట్రేలియా, 14న దుబాయ్‌లో 7.30కు పాకిస్థాన్-న్యూజిలాండ్, 15న దుబాయ్‌లో 7.30కు ఇంగ్లండ్-వెస్టిండీస్ మధ్య గ్రూప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక 17న దుబాయ్‌లో రాత్రి 7.30కు సెమీఫైనల్-1, 18న షార్జాలో రాత్రి 7.30కు సెమీఫైనల్స్-2, 20న దుబాయ్‌లో రాత్రి 7.30కు ఫైనల్ మ్యాచ్ జరగనున్నాయి.

# వాణిజ్యం


# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. వడ్డీరేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తం కావడంతో సూచీలు ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత పెట్టుబడులు పెరగడంతో సూచీలు సరికొత్త గరిష్టాలకు చేరాయి. అయితే మధ్యాహ్నం నుంచి ఐటి, ఎనర్జీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 83,037.13 పాయింట్ల వద్ద స్వల్ప లాభంతో ప్రారంభమైంది. కాసేపట్లోనే సూచీలు రాణించడంతో సరికొత్త గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో చివరకు నష్టాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 83,326.38 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 131.43 పాయింట్ల నష్టంతో 82,948.23 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 25,482.20 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 41 పాయింట్లు కోల్పోయి 25,377.55 పాయింట్ల వద్ద నిలిచింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతిసుజుకి, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్‌వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ పిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.66 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2,598.80డాలర్ల వద్ద ట్రేడయింది.



## ఆగస్టులో రెట్టింపు పెరిగిన బంగారం దిగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** కస్టమ్స్ డ్యూటీఓ భారీగా కోత విధించడం, పండుగ సీజన్ మొదలైన నేపథ్యంలో డిమాండ్ పెరగడంతో ఆగస్టులో బంగారం దిగుమతులు రికార్డు స్థాయిలో పెరిగాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత నెలలో 10.06 బిలియన్ డాలర్ల విలువైన బంగారం దిగుమతులు నమోదయ్యాయి. గతేడాది ఆగస్టులో దిగుమతి అయిన 4.83 బిలియన్ డాలర్ల కంటే ఇది రెట్టింపు. బంగారం దిగుమతులపై మాట్లాడిన వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్‌వాల్, బంగారంపై సుంకం రేట్లను భారీగా తగ్గించామని, దానివల్ల స్మగ్లింగ్, ఇతర కార్యకలాపాలు తగ్గుతాయని చెప్పారు. బడ్జెట్‌లో సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి ప్రభుత్వం తగ్గించింది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా పండుగ సీజన్ మొదలవడంతో ఆభరణాల వ్యాపారులు నిల్వ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఏప్రిల్-జులై మధ్యకాలంలో దేశ కరెంట్ ఖాతా లోటుపై ప్రభావం చూపే భారత బంగారం దిగుమతులు 4.23 శాతం తగ్గి 12.64బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. అగ్రస్థానంలో చైనా ఉంది. భారత్ దిగుమతి



చేసుకునే మొత్తం బంగారంలో 40 శాతం స్విట్జర్లాండ్ నుంచే వస్తుంది.

## యాక్సెంచర్ ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్

**ముంబై, సెప్టెంబరు 18:** ప్రమోషన్‌ల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులకు ప్రముఖ కన్సల్టింగ్, ఐటి సంస్థ యాక్సెంచర్ చేదు వార్త చెప్పింది. కన్సల్టెన్సీ రంగంలో కొనసాగుతున్న సవాళ్లను సూచిస్తూ యాక్సెంచర్ తన ప్రమోషన్ సైకిల్‌లో గణనీయమైన మార్పును ప్రకటించింది. పదోన్నతుల ప్రక్రియను ఆరు నెలలు ఆలస్యం చేసింది. యాక్సెంచర్‌లో ప్రమోషన్లు ఆనవాయితీ ప్రకారం డిసెంబర్‌లో చేపడతారు. కానీ బ్లూమ్‌బెర్గ్ ద్వారా పొందిన అంతర్గత కంపెనీ సందేశం ప్రకారం, ప్రమోషన్‌లు ఇప్పుడు వచ్చే జూన్‌లో జరుగుతాయి. కార్పొరేట్ వ్యయం, స్థూల ఆర్థిక అస్థిరత కఠినతరం కావడం వంటి వాటితో ఆర్థిక అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో కంపెనీ ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. క్లయింట్ వ్యూహాలు, డిమాండ్ స్థాయిలకు అనుగుణంగా కంపెనీ విజిబులిటీకి కొత్త ప్రమోషన్ షెడ్యూల్ సరిగ్గా సరిపోతుందని కంపెనీ ప్రతినిధి ధ్రువీకరించారు. ఎందుకంటే ఇవి సాధారణంగా సంవత్సరం మధ్య నాటికి స్పష్టంగా తెలుస్తాయి. ఈ వాస్తల తర్వాత యాక్సెంచర్ స్టాక్ దాదాపు 5శాతం క్షీణతను చూసింది.



## రుణాలు తగ్గించుకున్న రిలయన్స్ ఇన్‌ఫ్రా..

**ముంబై, సెప్టెంబరు 18:** అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ స్టాండెలోన్ రుణాలను భారీగా తగ్గించుకుంది. మొత్తం రుణాలను రూ.3,831 కోట్ల నుంచి రూ.475 కోట్లకు తగ్గించుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. బిఎస్ఇలో 7శాతం పెరిగి రూ.252.15 వద్ద గరిష్టానికి చేరింది. బకాయిలు తగ్గించుకున్న తర్వాత రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ నికర విలువ రూ.9,041 కోట్లుగా ఉందని కంపెనీ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్చన్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంకు, యూనియన్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతల బకాయిలు క్లియర్ చేసినట్లు రిలయన్స్ ఇన్‌ఫ్రా స్పష్టం చేసింది. దీంతో తన స్టాండెలోన్ మొత్తం రుణాు 87శాతం తగ్గి రూ.475 కోట్లకు చేరాయి.



## విండ్‌ఫాల్ టాక్స్ రద్దు..

**ముంబై, సెప్టెంబర్ 18:** కేంద్ర ప్రభుత్వం ముడి చమురుపై విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ పన్ను తొలగింపు నిర్ణయం బుధవారం నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ప్రస్తుతం టన్ను ముడి చమురుపై రూ.1,850 వరకు విండ్‌ఫాల్ టాక్స్‌ను వసూలు చేస్తున్నారు. కేంద్రం జులై 19, 2022 నుంచి విండ్‌ఫాల్ పన్నును విధించింది. ఈ టాక్స్ అమల్లోకి వచ్చిన తర్వాత దీన్ని పూర్తిగా తొలగించడం ఇది రెండో సారి. చివరిసారి ఏప్రిల్ 4, 2023న ఈ టాక్స్‌ను రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రైవేట్ రిఫైనర్‌లు స్థానికంగా చమురు ఉత్పత్తులను విక్రయించడానికి బదులు అధిక మార్జిన్‌ల కోసం విదేశాల్లోని రిఫైనరీలకు అమ్ముతుంటారు. దాన్ని అరికట్టడానికి ప్రభుత్వం విండ్‌ఫాల్ టాక్స్ విధిస్తుంది. 2022 నుంచి గ్యాసోలిన్, డీజిల్, విమాన ఇంధనాల ఎగుమతులపై పన్నును పొడిగిస్తూ వచ్చారు. ప్రస్తుతం దాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31న దేశీయంగా ఉత్పత్తి చేసే ముడి చమురుపై టన్నుకు రూ.2,100గా ఉండే విండ్‌ఫాల్ టాక్స్‌ను రూ.1,850కి తగ్గించింది. పెట్రోలియం ఉత్పత్తులపై రూ.2,400గా ఉన్న లెవీని రూ.2,100కి చేర్చింది. ప్రభుత్వం ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ఈ పన్నుకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తోంది. గ్లోబల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ ధర ఏప్రిల్‌లో బ్యారెల్‌కు 92యుఎస్ డాలర్లుగా ఉండేది. ప్రస్తుతం అది 75 డాలర్లకు పడిపోయింది.




## అమెజాన్ ఇండియా అధిపతిగా సమీర్‌కుమార్

**ముంబై, సెప్టెంబర్ 18:** అమెజాన్ ఇండియా అధిపతిగా సమీర్‌కుమార్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ బుధవారం ప్రకటించింది. అక్టోబర్ 1 నుంచి బాధ్యతలు స్వీకరించనున్నట్లు పేర్కొంది. మనీశ్ తివారీ రాజీనామా అనంతరం ఆ స్థానంలో సమీర్‌కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారని వెల్లడించింది. సమీర్‌కుమార్ 1999లో అమెజాన్‌లో చేరారు. 2013లో అమెజాన్‌డాట్ ఇన్‌ను తీసుకొచ్చిన బృంద సభ్యుల్లో ఈయన కూడా ఒకరు. 'అమెజాన్ వ్యాపార విభాగంలో భారత్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. భారత్‌లోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆసక్తిగా ఉన్నాం. అమెజాన్‌డాట్‌ఇన్ తీసుకురావడంలో సమీర్‌కుమార్ కీలకపాత్ర పోషించారు' అని అమెజాన్ ఇండియా ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ అన్నారు. అమెజాన్ ఇండియా అధిపతిగా ఉన్న మనీశ్ తివారీ ఆగస్టు 6న తన పదవికి రాజీనామా చేశారు. కంపెనీకి వెలుపల ఇతరత్రా వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి తివారీ రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానంలో తాజాగా సమీర్ కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.



## ఆర్ఇసితో సన్‌షూర్ ఎనర్జీ డీల్

**ముంబై, సెప్టెంబర్ 18:** గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ల కోసం రూ.10వేల కోట్ల రుణం పొందడానికి, ప్రభుత్వ యాజమాన్యంలోని ఆర్ఇసి (రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్) లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సన్‌షూర్‌ఎనర్జీ బుధవారం తెలిపింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో మినిస్ట్రీ ఆఫ్ న్యూఅండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎంఎన్ఆర్ఇ) నిర్వహించిన 4వ గ్లోబల్ రీ-ఇన్వెస్ట్ మీట్ అండ్ ఎక్స్‌పో సందర్భంగా ఈఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారత్‌లో 3 గిగావాట్ల సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్ట్‌ల అభివృద్ధికి తోడ్పాటునందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ ఒప్పందంపై సన్‌షూర్ ఎనర్జీ డైరెక్టర్ అండ్ సిఇఒ శంతను ఫొగాత్, ఆర్ఇసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్) సౌరభ్ రస్తోగ సంతకం చేశారు. ఈ భాగస్వామ్యంతో సన్‌షూర్ ఎనర్జీకి, సోలార్, పవన, హైబ్రిడ్ ప్రాజెక్ట్‌లతో భారత్ అంతటా గణనీయంగా విస్తరించడానికి అవకాశం ఉంటుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.